మనం

చిత్తూరు-నెల్లూరు-కడప

ఆదివారం |7| జనవరి| 2018 | పేజీలు : 16

ఉక్కు పరిశ్రమ నెలకొనే విధంగా ప్రతిపాదనలు చేయండి

మెకాన్ కంపెనీ ప్రతినిధులను కోరిన మంత్రి ఆదినారాయణరెడ్డి



16 లో

మౌలిక సదుపాయాలలో తిరుపతి ముందంజ



తిరుపతి కార్పొరేషన్, జనవరి 06, మనం న్యూస్ః శనివారం నగరపాలక సంస్థ పరిధిలోని 5వ వార్డులోని సర్వేపల్లి రాధాకృష్ణ మునిసిపల్ ఉన్నత పాఠశాల గురువా రెడ్డి సమాధులు కొర్లగుంట, 15వ వార్డులోని మహాత్మగాంధీ మునిసిపల్ హైస్కూల్ బైరాగిపట్టెడ, 25వ వార్డులోని వేశాలమ్మ గుడి దగ్గర, 35వ వార్డులోని మునిసిపల్ ఉన్నత పాఠశాల భవానీనగర్, మరియు 45వ వార్డులోని మునిసిపల్ ఉన్నత పాఠశాల తంబువానిగుంటలోని ప్రాంతాలలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించం జరిగిందని తెలియచేశారు. కమీషనర్‌తో పాటు చిత్తూరు జిల్లా కలెక్టర్ మరియు నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ ప్రద్యుమ్న మరియు తిరుపతి ఎమ్మెల్యే సుగుణమ్మ పాల్గొనడం జరిగింది. నగర ప్రజలను ఉద్దేశించి కమీషనర్ మిగతా 2లో

సత్వర పరిష్కారమే

జన్మభూమి

- ప్రజల భాగస్వామ్యంతోనే జన్మభూమి- మాఊరు • నేడు 5 కె రన్‌లో అందరూ పాల్గొనాలి
- నెల్లూరుకు ఔటర్ రింగురోడ్డును ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయండి
- మౌలిక సదుపాయాలతోనే అభివృద్ధి • మానసిక ఆనందం కోసం క్రీడలు
- జన్మభూమి సభలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



నెల్లూరు బ్యూరో, మనం న్యూస్, జనవరి 06ఃనెల్లూరు రూరల్ మండలం కోడూరుపాడులో శనివారం నిర్వహించిన 5వ విడత జన్మభూమి- మావూరు కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 రోజులపాటు నిర్వహించనున్న జన్మభూమి కార్యక్రమంలో 9 రోజులపాటు విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాల వంటి 9 ప్రాధాన్యత అంశాల గురించి చర్చించి ప్రజల నుండి సలహాలు, సూచనలు స్వీకరించి సమర్పించిన అర్జీలను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడమే ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. 10వ రోజు జన్మభూమి- మావూరులో ప్రతిభ కనబరచిన వారినందరినీ సముచిత రీతిలో సత్కరించడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు 1000 కి.మీ. తీర ప్రాంతం వుండడం గొప్పవిషయమన్నారు. నెల్లూరుకు ఔటర్ రింగురోడ్డును ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని, ఆరోగ్యంగా వుంటే ఏ పని అయినా చేయగలమని ఆయన సూచించారు.ప్రతిఒక్కరూ విద్యనభ్యసించాలని, ఆస్తి లేకపోయినా పరవాలేదని, విద్య వుంటే ఏదైనా సాధించవచ్చునని ఆయన విద్యార్థులనుద్దేశించి తెలిపారు. మౌలిక సదుపాయాలు మన నాగరికతకు చిహ్నమని, ప్రపంచంలో ఎక్కడ అభివృద్ధి కావాలన్నా, అక్కడ మౌలిక సదుపాయాలు అవసరమన్నారు. మన రాష్ట్రంలో పట్టణాల్లో, గ్రామాల్లో మౌలిక సదుపాయాలకు కొదువ లేదని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సముద్ర రవాణాకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రభుత్వం ద్వారా ఫైబర్ గ్రిడ్‌ను ఏర్పాటు చేశామని, దీని ద్వారా ప్రతి ఇంటినీ ఒక విజ్ఞాన గనిగా తయారుచేసుకోవచ్చునని ఆయన తెలిపారు. ప్రభుత్వంలో వున్న డబ్బు ఖర్చుపెట్టి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశామన్నారు. పంచాయతీలకు, మున్సిపాలిటీలకు మౌలిక సదుపాయాల కోసం నిధులు కేటాయించినట్లు తెలిపారు. వాటిని అంతా ఖర్చు పెట్టేలా ప్రతి సోమవారం నీరు-ప్రగతి కార్యక్రమాలను నిర్వహించి చర్చించుకోవాలని సూచించారు. పాఠశాలల్లో మరుగుదొడ్లు లేకపోవడం వలన ఆడపిల్లలు పాఠశాలకు వెళ్లడం మానుకున్నారని, మహిళలు ఆత్మగౌరవం చూసుకోకుండా బహిరంగ మలవిసర్జన చేయడానికి కారణం మరుగుదొడ్లు లేకపోవడమేనని, ప్రతి ఒక్క ఇంటికీ ఆత్మగౌరవం పెంపొందించే విధంగా మరుగుదొడ్ల నిర్మాణం తమ ప్రభుత్వం చేపడుతుందని, ఇప్పటికే విజయం సాధించిందని ఆయన తెలిపారు. 479 పంచాయతీ భవనాలు కట్టించామని, పంచాయతీ భవనాలు కట్టించే మిగతా 16లో

జగడాల

జన్మభూమి..!

- ప్రభుత్వ కార్యక్రమమా..? తెలుగుదేశం పార్టీ కార్యక్రమమా ..?
- సమస్యలపై నిలదీస్తున్న గ్రామస్తులు
- జన్మభూమి తీరుపై మండిపడుతున్న పార్టీలు



2 లో

జగడాల జన్మభూమి..!



కడప, జనవరి 6 మనం బ్యూరో న్యూస్ : జిల్లాలో జన్మభూమి– మాఊరు కార్యక్రమం జగడాల జన్మభూమి కార్యక్రమంగా మారుతోంది. జిల్లాలో పలు చోట్ల జరుగుతున్న జన్మభూమి మా ఊరు కార్యక్రమాల్లో భాగంగా స్థానిక ప్రజలు పలు సమస్యలపై అధికారులను నిలదీస్తున్నారు. అదేవిధంగా ప్రతిపక్ష పార్టీ అయిన వైకాపా, వామపక్ష పార్టీలు సైతం ప్రస్తుతం నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని జన్మభూమి అధికారులను నిలదీస్తున్నారు. అంతేకాకుండా వేదికపై జన్మభూమి మా ఊరుకు సంబంధించి జిల్లా యంత్రాంగం ఇద్దరు అధికారులను ఇన్‌ఛార్జిలుగా నియమిస్తోంది. వారిచేతుల మీదుగా లబ్ధిదారులకు పెన్షన్లు, పట్టాదారుపాసుపుస్తకాలు అందాల్సి వుంది. అయితే ఏ జన్మభూమి మా ఊరు కార్యక్రమం చూసినా టీడీపీ నాయకులతో వేదిక నిండిపోతోంది.

వేదికపై సంబంధిత అధికారులు ఎక్కడో ఓ మూలన కూర్చోవాల్సిన దుస్థితి నెలకొందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. టీడీపీకి చెందిన ప్రధాన నాయకులతో పాటు చోటా మోటానాయకులు కూడా వేదికను అలంకరించడం పట్ల ప్రతిపక్షపార్టీలు తీవ్రంగా విమర్శిస్తున్నాయి. జన్మభూమి మా ఊరు కార్యక్రమం ప్రభుత్వానికి సంబంధించిన కార్యక్రమమా లేక తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యక్రమమా ? అని ప్రజలు, ప్రతిపక్షపార్టీలు ప్రశ్నిస్తున్నాయి. అర్హులకు అందించే పథకాలు టీడీపీ నిధి నుంచి అందిస్తున్నారా లేదా ప్రభుత్వ నిధి నుంచి అందిస్తున్నారా అని కూడా ప్రశ్నిస్తున్నారు. ఒకవేళ తెలుగుదేశం పార్టీ స్వతహాగా జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించుకుంటే టీడీపీ పార్టీ డబ్బులతో లబ్దిదారులకు మేలు చేకూరుస్తుంటే అది టీడీపీ కార్యక్రమమవుతుందని, ఎంతమంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు కూర్చున్నా ఎవరూ కూడా అభ్యంతరం చెప్పరని వారు పేర్కొంటున్నారు. అయితే పూర్తిగా ప్రభుత్వ కార్యక్రమమైన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ప్రధానంగా ప్రభుత్వపరంగా జిల్లా అధికారులు నియమించిన అధికారులకు వేదికలో ప్రధాన స్థానం వేయాల్సి వుంది. స్థానిక కార్పొరేటర్‌జన్మభూమి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, గౌరవ అతిథిగానో పిలిచి ఆయన లేదా ఆమె చేత పెన్షన్లు, రేషన్‌కార్డులు, గృహనిర్మాణాలకు సంబంధించిన పత్రాలు అందిస్తే అది పూర్తిగా ప్రభుత్వ కార్యక్రమంగా వుంటుందన్నారు. కానీ పిలువని పేరంటానికి వ్యక్తులు వచ్చినట్లు ఎక్కడ ఏ గ్రామంలో ఏ మున్సిపాలిటీ వార్డులో, నగరపాలక సంస్థ డివిజన్లలో జన్మభూమి కార్యక్రమం జరుగుతోందని తెలుసుకొని టీడీపీ నాయకులు ముఖ్యఅతిథులుగా వెళ్లి వేదికను అలంకరిస్తున్నారు. ఒకరిద్దరు నాయకులైతే సభకు ఓ హుందాతనం వుంటుంది. కానీ జన్మభూమి మాఊరు కార్యక్రమం తమదేనంటూ నాయకులతోనే సభావేదిక నిండిపోవడమే కాకుండా ఆ జన్మభూమి కార్యక్రమానికి సంబంధించిన అధికారులను ఎక్కడో కూర్చోబెడుతున్నారు. దీంతో కార్యక్రమానికి హాజరైన టీడీపీ నాయకులు జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో రూపొందించిన అంశాలపై కాకుండా టీడీపీ అభివృద్ధి చేస్తున్న కార్యక్రమాల విషయాలపై ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తుండడంతో సభకు విచ్చేసిన వృద్ధులు, వికలాంగులు, మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా మహిళలు గంటల తరబడి సమావేశంలో కూర్చోవాలంటే కూర్చోలేక ఇంట్లో పనులు వదులుకోలేక అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వపథకాలు తమకోసం మంజూరు చేసినందుకు తమకు సంతోషంగా వున్నప్పటికీ ఆ వచ్చిన లబ్దిని త్వరగా అందిస్తే ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఇళ్లకు వెళతామని లబ్దిదారులు పేర్కొంటున్నారు. అయితే పెద్దనాయకుడు నుంచి చిన్న నాయకుడు వరకు పోటాపోటీపైన మైకులు తీసుకొని మాట్లాడుతుండడం పట్ల సమావేశానికి వచ్చిన లబ్దిదారులు, ప్రజలు తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారు. మొత్తానికి ఇది తెలుగుదేశం పార్టీ కార్యక్రమమా లేక ప్రభుత్వ కార్యక్రమమా అనే అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారడంతోపాటు టీడీపీ నాయకులు చూపుతున్న అత్యుత్సాహం పార్టీకి నష్టం వాటిల్లేవిధంగా వుందని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

జన్మభూమిలో జగడాలు

జన్మభూమి– మా ఊరు కార్యక్రమం సందర్భంగా జరుగుతున్న కార్యక్రమాలు కొన్ని చోట్ల రసాభాసకు నోచుకుంటున్నాయి. మరికొన్ని చోట్ల రచ్చరచ్చగా జన్మభూమి కార్యక్రమం మారుతుంది. ఎప్పుడో అర్జీలు పెట్టిన వాటికి ప్రస్తుతం లబ్దిచేకూర్చడం అటుంచి ప్రస్తుతం గ్రామంలో,వార్డుల్లో డివిజన్లలో నెలకొన్న సమస్యలను ఎప్పుడు పరిష్కరిస్తారని వామపక్ష పార్టీలు ప్రధానంగా సమావేశానికి హాజరైన అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సైతం పాల్గొంటుండడంతో అధికారులు చెప్పాల్సిన సమాధానాలను టీడీపీ నాయకులే సమాధానమిస్తుండడంతో జన్మభూమి కార్యక్రమం కాస్తా రసాభాసగా రచ్చరచ్చగా జగడాల జన్మభూమిగా మారుతోంది. ముఖ్యంగా పులివెందులలో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొన్న విషయం విదితమే. అయితే కడప ఎంపీ అవినాష్‌రెడ్డి ముఖ్యమంత్రి మాట్లాడిన వ్యాఖ్యలకు సంబంధించి కొంత వివరణ ఇచ్చే ప్రయత్నం చేస్తున్న సమయంలో ముఖ్యమంత్రి మైకును లాక్కునే ప్రయత్నం చేయడం, పక్కనే వున్న టీడీపీ కార్యకర్తలు, నాయకులు బలవంతంగా మైకును లాక్కునే విధంగా చేయడమే కాకుండా ఎంపీ అవినాష్‌రెడ్డి ప్రసంగిస్తున్న సమయంలో మైకును కట్ చేయడం వంటి అంశాలతో స్వయానా ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్న కార్యక్రమం చివరలో రసాభాసగా మారింది. ఈ విషయాన్ని ఎంపీ అవినాష్‌రెడ్డి పార్లమెంట్ స్పీకర్‌కు సైతం విన్నవించడం జరిగింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్కరికీ మాట్లాడే స్వేచ్ఛ వుందని అందులోను ఓ పార్లమెంట్‌కు సంబందించిన పార్లమెంట్ సభ్యుడు జిల్లాకు సంబంధించిన సమస్యను ఏకరువు పెట్టడమే కాకుండా ప్రస్తుతం ముఖ్యమంత్రి ప్రారంభించిన పథకాలు గతంలో దివంగత ముఖ్యమంత్రి చేపట్టారనే విషయంతో పాటు రాజశేఖర్‌రెడ్డి హయాంలోనే ఆ పనులు ఓ కొలిక్కి వచ్చాయని ప్రస్తుత ప్రభుత్వం మిగిలిపోయిన అరకొర పనులు చేసి తామే పనులు పూర్తి చేశామని చెబుతున్న విషయాన్ని జీర్ణించుకోలేక మైకును లాక్కోవడం ఎంతవరకు సబబని వైకాపా నాయకులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్కరికీ తమ భావ స్వేచ్ఛను ప్రకటించే హక్కు రాజ్యాంగం కల్పించిందని పేర్కొంటున్నారు.

కానీ స్వయానా ఆరేడు నియోజకవర్గాలకు సంబంధించి ప్రజాప్రతినిధిగా వుంటున్నో ఓ ఎంపీని మాట్లాడనీయకుండా చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని స్వయంగా ముఖ్యమంత్రి మైకు లాక్కోవడం నియంత పాలనకు నిదర్శనమని నిరసన కార్యక్రమాల లో వైకాపా నాయకులు ప్రభుత్వ వైఖరిపై దుమ్మెత్తిపోస్తున్నాయి. నిజాలు చెప్పేటప్పుడు ముఖ్యమంత్రికి గానీ టీడీపీ ప్రజాప్రతినిధులకు గానీ నాయకులకు గానీ అభ్యంతరం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా కడప డివిజన్‌లో జరిగే జన్మభూమి కార్యక్రమాలలో కార్పొరేటర్లకు ప్రాధాన్యత ఇవ్వకుండా తెలుగుదేశం పార్టీ నాయకులే సమావేశాన్ని నిర్వహిస్తూ నాయకులే లబ్దిని పంపిణీ చేస్తూ జిల్లా యంత్రాంగం చేయాల్సిన పనిని టీడీపీ నాయకులు చేస్తుండడం పట్ల వామపక్షపార్టీలతో పాటు వైకాపా కూడా తీవ్ర నిరసన వ్యక్తం చేస్తోంది. రెండు రోజుల క్రితం ఓ డివిజన్‌లో జరిగిన కార్యక్రమంలో వైకాపా కార్పొరేటర్ నుంచి టీడీపీ నాయకుడు మైకును లాక్కోవడం వివాదాస్పదమైంది. అదేవిధంగా విశ్వనాధపురంలో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో కూడా వైకాపా నాయకులు సమస్యల విధంగా అధికారులను నిలదీశారు. ఇదేవిధంగా 24వ డివిజన్‌లో జరిగిన కార్యక్రమాన్ని సీపీఐకి చెందిన ప్రతినిధులు అడ్డుకునే ప్రయత్నం చేశారు.తెదేపా నాయకులతో వాగ్వాదానికి దిగారు. పోలీసులు రంగప్రవేశం చేసి వాగ్వాదానికి తెరదించారు. ఈ విధంగా ఒక్క కడపనగరంలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా కూడా జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఏది ఏమైనా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు ఏ రోజుకు సంబంధించిన అంశంపై జన్మభూమి కార్యక్రమం జరగాలో ఆ విధంగా కార్యక్రమాలు జరగకపోవడం విచారకరం. అంతేకాకుండా జన్మభూమి అధికారులకు పెద్దపీట వేయకుండా వారి విధులను వారే నిర్వర్తించకుండా తెదేపా నాయకులు వారిచేతుల్లోకి తీసుకోవడం పట్ల సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో జన్మభూమి మా ఊరు కార్యక్రమం కాస్తా పార్టీ కార్యక్రమంగా మారిందన్న విమర్శలు జోరుగా వినవస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వ విధి విధానాలను టీడీపీ నాయకులు తెలుసుకొని ఏ రోజుకు సంబంధించిన అంశాన్ని ఆ రోజు అదే అంశంపై కొనసాగే విధంగా చూడడంతోపాటు సభకు ఇన్‌చార్జిగా వున్న అధికారులకు సముచిత స్థానం కల్పించి ఒకరిద్దరు టీడీపీ ప్రధాన నాయకులు పాల్గొనడంతో పాటు సంబంధిత ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్, కార్పొరేటర్లకు అవకాశం ఇవ్వాలని కూడా పలువురు ఏ పార్టీకి చెందిన సీనియర్‌నాయకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

చంద్రగిరిలో రెచ్చిపోయిన దొంగలు

వరుస దుకాణాలలో దోపిడి....

చంద్రగిరి, జనవరి 06, మనం న్యూస్: చంద్రగిరిలో దొంగలు మరోసారి రెచ్చిపోయారు. వరుస దుకాణాలలో చొరబడి అందినకాడికి దోచుకెళ్లారు.

ఈ చోరీలతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. వివరాలిలా ఉన్నాయి. చంద్రగిరి బజారు వీధిలో శుక్రవారం అర్ధరాత్రి వరుసగా ఉన్న శ్రీపద్మావతి ట్రేడర్స్, శ్రీ ఆదిత్య ట్రేడర్స్‌లలో పైనున్న సిమెంట్ రేకులను తొలగించి దుకాణంలోకి దొంగలు చొరబడ్డారు. ఆదిత్య ట్రేడర్స్‌లో 12 వేల నగదుతోపాటు 40 వేల రూపాయలు విలువ చేసే సుమారు 10 స్మార్ట్ ఫోన్‌లు, ల్యాప్‌టాప్, టివి, రీచార్జ్‌కార్డులు, శ్రీపద్మావతి ట్రేడర్స్‌లో 24 వేల నగదును దొంగిలించారని బాధితులు సుబ్రమణ్యం రెడ్డి తెలిపారు. పోలీసులు విచారణ చేస్తున్నారు.

మౌలిక సదుపాయాలలో తిరుపతి ముందంజ





(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ మౌలిక సదుపాయాలు కల్పనలో తిరుపతి నగరపాలక సంస్థ చాలా ముందంజలో వుందని తెలిపారు. తిరుపతిలోని అన్ని వార్డుల యందు కనీస సౌకర్యాలైన రోడ్లు, డ్రైనేజి, త్రాగునీరు కల్పించే దిశగా అన్ని చర్యలు తీసుకుంటామని తెలియచేశారు. తిరుపతిలోతని స్వంత ఇల్లు లేని ప్రతి కుటుంబానికి ఇల్లు కల్పించాలని గృహ సముదాయాలు నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ సంక్రాంతికి దామినేడు వద్ద నిర్మించిన గృహ సముదాయాలను ప్రజలకు సంక్రాంతికి దామినేడు వద్ద నిర్మించిన గృహ సముదాయాలను ప్రజలకు సంక్రాంతి కానుకగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. శనివారం జరిగిన కార్యక్రమంలో రేషన్‌కార్డులు, పెన్షన్లు, ఇల్లులు కేటాయించడం జరిగింది. చంద్రన్న బీమా, మరియు ప్రజలకు చంద్రన్న కానుకలు ఇవ్వడం జరిగిందన్నారు.

జన్మభూమి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి


- రాష్ట్ర ప్రజల కోసమే ముఖ్యమంత్రి ఎల్లవేళ్ళలా కష్టపడుతున్నారు
- జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ప్రజలకు పలు సమస్యలు తీరుస్తున్నాం
- యంపిపి సుచిత్ర ప్రకాష్, జెడ్పిటిసి కళావతిమహేంద్ర, స్పెషల్ ఆఫీసర్ నవీన్ కుమార్
- యంపిడిఓ దయానందం, తహశీల్దార్ మురళీ



బంగారుపాళ్యం, జనవరి 6,(మనం న్యూస్)ః రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల కోసం రాత్రిపగలు ఎల్లవేళల అందుబాటలో ఉండి ప్రజా సేవ చేస్తున్నారని మండల యంపిపి సుచిత్ర ప్రకాష్, జెడ్పిటిసి కళావతిమహేంద్ర అన్నారు.మండలంలోని 6 రోజు 5వ విడత జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా కొదలమడుగు, కీరమంద, టేకుమంద,మొగిలీ గ్రామాల్లో జన్మభూమి మాఊరు కార్యక్రమం యంపిపి ఛేతుల మీదుగా ప్రారంభించారు. నిర్వహించారు.ఇందులో భాగంగా యంపిపి మాటాడుతూ...రాష్ట్ర ప్రజల కోసం చంద్రబాబు నాయుడు మండలంలో, జిల్లాలో, రాష్ట్రంలో సమస్యలను తెలుసుకునేడానికి జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని నిర్మిస్తున్నారన్నారు.ఇందులో చంద్రన్న భీమా పథకం, ఆరోగ్య శ్రీ, యన్‌టిఆర్ గృహాలు, రేషన్ కార్డులు, మొదలెన సంక్షేమ పథకాలు చేపట్టారని కొనియాడారు.అన్నింటిని ప్రజలు సధ్వినియోగం ఛేసుకోవాలన్నారు.అనంతరం జెడ్పిటిసి కళావతి మహేంద్ర మాట్లాడుతూ...డ్వాక్రా మహిళల కోసం వడ్డీలేని రుణం, గ్యాస్, ఉచిత విద్యుత్ అందించిన ఘనత మన ముఖ్యమంత్రికే దక్కిందన్నారు.మండల స్పెషల్ ఆఫీసర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ ...మరుగు దొడ్లు, ఓటిఎఫ్ వేగవంతం ఛేయాలన్ని కీరమంద గ్రామ పంచాయితీలో 300 మరుగుదొడ్లకుగాను 170 మరుగుదొడ్లు పూర్తిచేశారని కొనియాడారు.పతి ఒక్కరు మరుగు దొడ్లు కట్టుకొని పిల్లపాపలతో ఆరోగ్యవంతులుగా ఉండాలని జన్మభూమి సభలో మహిళలకు తెలియజేశారు.అనంతరం మహిళలు వారివారి ఇండ్లలో యజమానులకు ఓడిఎఫ్ అనేది వారికి తెలపాలన్నారు.థామస్ మాట్లాడుతూ...రెతుల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెతు రుణామాఫి విడుదల చేసినది తెలిసిందే అన్నారు.ఇందులో 3వ విడత బాగంగా చాలా మందికి వర్థించిందన్నారు.ఎవరికెన వర్థించలేకపోయిన వారి బ్యాంకు ఖాతాలో వేస్తామని జన్మభూమి కార్యక్రమంలో తెలియజేశారు.తహశీల్దార్ మాట్లాడుతూ...కొత్త రేషన్ కార్డులు 800, ఇదివరకే మా రెవెన్యూ ద్వారా అందించామన్నారు.యంపిడిఓ దయానందం మాటాడుతూ...మండలంని ఏ సమస్య వచ్చిన వెంటనే మా దఅష్టికి తీసుకువచ్చి పరిష్కారించడానకే జన్మభూమి మాఊరు కార్యక్రమం చేపట్టామన్నారు.తెలుగు దేశం పార్టీ నాగరాజు మాట్లాడుతూ...బిసిలకు రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకుల్లో రుణాలు ఇస్తామని చెప్పి పేర్లు నమోదు చేసుకొని బ్యాంకు అధికారులకు ఇవ్వలేకపోవడం బిసిలకు అన్యాయం చేస్తున్నారని వెంటనే బిసి కార్పొరేషన్ అధికారులకు తెలపాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జయచంద్రనాయుడు, సింగల్ విండో అధ్యకుడు, సర్పంచులు నాగమ్మ, పార్వతమ్మ, పలువురుఆర్ఐ శివకుమార్, హౌసింగ్ ఏఈ సదాశివన్, విజయ్ భాస్కర్, వెలుగు మహిళలు పలువురు పాల్గొన్నారు.

పంటపొలాలపై గజరాజులు బాబో గజరాజులు

- సుమారు 2లక్షల రూపాయిలు ఆస్తి నష్టం
- లబోదిబోమన్న రైతన్నలు
- పట్టించుకోని ఫారెస్టు అధికారులు





బంగారుపాళ్యం ,జనవరి 6,(మనం న్యూస్)ః మండలంలోని గత వారం రోజులుగా గజరాజులు పంటపొలాలపె రాత్రిపూట ధ్వంసం చేస్తున్నాయి .ఇందులో భాగంగా మంగళవార, బుధవారం, గురువారం రోజులలో రాత్రి పూట టేకుమంద గ్రామానికి చెందిన షణ్ముగం, బాలాజీ, మధు, శేషాపురం, పాలమాకులపల్లి, జయంతి, బండ్లదొడ్డిఇ తుంబకుప్ప, తుమ్మపాళ్యం, తదితర గ్రామాలలో రోజురోజుకు గజ రాజులు రాత్రిపూట దాడులుచేస్తున్నాయి.ఈ గజరాజులు ఆరికట్టడానికి ఫారెస్టు అధికారులు నిర్లక్ష్యం ఛేస్తున్నారు.ఇది ఇలా ఉండగా రోజురోజు గజరాజులు పంటలను ధ్వంసం చేసి రెతులను పొటపెట్టుకుంది.అంతోఇంతో పండించిన పంటను కాపాడుకోవాలంటే రెతున్నలు దేవుణ్ణి వేడుకున్నారు.ఇకనెన ఫారెస్టు అధికారులు స్పందించి వెంటనే ఈ గజ రాజుల దాడుల నుండి కాపాడాలన్ని ప్రత్యేకంగా కోరుతున్నారు.

సమస్యల పరిష్కారానికి ఈ జన్మభూమి కార్యక్రమం



సోమలమండలం నెల్లిమందలో జన్మభూమి గ్రామ సభలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు నాయకులు

సోమల, జనవరి 06, మనం న్యూస్ః సోమల మండలంనకు చేరిన నెల్లి మంద గ్రామ పంచాయతీ లో జన్మభూమి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నెల్లి మంద పంచాయతీ. సర్పంచ్ శ్రీ. హరిప్రసాద్ నాయుడు గారు అధ్యక్షత వహించారు. ప్రజల సమస్యలకోసమే ప్రస్తుత. జన్మభూమి. కార్యక్రమాన్ని రాష్ట్రంలో మన సి.ఎం చంద్రబాబు గారు. ప్రారంభించారు. . కనుక అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం. చేసుకోవాలన్నారు అలాగే ప్రజలు సంతోషంగా సంక్రాంతి పండుగ జరుపు కోవాలన్నారు. అందుకు అనుగుణంగా. సంక్రాంతి కానుకగా ఉచితంగా కొన్ని వంట సరుకులను ఉచితంగానే ఇవ్వాలని నిర్ణయించారు. అది కూడా ప్రజలు పండుగను సంతోషంగా జరుపు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు సంస్కృతి క కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రామనికి తెలుగుదేశం పార్టీ. మండల నాయకులు .శ్రీ సుబ్రమణ్యం ,శ్రీ వై. సాంబయ్య. గార్లు, సర్పంచులు శ్రీ య దు శేఖర్ నాయుడు, శ్రీనివాసులు. ,ఎం.పి.పి. కలవతమ్మ.,జెడ్.పి.టి.సి. విమల. ,ఎం.పి. టి.సి. వల్లిసబ్, రమేశ్ .మల్లికార్జునలు.మండల

విద్య, వైద్య,ఆరోగ్య, విద్యుత్ అధికారులు. మరియు. ప్రజలు. అధిక సంఖ్యలో పాల్గొన్నారు....మరియు మండల ఎం.పి.డి.ఓ.శ్రీనివాసులు, స్పెషల్ ఆఫిసర్. నరసింహచరి, ఎం.ఆర్.ఓ. శ్రీమతి లక్ష్మీ ప్రస్సన్న, ఉపాధి సిబ్బంది. షోకాత్ ,రమేష్ కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

చిత్తూరు

జన్మభూమి మాఊరు సందర్భంగా మహిళాలకు ముగ్గులు పోటీ



బంగారుపాళ్యం, జనవరి 6,(మనం న్యూస్)ః మండలంలోని నల్లగాంపల్లి గ్రామ పంచాయితీ పరిధీలో 5వ విడత కార్యక్రమంలో భాగంగా నోడల్ ఆఫీసర్, సిడిపిఓ నిర్మల ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యాలయం ముందు శనివారం మహిళలకు ముగ్గుల పోటీ కార్యక్రమం నిర్వహించారు.ఇందులో 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల లోగా బాలికలకు ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది.ఇందులో పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అంద జేశారు.గ్రామంలో సర్పంచ్ హేమలత, పంచాయితీ టిడిపి అధ్యకులు కోందడనాయుడు ఆద్వర్యంలో మహిళలకు జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా ముగ్గులు పోటీ నిర్వహించి గెలుపొందినవారికి బహుమతులు అందించారు.గతంలో ఈ ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ఇచ్చామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమీటి సభ్యులు, బుసనాగరాజా, మాదవ నాయుడు, పలువురు టిడిపి కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

ముత్తుకూరులో పర్యవేక్షణ



పెద్దపంజాణి ,జనవరి 6,(మనం న్యూస్)ః మండలంలోని ముత్తుకూరు గ్రామంలో మరుగుదొడ్లు పర్యవేక్షణ నిర్వహించారు.ఈ పర్యవేక్షణలో మరుగు దొడ్ల నిర్మాణం యుద్ధప్రతిపాదకపె నిర్మించుకోవాలన్ని నీటి బిల్లులు త్వరితగతిన అందుతాయని తెలియజేసారు.ఈకార్యక్రమంలో మండల నొడల్ స్పెషల్ ఆఫీసర్ కేశవ రామి రెడ్డి, జడ్పిటిసి సులోచన, మరియు జన్మభూమి కమీటీ సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాల సముదాయ సమావేశం



బెరెడ్డిపల్లి ,జనవరి6, (మనం న్యూస్)ః మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు పాఠశాల సముదాయం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విజయకుమారి మాట్లాడుతూ... సిఆర్‌సి సమావేశం ద్వారా పాఠశాలలో సఅజణాత్మక విద్య ను విద్యార్థులకు అందిచాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్వశిక్ష అభి యాన్ అకాడమిక్ మానిటరింగ్ అధికారి మోహన్, అసిస్టెంట్ లోక నాథం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డుకు భూమిపూజ



శ్రీకాళహస్తి ,జనవరి6, మనం న్యూసః శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు కాగితాల హరిజనవాడలో శనివారం మున్సిపల్ ఇన్‌చార్జి ఛైర్మన్ ముత్యాల పార్ధసారధి సిమెంట్ రోడ్డుకు భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఎస్సీ ఉప ప్రణాళిక ద్వారా మంజూరైన రూ.6.50 లక్షలతో సిమెంట్‌రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టేందుకు గాను భూమిపూజ చేశారు. ఈకార్యక్రమంలో టౌన్‌బ్యాంక్ వైస్ ఛైర్మన్ పులి రామచంద్ర, పోలూరు శ్రీనివాసులురెడ్డి పలువురు పాల్గొన్నారు.

చిత్తూరు

ఘనంగా శ్రీ త్యాగరాజ ఆరాధనోత్సవాలు

తిరుపతి కల్చరల్, జనవరి 06, మనం న్యూస్: స్థానిక తిరుచానూరు రోడ్డులోని శ్రీ అన్నపూర్ణాంబా సమేత శ్రీ కాశీ విశ్వనాథ దేవస్థానంలో శనివారం ఉదయం సద్గురు శ్రీ త్యాగరాజ స్వామి 171 ఆరాధనోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కార్యనిర్వహకులు శ్రీ కృష్ణస్వామి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఘనరాగ పంచరత్నములు మరియు ఉత్సవ సంప్రదాయ కీర్తనలు స్థానిక ఎస్వీ మరియు మ్యూజిక్ డ్యాన్స్ కాలేజ్ విద్యార్థులు బృందగానంగా పాడి శ్రోతల్ని అలరింపచేశారు. అనంతరం భక్తులకు అర్చక స్వాములు తీర్థ ప్రసాదాలు అందచేశారు.

శిల్పారామంలో ప్రారంభమైన 'గాంధీ శిల్ప బజార్'

తిరుపతి కల్చరల్, జనవరి 06, మనం న్యూస్: టూరిజం అండ్ కల్చరల్ శాఖ మరియు ఆంధ్రప్రదేశ్ ఆర్ట్స్, క్రాఫ్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యాన గాంధీ శిల్ప బజార్‌ను శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ బి. జయరాజ్ శనివారం సాయంత్రం లాంచనంగా ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత వృత్తుల కళాకారుల్ని ప్రోత్సహించడానికి దేశవ్యాప్తంగా సంవత్సరానికి 15 ఎగ్జిబిషన్లు చేస్తామని తెలిపారు. అదేవిధంగా 20 రాష్ట్రాల నుండి వివిధ కళాకారులు వారియొక్క చేతి వృత్తుల ఉత్పత్తులతో 100 స్టాల్స్ అమ్మకానికి వచ్చారని తెలిపారు. ఈ తరుణంలో పట్టణంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. ఈ ఎగ్జిబిషన్ జనవరి ఆరు నుండి 15 వరకు పనిచేస్తుంది.

ఎంపిడివో కార్యాలయంలో సిబ్బంది ముష్టియుద్ధం

చౌడేపల్లి, జనవరి 06, మనం న్యూస్: స్థానిక ఎంపిడివో కార్యాలయంలో సిబ్బంది శనివారం ముష్టియుద్దానికి దిగారు. స్యాక్షి ఇవోఆర్డీ సాక్షిగా దుర్భాషలాడుకొన్నారు. జన్మభూమి గ్రామ సభల్లో వచ్చిన అర్జీల ప్రొ్యటినీ విషయంలో వివాదం తలెత్తినట్లు సిబ్బంది తెలిపారు. ఈ విషయంలో జూనియర్ అసిస్టెంట్ గోవిందరాజు, టైపిస్టు సతీష్‌ల మద్య గొడవ జరిగింది. గొడవతో మొదలై వ్యక్తిగత దూషణలు, ముష్టియుద్ధానికి దారిసింది. గత కొన్నాళ్ళుగా వారిమద్య గల విబేధాలు ఒక్కసారిగా బయటపడ్డాయనీ, అందులోనూ మరొక అధికారి వల్లనే ఈ గొడవలు జరుగుతున్నాయని సిబ్బంది తెలిపారు. ప్రశాంతతకు మారుపేరుగా వున్న ఎంపిడివో కార్యాలయంలో అధికారులు ఈ విధంగా గొడవలు చేసుకొంటుండంతో పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలోనూ సిబ్బందిలో ఒకరు ఎంపిడివోపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారనీ, ఈ విషయాన్ని బయటకు పొక్కనీయకుండా చేసినట్లు తెలిసింది. ఇకనైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని ఎంపిడివో కార్యాలయంలోని సిబ్బందికి కౌన్సిలింగ్ ఇచ్చి కార్యాలయ ప్రశాంతతకు భంగం వాటిళ్ళకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

కబ్జాదారుడి నుంచి యానాదుల భూమిని రక్షించండి

చౌడేపల్లి, జనవరి 06, మనం న్యూస్: కబ్జాదారుడి నుంచి యానాదుల భూమిని రక్షించాలని కోరుతూ యానాదులు మాలమహానాడు ఆధ్వర్యంలో శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.

ఈ సందర్బంగా మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు యమలా సుదర్శనం ప్రసంగిస్తూ ఆమినిగుంట పంచాయతీ పులికోనవంక యానాదిండ్లలో యానాదులు 50యేళ్ళుగా నివస్తున్నా రన్నారు. వారిండ్లకు సమీపంలో పశువుల మేతకోసం 20ఎకరాల స్థలంలో గుట్ట వుందన్నారు. అంతే కాకుండా మెయిన్ రోడ్డు నుంచి యానాదుల ఇళ్ళ వరకు రోడ్డు వేశారనీ, సర్వేనంబర్ 922ఎలో వారి స్థలాలున్నాయన్నారు. అయితే శింగిరిగుంటకు చెందిన చెంగమ నాయుడు అనే భూస్వామి గుట్ట, యానాదుల స్థలాలను కబ్జా చేశాడన్నారు. జెసిబిలతో గుట్టను చదును చేసుకొంటున్నా పట్టించుకొనే నాధులే లేరన్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తున్న యానాదులపై భౌతిక దాడులకు దిగుతున్నారనీ, వారిని చట్టపరంగా శిక్షించి, యానాదులు, ప్రభుత్వ భూమిని కబ్జానుంచి విముక్తి కల్పించాలని కోరారు. ఈమేరకు వినతి పత్రాన్ని రెవిన్యూ అధికారులకందించారు.

ఈ కార్య క్రమంలో మాలమహానాడు నాయకులు మల్లెల మోహన్, చంద్రయ్య, గుండా మనోహర్, కృష్ణమూర్తి, సుబ్రమణ్యం, అశోక్, పులికోనవంక యానాదులు పాల్గొన్నారు.

క్షుద్ర పూజలపై సిబిఐ విచారణ జరపాలి



తిరుపతి టౌన్, జనవరి 6, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ దేవాలయాల్లో తాంత్రిక పూజలు జరుగుతున్నాయనే వార్తలు గత కొన్ని రోజులుగా కలకలం రేపుతున్నాయి. దీంతో భక్తులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇన్ని జరుగుతున్నా దేవాదాయ శాఖామంత్రి మాణిక్యాల రావు గారు స్పందించకపోవడం చాలా దారుణం. 2015 సం గోదావరి పుష్కరాలలో పదుల సంఖ్యల్లో భక్తులు మృత్యువాత పడ్డారు. కృష్ణా గోదావరి పుష్కరాల్లో వందల కోట్ల అవినీతి జరిగినా, ఇంతవరకు చర్యలు తీసుకోలేదు. ఇటీవల దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ విజయరామరాజు వద్ద 500 కోట్ల రూపాయలు ఏసీబీ దాడుల్లో పట్టుబడిన మంత్రి గారు స్పందించలేదు. ఆవిషయం మరువకమునుపే ఆర్.జే.సీ. చంద్రశేఖర్ ఆజాద్ వద్ద సుమారు 300 కోట్ల రూపాయలు ఏసీబీ దాడుల్లో పట్టుబడిన మంత్రిగారు స్పందించలేదు. ప్రపంచంలోనే అతి పెద్ద ధార్మిక క్షేత్రం టా.టి.డి.లో 44 మంది అన్యమతస్తులు వున్నారని టిటిడి వారే చెబితే ఆ విషయంపై కూడా స్పందించలేదు. విజయవాడ కనకదుర్గమ్మ గుడిలో తాంత్రిక పూజలు జరిగినాయని ఆధారాలు దొరికినా మంత్రిగారు స్పందించలేదు. ఈరోజు శ్రీకాళహస్తి అనుబంధ దేవాలయంలో తాంత్రిక పూజలు జరిగినా కూడా మంత్రిగారు స్పందించలేదు. ఏ విషయానికి కూడా స్పందించనటువంటి మంత్రి ఈ రాష్ట్ర దేవాదాయశాఖకు అవసరమా అని భక్తులు ప్రశ్నిస్తున్నారు. కావున మంత్రి వీటన్నింటికి నైతిక బాధ్యత వహిస్తూ స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని హిందువులందరూ కూడా డిమాండ్ చేస్తున్నారు.

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవాలయంలో గత కొన్ని రోజులుగా అవినీతి అక్రమాలు బయటపడుతున్నా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అక్కడ వున్నటువంటి పరివార దేవతామూర్తులకు కనీసం దూపం, దీపం, నైవేద్యం, అలంకరణఏవీ కూడా జరగడంలేదని మఠాధిపతులు వచ్చి చెప్పినా, దేవాలయ శాఖ అధికారులు స్పందించలేదు. శ్రీకాళహస్తి దేవాలయ ప్రస్తుత ప్రధాన అర్చకుడిపై కూడా చాలా వివాదాలు వున్నాయి. అతను కాశ్యపు గోత్రస్తుడని ప్రధాన అర్చక పదవికి అనర్హుడని, గతంలోనే అక్కడ వున్నటువంటి అర్చకులు చెప్పారు. కేవలం భరద్వాజ గోత్రస్తులు మాత్రమే శ్రీకాళహస్తి దేవాలయ ప్రధాన అర్చక పదవికి అర్హులని, ఇది కొన్ని వందల సంవత్సరాల నుంచి వస్తున్న సంస్కృతి అని అక్కడ వున్నటువంటి పరంపర అర్చకస్తులు చెబుతున్నారు. ఇదిలా వుంటే శ్రీకాళహస్తి దేవాలయంలో పరివార దేవతలకు హారతులు నిలుపుదల చేసిన ప్రధాన అర్చకుడు, ఈఓ. ఆరోజే అధికారులు స్పందించి వుండివుంటే ఈరోజు ఇలాంటి అనర్థాలు జరిగేవికాదని భక్తులందరూ చెబుతున్నారు. శ్రీకాళహస్తి స్వామి అనుబంధ దేవాలయ కాల భైరవ స్వామి ఆలయంలో ఆలయ సూపరింటెండెంట్ ధనపాల్ అనధికారికంగా రాత్రిపూట తాంత్రికపూజలు చేస్తున్నట్లు ఈరోజు పత్రికల్లో, మీడియాల్లో వార్తలు వస్తున్నా ఈరోజుకి కూడా దేవాదాయ శాఖ అధికారులు స్పందించకపోవడం చూస్తుంటే, అసలుకు ఈ రాష్ట్ర దేవాలయాలను ఏమి చేయాలని అనుకుంటున్నారో ఆలోచన హిందువుల్లో వస్తున్నది. హిందూ దేవాలయాలను ఈరోజు ప్రభుత్వం కాపాడుతున్నదని భక్తులు అనుకుంటుంటే దానికి విరుద్ధంగా హిందూ దేవాలయాలను నాశనం చేసేవిధంగా ప్రభుత్వ అధికారులు వ్యవహరిస్తున్నారు.

సమాజ హితం కోసం యువత పనిచేయాలి



తిరుపతి టౌన్, జనవరి 06, మనం న్యూస్: యువత తాము ఎదుగుతూ, సమాజహితం కోరి నిరంతరం శ్రమించాలని తిరుమల, తిరుపతి దేవస్థానముల జెఈఓ పోలా భాస్కర్ పిలుపునిచ్చారు. శనివారం శ్వేత భవనంలో జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషన్ తిరుపతి విభాగం ప్రచురించిన 2018 కాలమాన పట్టిక విడుదల చేశారు. మానవ సేవయే మాధవ సేవ అన్న విశ్వాసంతో జేసీస్ విస్తృతంగా సామాజిక సేవ చేయాలన్నారు. టిటిడి ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ రవి మాట్లాడుతూ యువతలో నిర్మాణాత్మక శక్తిని పెంపొందించేందుకు అనువైన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. తిరుపతి జూనియర్ ఛాంబర్ 33 సంవత్సరాలుగా నగరంలో అందిస్తున్న సేవల్ని కొనియాడారు. జోన్ డైరెక్టర్ జి. అనుపమ మాట్లాడుతూ విద్యార్థులు, యువకులకు నైపుణ్యాల శిక్షణపై జెసీస్ ఎక్కువగా కృషి చేస్తున్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో జెసీఐ తిరుపతి విభాగం అధ్యక్షుడు ఎన్.బి హర్షవర్ధన్ రెడ్డి, కార్యదర్శి ఎన్. మణి సందీప్, మాజీ అధ్యక్షులు ప్రభాకర్, రాజేష్, జిల్లా యోగ అసోసియేషన్ కార్యదర్శి పి. చంద్రశేకర్, కాల్‌హెల్త్ నిర్వాహకులు జయశీల్, చంద్రశేఖర తదితరులు పాల్గొన్నారు.

మండల వ్యవస్థ నుంచి ప్రజల వద్దకే పాలన వరకు దేశం ప్రస్థానం



22:చౌడేపల్లి, జనవరి 06, మనం న్యూస్: ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక మండల వ్యవస్థ ఏర్పాటు చేసి పాలనను అందిస్తే, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజల వద్దకే పాలన పేరుతో అధికారులను ఇళ్ళ వద్దకు పంపి సమ్యలను పరిష్కరిస్తున్నారని ఎమ్మెల్సీ రాజసింహులు(దొరబాబు), పుంగనూరు నియోజకవర్గ దేశంపార్టీ ఇన్‌ఛార్జీ మాదిరాజు వెంకట్రమణ రాజులన్నారు. శనివారం మండలంలోని కాగతి, దిగువపల్లి పంచాయతీ కేంద్రాల్లో సర్పంచులు సుమిత్రమ్మ, వెంకట్రెడ్డిల అధ్యక్షతన జన్మభూమిమనవూరు గ్రామసభలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ సమన్వయకర్త నూతనకాల్వ శ్రీనాథరెడ్డి, జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షుడు మాదిరాజు ప్రదీప్‌రాజు, మండల దేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రామకృష్ణారెడ్డిలు పాల్గొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలన్న తపనతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వారికోసం ఎన్నో సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారన్నారు. దేశంలోనే తొలిసారిగా మహిళలను సంఘాలుగా ఏర్పాటు చేసి ఆర్థికంగా పరిపుష్టి కల్గించేలా చర్యలు తీసుకొన్న ఘనత చంద్రన్నకు దక్కుతుందన్నారు. పేద, బలహీన, మధ్యతరగతి కుటుంబాలు, కార్మిక, కర్షక, వ్యవసాయ కూలీలను అన్ని విదాలా ఆదుకొంటున్నామన్నారు. రాష్ట్రం కష్టకాలంలో ఉన్నప్పుడు ప్రజలకు రాష్ట్రానికి పెద్దదిక్కువుండి ఆదుకొన్నారని గుర్తు చేసారు. ప్రతి గ్రామానికి సామాజిక అవసరాలైన మంచినీరు, రోడ్లు వంటి వాటితోపాటు వ్యక్తిగత అవసరాలు రేషన్‌కార్డులు, పక్కాఇళ్ళు లాంటి అవసరాలను తీర్చుతున్నామన్నారు. అనంతరం ఆయా శాఖలకు చెందిన అధికారులు తమ పనితీరును సభలో ప్రజలకు వివరించారు. తహసిల్దార్ భాగ్యలత ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీమంతాల కార్యక్రమంలో పాల్గొని గర్భవతులను ఆశీర్వదించారు. ఆరోగ్యశాఖ, పశువైద్యశాఖ అధికారులు శిబిరాలను ఏర్పాటు చేసి వైద్య సేవలందించారు

ప్రతి విద్యార్థి ప్రారిశ్రామిక వేత్తగా ఎదగాలి

- ఇండస్ట్రీ ప్రమోషన్ అధికారి శంకర్

మదనపల్లె,జనవరి6,(మనంన్యూస్): ప్రతి విద్యార్థి పారిశ్రామిక వేత ్తగా,మరియు వ్యాపార వేత్తగా ఎదిగినపుడే విద్యార్థ భవిషత్ ఎంతగానో మెరుగుపడుతుందని త ఇండస్ట్రీ ప్రమోషన్ అదికారి పేర్కొన్నారు.మదనపల్లి సమీపంలోని మిట్స్ కళాశాల నందు ఎమరటప్రెనియర్ డెవలఫ్మెంట్ సెల్ విభాగం వారు మూడు రోజుల పాటు ఎంటర్ప్రెనియర్పై అవగాహణ కార్యక్రమం నిర్వహించారని కళాశాల ప్రన్సిపాల్ డా!!సి,యువరాజ్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా శంకర్ ఇండస్ట్రీ ప్రమోషన్ అధికారి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్తులు తమ భవిషత్త్‌ను ప్రారిశ్రామిక వేత్తగా మరియు వ్యాపార వేత్తగా రాణించాలంటే ప్రస్తుత పరిస్థితుల అనుగునంగా ఉన్న వివిద పరిశ్రమలను స్థాపించాలని ఆన్నారు.దీనిలో భాగంగా పరిశ్రమలను స్తాపించడం కొరకు కాలవలసిన నిధులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు,అందజేయడం జరుగుతుందాన్నారు.నూతనంగా స్థాపించేపరిశ్రమలకు కావలసిన నిధులను ప్రభుత్వ మరియు ప్రవేట్ బ్యాంకులు సబ్సీడి ఋణాలను అందిస్తున్నాయని తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న సబ్సీడి ఋణాలను రపతి ఒక్కరూ వినియోగిమచుకొణి పరిశ్రమల స్థాపనకు కృషి చేయాల న్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్తులకు పరిస్రమలు స్థాపించడానికి కావలసిన మార్గదర్శకత్వం,జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా వారికి కావలనిన వాటికి ప్రోత్సాహం కల్పించడానికి ఎల్లవేలలా కృషి చేస్తామన్నారు.ఈకార్యక్రమంలో రెండు రాష్ట్రాల డైరెక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ మద్యతరగతి పరిశ్రమలు స్థాపించడానికి కావలసిన అవకాశాలను గురించి విద్యార్థుల కువివరించారన్నారు.మదనపల్లి పరిసర ప్రాంతాలలో పరిశ్రమలు స్థాపించే మహిళా విద్యార్థులకు ఉన్న అవకాశాలు వివరిస్తూ వారికి ఉన్న సబ్సీడి ఋణాలను గురించి క్లుప్తంగా తెలియ జెసారన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ప్రిన్సిపాల్ డా!! హంపమ్మ,ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఆర్.వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

మదనపల్లెలో ఘనంగా త్యాగరాజ స్వామి జయంతి

మదనపల్లె,జనవరి6, (మనం న్యూస్):త్యాగరాజ స్వామి కీర్తనలే నేటి మాజీవనోపాదికి ఆలంబన అని జ్యోతి రావు పూలే నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు అన్నారు. త్యాగరాజ స్వామి జయంతి సందర్బంగాస్థానిక మదనపల్లి అమ్మచెరువు మిట్ట నందు వెలిసిన త్యాగరాజ స్వామి ఆలయం నందు త్యాగరాజ స్వామీ 171 వ జయంతి సందర్బంగా ఆరాధన మెత్సవం నిర్వహించారు. కార్యక్రమం జ్యోతి రావు పూలే నాయి బ్రాహ్మణ సేవ సంఘం మరియు ఆలయ కమీటీ సంయుక్త ఆధ్వర్యంలో ఆరాధన, పూజ,అభిషేకం,హారతి చేసి అన్న ప్రసాదాలు భక్తులకు అందజేశారు. జ్యోతిరావు పూలే నాయి బ్రాహ్మణ సేవ సంఘం అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ త్యాగరాజ స్వామి కీర్తన వలన ఈరోజు మాకు జీవనోపాధి కచేరి, సంగీత కార్యాక్రమలు నిర్వహిస్తూ



బతుకుదేరువు కల్పించినందుకు త్యాగరాజ స్వామి ఆరాధిస్తున్నామని అన్నారు.కార్యక్రమంలో కార్యదర్శి శంకర ,కరుణాకర్, సుధాకర్ బాబయ్యా, త్యాగరాజ, వెంకటేష్, సుబ్బు రఘు వాయిద్య బ ఒందం మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్టి నిధులపై జన్మభూమిలో నిలదీత



- ఇన్‌చార్జి ఛైర్మన్, ఫ్లోర్‌లీడర్‌ల మధ్య వాగ్వాదం

శ్రీకాళహస్తి ,జనవరి6 ,మనం న్యూస్ః శ్రీకాళహస్తి మున్సిపాల్టీలో ఎస్టి సబ్‌ప్లాన్ నిధుల మంజూరుపై జన్మభూమి కార్యక్రమంలో వైకాపా నేతలు అధికారులను నిలదీశారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 17,18, 20,21 వార్డుల్లో జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ సందరేంగా 17వ వార్డులో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఇరు పార్టీల నేతల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. ఈ సందరేంగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మిద్దెల హరి, వార్డు కౌన్సిలర్ రంగయ్య మాట్లాడుతూ పేరుకు ఎస్టి వార్డు అయినప్పటికి 87 లక్షలు ఎస్టి నిధులు మంజూరైనా రూపాయి కూడా 17 వ వార్డుకు కేటాయించలేదని నిలదీశారు. అలాగే 17-18 పైనాన్స్ కింద నిధులు మంజూరైనా రూపాయి కూడా వార్డుకు కేటాయించలేదన్నారు. 14వ ఆర్థికసంఘం ద్వారా రూ.2.22కోట్లు మంజూరైనా వార్డుకు రూపాయి కూడా ఇవ్వడం లేదన్నారు. ఎస్టి వార్డును అవమానించడం బాధాకరమన్నారు. అదేవిధంగా రెండు, మూడు వార్డుల్లోని అంగన్‌వాడీ సెంటర్లను క్లబ్ చేశారని అయితే గరేవతులు అంత దూరం నడవలేకపోతున్నారని వారు వస్తేనే పౌష్టికాహారం ఇస్తామని పేర్కొనడం మంచి కాదన్నారు. మున్సిపాల్టీలో డ్వాక్రా సంఘాలకు కోటి 46 లక్షలు మంజూరయినట్లు చెబుతున్నారని, ఎక్కడ కూడా రూపాయి ఇవ్వలేదని ఎవరికిచ్చారో చెప్పాలని నిలదీశారు. అనంతరం ఇన్‌చార్జి ఛైర్మన్ సారధి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి న్యాయం చేయడమే తమ లక్ష్యం అన్నారు. ఈ సమావేశంలో దేవస్థాన మాజీ ఛైర్మన్ గురవయ్యనాయుడు, సిపాయి సుబ్రమణ్యం, కమీషనర్ రమేష్‌బాబు పలువురు పాల్గొన్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి



సోమల, జనవరి 06, మనం న్యూస్ః సోమల మండలమునకు చెందిన సత్తెన పల్లె. వెంకటరమణ. (59) నిన్న జరిగిన జగన్ మోహన్ రెడ్డి గారి సదుం నందు జరిగిన బహిరంగ సభ కు వెళు తూ మార్గ మద్యంలో గుండె పోటు వచ్చి సాయంత్రం మృతి చెందారు. అని. కుటుంబ సభ్యులు తెలిపారు. ఇతనికి భార్య ,3 పిల్ లు కలరు. వీరు బట్టలు ఇస్రి చేసి. కుటుంబ పోషణ. చేసు కొంటు న్నారు. మరియు మృతదేహాని (ఎస్. వెంకటరమణ) సోమల మండల వైఎస్. ఆర్.సి. నాయకులు గ్రామ సర్పంచ్. శ్రీ రాములు గారు, మాజీ సర్పంచ్, శ్రీనివాసులు. గారు, మండల సింగిల్ విం డో చైర్పర్సన్. శ్రీ. డాక్టర్, వెంకటేశ్వర రావు గారు.కార్యకర్తలు భాస్కర్ .,శ్రీనివాసులు, వరధం. వెంకటరమణ. లు మృతదేహాన్ని సందర్శించి నివాళుల ర్పించారు. నాయకులు మాట్లాడుతూ మేము జరిగిన సంఘటన గురించి ఏం.ల్ .ఏ. గారితో చర్చించి మీ కుటుంబాన్ని ఆదుకుంటామని. తెలియజేసారు.

జన్మ భుమిలో భాగంగా ఉచిత వైద్య శిబిరం

కుప్పం, జనవరి 06, మనం న్యూస్ ః కుప్పం మండలం వాసనాడు గ్రామ పంచాయతి లో ఐదవ విడత జన్మ భుమిలో బాగంగా యునాని ఆయుర్వేదం మందులు ఉచితంగా అందజేశారు .సినియర్ డాక్టరు కాజీముద్దీన్ , డాక్టరు అపర్ణ అధ్వర్యంలో పలు రకాల జబ్బులకు ఉచితంగా వైద్య సదుపాయం కల్పించారు .చిన్నారులు ఆరోగ్యం పట్ల జాగ్రత వహించాలని ఆ బాద్యత తల్లితండ్రులదే అన్నారు .అనారోగ్యం పట్ల ఎటువంటి కలత చెందనవసరం లేదని ఈ సందర్బంగా అన్నారు .మలేరియా ,డెంగు జ్వరాల పట్ల తగు జాగర్త అవసరం అన్నరు అలంటి లక్షణాలు ఉంటె వెంటనె వైద్య శాలను సందర్శించాలని అన్నరు .250 మంది కి వైద్య సహయం అందించారు .ఈ కార్యక్రమాల్లో వైద్య సిబ్బంది రిటైర్డ్ ఉద్యోగి రామక ష?ప్ప ,చిన్నమునెప్ప ,ఆశ వర్కర్ తొలిసమ్మ తదితరులు పాల్గొన్నారు .

సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడు ముందుంటాం

- వెంకటశ్రీనివాసదాసాజీ

బుచ్చినాయుడుకండ్రిగ ,జనవరి6 ,మనం న్యూస్ః సేవా కార్యక్రమాలు చేసేందుకు ఎల్లప్పుడు ముందుంటామని శ్రీమ్మా భగవాన్ సేవాట్రస్ట్ ప్రతినిధి వెంకటశ్రీనివాస దాసాజీ పేర్కొన్నారు. బుచ్చినాయుడుకండ్రిగ మండలంలోని వెస్ట్‌వరత్తూరు ప్రాథమిక పాఠశాల ఆవరణంలో గచ్చులేకపోవడంతో విద్యార్థులు మట్టిలో కూర్చుని మద్యాహ్నభోజనం చేసేవారు. దీంతో చెత్తాచెదారం విద్యార్థులు తింటున్న భోజనంలో పడి ఇబ్బందులు పడేవారు. ఈ సమస్యలు పాఠశాల ఉపాధ్యాయులు శ్రీమ్మాభగవాన్ సేవాట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ లోకేష్‌దాసాజీకి విన్నవించారు. స్పంధించిన దాసాజీ పాఠశాల ఆవరణంలో సిమెంట్ ప్లాట్‌ఫామ్ ఏర్పాటుకు ఆదేశించారు. దీంతో ట్రస్ట్ ప్రతినిధి వెంకటశ్రీనివాసా దాసాజీ రూ.80వేలు వ్యయంతో సిమెంట్ ప్లాట్‌ఫామ్ ఏర్పాటు చేశారు. జన్మభూమి కార్యక్రమం సందరేంగా శనివారం దాసాజీ చేతులమీదుగా సిమెంట్ ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించారు.

ఈ సందర్బంగా దాసాజీని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకట్రామయ్య, అనమ్మ, పార్దీప్, ఆనంద్ పలువురు పాల్గొన్నారు.

దినఫలం (జనవరి 7)

మేషం
(అశ్విని, భరణి, కృత్తిక 1)

తలపెట్టిన పనులు నెరవేరుతాయి.ప్రేమ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి.ఆర్థికంగా పురోగతి సాధించే అవకాశాలున్నాయి. ఉద్యోగ పరిస్థితులు కూడా సానుకూలంగా ఉంటాయి.సహోద్యోగుల ఒత్తిడి పెరుగుతుంది.కోర్టు వివాదాలు మీకు అనుకూలంగా పరిష్కారమవుతాయి.

వృషభం
(కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఆదాయానికి లోటు ఉండదు.కానీ ఖర్చులు పెరిగి, ఒక్కో సారి అప్పులు చేయాల్సి వస్తుంది.పెళ్లి ఏర్పాట్లలో నిమగ్నం అవుతారు.ప్రేమ వ్యవహారాల్లో ఆశించిన సహకారం లభించకపోవచ్చు.ఆరోగ్యం చికాకు కలిగిస్తుంది.ఉద్యోగ పరిస్థితులు నిరాశ కలిగిస్తాయి.

మిధునం
(మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

ఉద్యోగంలో పైఅధికారుల మెప్పు పొందుతారు.ఇష్టపడిన ప్రాంతానికి బదిలీ అయ్యే సూచనలున్నాయి.అదనపు బాధ్యతలు ఉంటాయి.ఆదాయం బాగానే ఉంటుంది.ప్రేమ, పెళ్లివ్యవహారాలకు అనుకూల సమయం.కోర్టు కేసులు అనుకూలంగా పరిష్కారం అవుతాయి.

కర్కాటకం
(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఇష్టం లేని ప్రాంతాలకు బదలీ అయ్యే సూచనలున్నాయి. ఆదాయం బాగానే ఉంటుంది కానీ, ఖర్చులు అదుపు తప్పుతాయి. ఆరోగ్యం కుదుటపడుతుంది. బంధుమిత్రులు అవసరానికి ఆదుకోరు. ఓ కుటుంబ సభ్యుడి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది.

సింహం
(మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

అడపా దడపా ప్రయాణాలు చేసే అవకాశం ఉంది. బంధుమిత్రులతో వాగ్వాదాలకు దిగకండి. ఆవేశకావేషాలకు ఇది సమయం కాదు. ఖర్చులకు కళ్లెం వేయాలి. పెళ్లి సంబంధాలు కుదిరే అవకాశం ఉంది. ప్రేమ వ్యవహారాలు విజయవంతం కాకపోవచ్చు.

కన్య
(ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

ఇంట్లో మనశ్శాంతి నెలకొంటుంది. ఆదాయం నిలకడగా ఉంటుంది. విహార యాత్రకు ప్లాన్ వేస్తారు. అర్ధాష్టమ శని కారణంగా తరచూ ఆరోగ్య సమస్యలు ఎదురవుతుంటాయి. కోర్టు కేసులు సంతృప్తికరంగా పరిష్కారం అవుతాయి. పని భారం బాగా పెరుగుతుంది.

తుల
(చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

ఉద్యోగంలో తోటి ఉద్యోగులు తమ అవసరాలకు మిమ్మల్ని ఉపయోగించుకుంటారు. రియల్టీ రంగంలోని వారికి కలిసి వచ్చే కాలం. ప్రయాణాలు ఎక్కువవుతాయి. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలు చాలావరకు ఫలిస్తాయి.

వృశ్చికం
(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

ఇంట్లో ఈగల మోత బయట పల్లకీల మోత అన్నట్టుగా ఉంటుంది.గృహ సమస్యలు చికాకు పెడతాయి.ఉద్యోగంలో అనుకూల పరిస్థితులు ఏర్పడుతాయి.శుభ కార్యాలకు సంప్రదింపులు జరుపుతారు.ప్రేమల్లో తొందరపడకండి. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు.

ధనస్సు
(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఉద్యోగం మారడానికి గట్టి ప్రయత్నాలు చేస్తారు. ప్రస్తుతం ఉన్న ఉద్యోగంలో చికాకులు పెరుగుతాయి. బంధుమిత్రుల రాకపోకలు ఎక్కువవుతాయి. ప్రమోషన్ రావడానికి అవకాశం ఉంది. ప్రేమలకు దూరంగా ఉండండి. ఆరోగ్యం మీద శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది.

మకరం
(ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ట 1, 2)

ఇల్లు మారాలని నిర్ణయించుకుంటారు. స్థాన చలనానికి కూడా అవకాశం ఉంది. ఆదాయం బాగున్నా ఖర్చులు పెరుగుతాయి. ప్రేమ వ్యవహారాలు మిమ్మల్ని ఇబ్బంది పెడతాయి.పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ప్రయాణాలు చేయాల్సి రావచ్చు.

కుంభం
(ధనిష్ఠ 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

అన్ని విధాలా అనుకూలమైన సమయం. వృత్తి ఉద్యోగాలలో అనుకూలత ఉంటుంది. సమాజంలో పేరు ప్రతిష్ఠలు పెరుగుతాయి. ఆదాయం పెరుగుతుంది. బంధు మిత్రులకు సహాయం చేస్తారు. పిల్లలకు సంబంధించి శుభ వార్తలు వింటారు.

మీనం
(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

పెళ్లి ప్రయత్నాలు సఫలం అవుతాయి. ఆదాయానికి లోటు ఉండదు. అప్పులు తీర్చే ప్రయత్నం చేస్తారు. పెళ్లి సంబంధాలు కుదురుతాయి. ప్రేమ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. జీవిత భాగస్వామి ఆరోగ్యం జాగ్రత్త. పిల్లల నుంచి సమస్యలు ఎదురవుతాయి.

పెద్దదర్గా ఉరుసు ఉత్సవాలకు ఏర్పాట్లు ఆరంభం



కడప కల్చరల్, జనవరి 6 మనం న్యూస్ : పెద్దదర్గా ఉరుసు ఉత్సవాలు ఈ నెలాఖరు నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు పెద్దదర్గా ప్రతినిధులు ఏర్పాట్లను ప్రారంభించారు. ఏర్పాట్ల విషయంగా సమీక్షించేందుకు వీలుగా నేడు కలెక్టర్, ఎస్పీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఉరుసు ఉత్సవాలకు ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున వేలాదిగా భక్తులు రావడం జరుగుతుంది. దాదాపు పదిరోజుల పాటు ఉరుసు ఉత్సవాలు జరుగుతాయి. అయితే ప్రధానంగా గంధం, ఉరుసు, అఖిల భారత ఉర్దూ కవి సమ్మేళనం ప్రముఖంగా జరుగుతాయి. పండుగ వాతావరణంలో ఈ ఉత్సవాలు ప్రతిఏటా ఘనంగా జరుగుతూ వస్తున్నాయి. ఈ ఏడాది మరింత ఘనంగా ఉరుసు ఉత్సవాలను నిర్వహించేందుకు నిర్వాహకులు పనులను చేపట్టారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారికి విడిది ఏర్పాట్లు, మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం తదితర మౌలిక సదుపాయాలు కల్పించే విషయంగా నేడు జరిగే సమావేశంలో దర్గా ప్రతినిధులు జిల్లా కలెక్టర్, ఎస్పీలతో చర్చించనున్నారు. అదేవిధంగా ఉరుసు జరిగే పదిరోజులు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసే విధంగా కూడా కీలకంగా చర్చించనున్నారు. మొత్తంగా పెద్దదర్గా ఉరుసు ఉత్సవాలు ఈ నెలాఖరు నుంచి ప్రారంభం కానుండడంతో నగరంలోని కులమతాలకు అతీతంగా ప్రజలు ఆతృతంగా ఉరుసు ఉత్సవాల కోసం ఎదురుచూస్తున్నారు.

విద్యార్థులు వ్యాయామ విద్య పట్ల శ్రద్ధ కనబరచాలి

పీఈటీ సాజిద్



కడప స్పోర్ట్స్, జనవరి 6 మనం న్యూస్ : విద్యార్థులు వ్యాయామ విద్య పట్ల శ్రద్ధ కనబరచాలని కడప నగరపాలక ఉర్దూ బాలుర ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు సాజిద్ పేర్కొన్నారు. కడప నగర ఉర్దూ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో భాగంగా విద్యావికాసం అనే అంశంపై సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఇన్‌చార్జి కమిషనర్ శివారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పీఈటీ సాజిద్ మాట్లాడుతూ విద్యార్తులు చదువుకు ప్రాధాన్యత ఇస్తూనే క్రీడల పట్ల కూడా శ్రద్ధ కనబరచాలన్నారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక దారుఢ్యం, మానసిక స్థైర్యం ఏర్పడడంతోపాటు మెదడు బాగా పనిచేస్తుందన్నారు. దీంతో విద్యార్థులు యాక్టివ్‌గా వుండడమే కాకుండా చదువులో కూడా రాణిస్తారన్నారు. క్రీడల్లో రాణించే విద్యార్థినీ విద్యార్థులకు ఎన్నో విద్య ఉపాధి అవకాశాలు వున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మభూమిలో విద్య- వికాసం అంశాన్ని చేర్చి విద్యార్థులను అన్ని విషయాలపై అవగాహన పరచేందుకు కృషి చేయడం ఎంతైనా అభినందనీయమన్నారు. ఇటువంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో అవగాహన శక్తి పెరగడమే కాకుండా చైతన్యవంతులవుతారన్నారు. సమావేశంలో ప్రిన్సిపల్ విద్యాశాఖాధికారి, ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కేవీ సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నగరపాలక సంస్థ ఇన్‌చార్జి కమిషనర్ శివారెడ్డి విచ్చేసి విద్యార్థులకు విద్యాసామాగ్రిని, మందులను ఉచితంగా పంపిణీ చేశారు.

ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

రైల్వేకోడూరు, జనవరి 6 (మనం న్యూస్) :ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నర సింహ అన్నారు. శనివారం స్థానిక లీలా స్పోకన్ ఇంగ్లీషు సెంటర్ నం దు ఎస్ఎఫ్ఐ 24వ జిల్లా మహాసభల కరపత్రాలను జిల్లా కమిటి సభ్యులు పెనుబడి సందీప్‌కుమార్‌తో కలిసి విడుదల చేశారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 30, 31వ తేదిన జిల్లాలోని ప్రొద్దు టూరులో ఈ మహాసభలు జరుగుతాయని విద్యార్థులు అధిక సంఖ్య లో ప్గొన్నారు. ఈ సభలను జయప్రదం చేయాలని అన్నారు. ఈ మహా సభలకు ముఖ్య అతిధులుగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు హాజరవుతా రని భవిష్యత్ కార్యచరణపై చర్చిస్తారని అన్నారు. 1970 డిసెంబరు 30న ఎస్ఎఫ్ఐ ఏర్పడిందని నాటి నుండి నేటి వరకు విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తూ మేధావులు విద్యార్థుల మన్ననల ను పొందులూ కోటి 50 లక్షల సభ్యత్వంతో దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎస్ఎఫ్ఐ అవతరించిందని అన్నారు.కార్యక్రమంలో ఎస్ ఎఫ్ఐ పట్టన అధ్యక్షుడుహరి,కార్యదర్శి మణి,శివ,శీనులు పా ల్గొన్నారు.

స్వచ్ఛభారత్ ర్యాలీ

రైల్వేకోడూరు, జనవరి 6 (మనం న్యూస్):స్థానిక టోల్‌గేట్ సెం టర్ వద్ద సర్పంచ్ తిప్పన కృష్ణయ్య, ఉప సర్పంచ్ హేమరాజ్, పంచా యతీ సిబ్బంది ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు స్వచ్ఛభారత్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణయ్య మాట్లాడుతూ స్వచ్ఛభారత్‌లో భాగంగా ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మిం చుకోవాలని ప్రభుత్వం మరుగుదొడ్ల నిర్మాణానికి ఉచితంగా నగదు అందజేస్తుందని ఈ నగదుతో ప్రతి ఒక్కరు మరుగుదొడ్లు నిర్మించు కోవాలని అన్నారు. మరుగుదొడ్లు నిర్మించడం ద్వారా బహిరంగ మల మూత్ర విసర్జనలు చేయకుండ స్వచ్ఛభారత్ ఏర్పాటుకు సహకరించవచ్చునని అన్నారు. ఈ ర్యాలీలో హెచ్ఎంఎం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు చెందు, కృష్ణ, వ్యాయామ ఉపాధ్యాయులు శివశంకర్‌రాజు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సందు వీరయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి



బ్రహ్మంగారిమఠం ,జనవరి06 (మనం న్యూస్): పలు గుర్రాళ్లపల్లె గ్రామస్థుడైన సందు వీరయ్య(30) లారీ డ్రైవర్‌గా పనిచేస్తూ గత మూడు రోజుల క్రిందట ప్రమాద వశాత్తు కింద పడి తలకు బలమైన గాయాలయ్యాయి. ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న వీరయ్య శనివారం మృతిచెందారు. ఇతనికి ఇద్దరు కుమార్తెలు, భార్య ఉన్నారు. వీరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. అలాగే ఇతని భార్య పొదుపులో సభ్యురాలిగా ఉండడంతో ఇతని అంత్యక్రియలకు వెలుగు సిబ్బంది మరియు తహశీల్దారు, ఎంపీడీవో, పశువైద్యశాఖ ఏడి ఆద్వర్యంలో రూ.5వేలను అందించారు. గ్రామస్థులు ఈ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

గుడిసెవాసులకు పునరావాసం కల్పించాలి

బద్వేలు ,జనవరి06 (మనం న్యూస్):పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల వద్ద గుడిసెలు వేసుకుని నివాసాలుంటున్న ప్రతి ఒక్కరికీ తక్షణమే పునరావాసాలు ఏర్పాటుచేయాల్సిన బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ బద్వేలు డివిజన్ కార్యదర్శి ఈ.ఓబులేసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం ఆర్‌సీపీ ఆద్వర్యంలో గుడిసెలు కాలిన పేదలను వారు పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016డిసెంబర్ నుంచి నేటివరకు సుమారు సంవత్సరం రోజులపాటు తమకు నివాస స్థలాలు ఇవ్వాలని కోరినప్పటికీ ఫలితం లేదన్నారు. వాన, గాలి, విషసర్పాలు లాంటివేమి లెక్కచేయకుండా కారు చీకటిలో అక్కడ నివసించిన పేదలు నేడు నిరాశ్రయులయ్యారన్నారు. ఇంతపెద్ద ఎత్తున ప్రమాదం జరిగితే కలెక్టర్ వచ్చి పర్యవేక్షించకపోవడం బాధాకరమన్నారు. ప్రతి పేదవాడికి న్యాయం జరిగేంతవరకు ఆర్‌సీపీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సీపీ నాయకులు గురవయ్య, దిలీప్, వినోద్, భూ పోరాట కమిటి సభ్యులు జయరాజు, బద్రి, ఏసోబు, రవీంద్ర, నరసింహా , లక్షుమయ్య , మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి: హేమాద్రిరెడ్డి





పులివెందుల జనవరి 06 మనం న్యూస్ : ప్రజల సమస్యలను ఎక్కడిక్కడే పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మెన్ నంద్యాల హేమాద్రిరెడ్డి అన్నారు. శనివారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 13,14,15 వార్డులలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను పరిష్కరించు కొనేందుకు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని వారు సమస్యలను అక్కడిక్కడే పరిష్కరించేందుకు ఈ జన్మభూమి కార్యక్రామన్ని చేపట్టడం జరిగిందన్నారు. ప్రజల వద్దకే అధికారులు వచ్చి మీ సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కరిస్తామన్నారు.

ఈ జన్మభూమిలో అర్హులైన వారికి వృద్ధ్యాప్య, వితంతు, వికలాంగు, రేషన్‌కార్డులను, పక్కాగృహాలను మంజూరు చేశామన్నారు. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర అబివృద్ధికోసం రేయిబవళ్లు కష్టపడుతున్నారని ఆయన ఆదర్శంగా తీసుకొని ప్రతి అధికారి ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చెయ్యాలన్నారు. అనంతరం ప్రజల వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మధుసూదన్‌రెడ్డి, వార్డుల కౌన్సిలర్ వరప్రసాద్, జన్మభూమి కమిటీ అధ్యక్షులు పుచ్చమారుతిప్రసాద్‌రెడ్డి, పులివెందుల పట్టణ టీడీపీ అధ్యక్షులు మహభూబ్‌భాషా, అంకాళమ్మ దేవస్థాన చైర్మెన్ కదిరి గంగాధర్‌రెడ్డి, నల్లగారి భాస్కర్‌రెడ్డిలతో పాటు ఇతర శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు. అలాగే పులివెందుల రూరల్ మండల పరిధిలోని ఈ కొత్తపల్లెలో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎల్వీ ప్రసాద్, ఎంపీడీవో అక్రమ్‌భాషా, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

20 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక



పులివెందుల జనవరి 06 మనం న్యూస్ :పులివెం దుల నియోజకవర్గంలోని తొండూరు మండలంలోని ఇనగలూరు గ్రామానికి చెందిన 20 కుటుంబాలు శనివారం కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పులివెందుల ని యోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వేలూరు శ్రీనివాసులరెడ్డి వారిని కాంగ్రెస్‌పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలోని యువత గత కొని రోజులుగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న వివిధ పనులకు ఆకర్షితులై పార్టీలోకి చేరుతున్నారన్నారు. 2019 ఎన్నికల్లో రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అవుతారని ఆయన జోస్యం చెప్పారు. పార్టీలోకి చేరిన వారు శివభాస్కర్‌రెడ్డి, శివగణేష్‌రెడ్డి, రామ్‌మోహన్‌రెడ్డి, రామిరెడ్డి, రవీంధ్ర, శేఖర్‌తో పాటు పలువురు చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక నాయకులు మేకల విశ్వనాథ్, పాల్గొన్నారు.

మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను చేపట్టాలి

రాజంపేట, జనవరి 6 (మనం న్యూస్) :మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై సహార ఇండియా ఏరియా మేనేజర్ సుదీర్‌రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపుల మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ పట్టణంలో వాహనాల సంఖ్య ఘననీయంగా పెరిగిందని దీనింతో గాలిలో కాలుష్యం ఏర్పడి అనారోగ్యానికి ప్రజలు గురవుతున్నారన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం సహార ఇండియా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. ఆ సంస్థ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు చేరువైందన్నారు. ఆర్‌డిఓ వీరబ్రహ్మం, టిడిపి జిల్లా మహిళ అధ్యక్షురాలు శ్రీవాణిలు మాట్లాడుతూ మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను చేపట్టనప్పుడే సార్ధకథ అవుతుందన్నారు. పశువులు, మేకల నుండి మొక్కలను కాపాడేందుకు ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపాలిటీవారు మొక్కలకు ప్రతి నిత్యం నీరు పట్టి వాటి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డిఎస్‌పి లక్ష్మీనారాయణ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సుధాకర్, మార్కెట్ కమిటి ఛైర్మన్ చమర్తి సురేష్‌రాజు, కమిషనర్ రమణారెడ్డి, బాసినేని వెంకటేశ్వరనాయుడు, హస్తవరం ఉమామహేశ్వరరెడ్డి, ఎంఇఓ చెంగల్‌రెడ్డి, సాయిప్రసాద్, సహార ఇండియా బ్రాంచ్ మేనేజర్ విశ్వనాధరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

పెన్షన్ భిక్షకాదు ఉద్యోగుల హక్కు



పులివెందుల జనవరి 06 మనం న్యూస్ :ప్రభుత్వం పనిచేసే ఉద్యోగికి రిటైర్ అయిన తర్వాత వచ్చే పెన్షన్ బిక్షకాదని ప్రభుత్వ ఉద్యోగి హక్కు అని ఎన్‌జీవో అధ్యక్షులు గజ్జల జగన్నాధ్‌రెడ్డి ప్రధాన కార్యదర్శి చవ్వా క్రిష్ణారెడ్డిలు పేర్కొన్నారు. ఎన్‌జీవో సంఘ కార్యాలయంలో వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 56 క్షల మంది ఉన్నారని మన రాష్ట్రాంలో 1,87 వేల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు సీపీఎస్ పరిధిలోకి వచ్చారని ప్రభుత్వాలు పెంక్షన్ బద్రత లేని విధంగా జీతం నుండి 10 శాతం చెల్లించిన వృద్దాప్య పెంక్షన్ కన్నా తక్కువ వస్తుందన్నారు. సీపీఎస్ విధానం వల్ల ప్రతి ఉద్యోగి అబద్రతకు లోనవుతన్నారన్నారు. కనీస బద్రత లేని సీపీఎస్ పథకం పట్ల ఉద్యోగుల కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. ఈ తరుణంలో ప్రతి ఉద్యోగి ఉద్యమంలో బాగస్వామ్యులై సీపీఎస్ విధానాన్ని రద్దు చేసే వరకు పోరాటం చెయ్యాలన్నారు. సీపీఎస్ విధానం ఈ నెల 9వ తేదీన తహసీల్దార్ కార్యాలయం ఎదుట దర్నా కార్యక్రమం చేయనున్నట్లు ఈ దర్నాలో ప్రతి ఉద్యోగి పాల్గొని విజయవంత చెయ్యాలన్నారు.

విద్యార్థులు కష్టపడి, ఇష్టపడి చదవాలి

రాజంపేట, జనవరి 6 (మనం న్యూస్):విద్యార్థులు చిన్నతనం నుండి కష్టపడి, ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి, సహార ఇండియా ఏరియా మేనేజర్ సుదీర్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు బిడ్డలపై ఎన్నో ఆశలు పెట్టుకొని అప్పు చేసి బిడ్డలను చదివిస్తారని వారి ఆశలను అడియాసలు చేయకుండ చక్కగా చదివి లక్ష్యంవైపుకు పయనించాలన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఒక గొప్ప చరిత్ర ఉందన్నారు. ఇక్కడ చదువుకొన్న లక్షలాది మంది విద్యార్థులు దేశ, విదేశలలో ఉన్నత ఉద్యోగాలలో ఉన్నారన్నారు. 201516 విద్యా సంవత్సరంలో నాలుగు తరగతుల గదుల నిర్మాణం కోసం రూ.50 లక్షలు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అలాగే టాయిలెట్ కోసం రూ.6 లక్షలు మంజూరైందన్నారు. అలాగే ప్రిన్సిపాల్ రమణరాజు మాట్లాడుతూ కలకత్తలో నిర్వహించిన ఇంటర్‌నేషనల్ కరాటే చాంఫియన్‌షిప్ (ఆసియాస్థాయి) లోకళాశాలకు చెందిన మస్తాన్ షరీఫ్, మహేష్‌బాబు, కె.వెంకటజగదీష్‌కుమార్‌లు బంగారు పతకాలు సాధించారని, వై.నవీన్ రజత పతకం సాధించారన్నారు. కళాశాలలోని విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తున్నారన్నారు.

బాల్‌బ్యాట్మింటన్, వాలీబాల్, పెన్సింగ్, కరాటే పోటీలలో జాతీయ స్థాయికి 9 మంది విద్యార్థులు, తైక్వాండో, బాల్ బ్యాట్మింటన్, వాలీబాల్ క్రీడల్లో రాష్ట్ర స్థాయి పోటీలకు 35 మంది విద్యార్థులు ప్గొన్నారన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి బహుమతులను అందజేశారు.

కడప

సింగమాల హరినాథ్ రెడ్డికి డాక్టరేట్ ప్రదానం



రాజంపేట, జనవరి 6 (మనం న్యూస్):బోయనపల్లిలోని అన్నమాచార్య ఇంజ నీరింగ్ కళాశాలలో హ్యూమానిటీస్ అండ్ సైన్స్ విభాగంలో సహాయ అధ్యాపకునిగా పనిచేస్తున్న సింగమాల హరినాథ రెడ్డికి జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూని వర్సిటీవారు గణితశాస్త్రంలో ఎంపిహెచ్‌డి ఫ్రీ కవ్వేక్టివ్ హిట్ అండ్ మాస్ ట్రాన్స్‌పర్ ఫ్లో ఆఫ్ సమ్ నిటోనియా అండ్ నాన్ నిటోనియన్ ఫ్లూయిడ్స్ త్రూ పోరస్ మీడియం అనే అంశంపై పరిశోధన చేసినందుకుగాను డాక్టరేట్ అందుకున్నానని హరినాథరెడ్డి పేర్కొన్నారు.ఈ పరిశోధనను డాక్టర్ యం.సిరాజు, ఆర్ అండ్‌డి కోఆర్డినేటర్, అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల , ప్రొఫెసర్ ఐ.కేశవరెడ్డి ప్రొఫెసర్ అండ్ హెడ్ డిపార్టుమెంట్ ఆఫ్ మ్యాథ్‌మ్యాటిక్స్, జెఎన్‌టియుఎ అనంతపురం వారి ఆధ్వర్యంలో పిహెచ్‌డిని పూర్తిచేశానని హరినాథ్ రెడ్డి తెలిపారు. రైతు కుటుంంలో పుట్టి చిన్ననాటి నుంచి చదువులో రాణిస్తుండటంతో తల్లిదండ్రులు నరసింహారెడ్డి, సరస్వతమ్మలు కష్టపడి హరినాథ్ రెడ్డిని చదివించారు. అంచలంచలుగా ఎదిగి పిహెచ్‌డిని సాధించినట్లు హరినాథ్ రెడ్డి తెలి పారు. ఈయన అన్నమాచార్య ఇంజనీరింగ్‌కళాశాలలో గత 5 సం వత్సరాలుగా హ్యూమానిటీస్ అండ్ సైన్స్ విభాగంలో అధ్యాపకునిగా పనిచేస్తున్నాడు.ఈయన పిహెచ్‌డి సాధించడంతో కళాశాల వ్యవస్థాపకులు చొప్పా గంగిరెడ్డి ,వైస్ చైర్మన్ చొప్పా యల్లారెడ్డి,ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ చొప్పా అభిషేక్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ, ఆర్ అండ్ డి సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ యం.సి రాజు,అడ్మిని స్ట్రేటీవ్ ఆఫీసర్ నూకా సుబ్బారెడ్డి,తదితరులు హరనాథరెడ్డికి అభినందనలు తెలిపారు.

అన్నమాచార్యలో మూడురోజులపాటు వర్క్‌షాప్

రాజంపేట, జనవరి 6 (మనం న్యూస్):బోయనపల్లిలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో ఈఈఈ విభాగంలో శనివారం మూడురోజుల వర్క్‌షాప్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంజనీర్ రితేష్, ప్రాజెక్టు ఇంజనీర్ , టెక్నాలాజిక్స్, బెంగుళూరు వారు విచ్చేశారు. ఈసందర్భంగా వారు విద్యార్థులకు బేసిక్ సర్క్యూటరీ రిక్వైర్డ్ ఫర్ ఐఓటి హార్డ్‌వేర్ పై పలు విలువైన సూచనలు ,సలహాలు ఇచ్చారు. అంతేకాకుండా వివిధ రకాల పరికరాలను ఇంటర్నేట్ ద్వారా అనుసందానం చేసి వాటిని కంట్రోల్ చేయడంపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ యం. పద్మలలిత, కన్వీనర్ పాలప్రసాద్ రెడ్డి, కోఆర్డినేటర్లు ఎస్. శారద, సురేష్‌బాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

రాజంపేట, జనవరి 6 (మనం న్యూస్) :జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో నాలుగేండ్లుగా సమస్యలు విన్నవిస్తున్న పరిస్కారం కావడం లేదని జన్మభూమి కమిటి సభ్యులు, మాజీ కౌన్సిలర్ మనుబోలు వెంకటేశ్వర్లు, మనుబోలు వెంకటసుబ్బయ్యలు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం పట్టణ పరిధిలోని 9, 14 వార్డులలో గ్రామ సభ నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ రమణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలన్నారు. అనంతరం వార్డు సభ్యులు మాట్లాడుతూ వర్షం వస్తే వార్డులో జలమయమై చిన్న పాటి కుంటను మైమరపిస్తుందన్నారు. పలుమార్లు రోడ్లు వేయించాలని గత నాలుగు సంవత్సరాలుగా అడుగుతున్న అధికారులు పట్టించుకొన్న పాపాన పోలేదన్నారు. అలాగే విద్యుత్ శాఖ అధికారులు శిథిలావస్తకు చేరుకొని ప్రమాదం పొంచివున్న విద్యుత్‌సంస్తంభాలను తొలగించాలంటూ వినతి పత్రాలు అందించిన అధికారులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. అలాగే కాలువలపై బండలు వేయకపోవడం వల్ల దుర్వాశన వెదజల్లుతూ చీకటిపడితే దోమలు ఎక్కువ అవుతుంద న్నారు.ఇప్పటికైన అధికారులు స్పందించి సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు సంజీవరావు, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సుదాకర్, మాజీ కౌన్సిలర్ గుగ్గిళ్ళ చంద్రమౌళి, లయన్ అబ్దుల్లా, ఇడిమడకల కుమార్, శవనవెంకటసుబ్బానాయుడు, డాక్టర్ సానే శేఖర్, డాక్టర్ మునిభాగ్యం,టిపిఓ బాలాజీ,ఎఇ సుబ్రమణ్యంలు పాల్గొన్నారు.

అమ్మవారి ఆలయంలో 24వ తేది రథసప్తమి







తిరుచానూరు, జనవరి6 ,మనం న్యూస్: తిరుచానూరు అమ్మవారి ఆలయంలో 24 వ తేది రథసప్తమి నిర్వహించనున్నట్లు ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ మునిరత్నం రెడ్డి తెలియజేసారు. వారి సమాచారం మేరకు...24 వ తేది సూర్యజయంతి పురష్కరించి తిరుచానూరు అమ్మవారి ఆలయంలో రథసప్తమి వైభవంగా నిర్వహించునట్లు తెలిపారు.రథసప్తమి ఒక్కరోజులో సప్త వాహనాలపై ఆ సిరుల తల్లి అలివేలు మంగమ్మ తిరుమాడ వీదులలో ఊరేగుతూ భక్తులకు దర్శనభాగ్యం కల్పించనున్నారు.ఇందులో భాగంగా ఉదయం 6 గంటలకు సూర్యభగవానుడు అశ్వ వాహనాన్ని అధిరోహించి తిరుమాడ వీదులలో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించనున్నారు.అనంతరం మహాలక్ష్మి అలివేలు మంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి 7 గంటలకు సూర్యప్రభ వాహనంతో మొదలై రాత్రి 9:30 గంటలకు గజ వాహనంతో రథసప్తమి వేడుకలు ముగియనున్నది.బ్రహ్మోత్సవాలలో నిర్వహించు ప్రధాన వాహనాలలో రథసప్తమి ఒక్క రోజులో సప్త వాహనాలు విహరిస్తున్నందున భక్తులందరూ ఈ పర్వదినాన తిరుచానూరు అమ్మవారి వాహనాల సేవకు విచ్చేసి అమ్మవారి క పాకటాక్షాలకు పాత్రులు కాగలరని కోరారు.

రథసప్తమి వాహన సేవల వివరాలు:

ఉ 7:00ు ఉ 8:00 సూర్యప్రభ వాహనం.

ఉ 8:30ు ఉ 9:30 హంస వాహనం

ఉ10:00– ఉ 11:00 అశ్వ వాహనం

ఉ 11:30– ఉ 12:30 గరుడ వాహనం

మ 1:00ుమ 2:00 చిన్నశేష వాహనం

సా 6:00ుసా 7:00 చంద్రప్రభ వాహనం

రా 8:30ు సా9:30 గజ వాహనం

కాగా 3:00 నుండి4:00 వరకు అమ్మవారి ఉత్సవర్లకు వైభవంగా స్నపన తిరుమంజనం నిర్వహించనున్నారు.

23న కోయిల్ఆళ్వార్ తిరుమంజనం :

24 వ తేది రథసప్తమి నిర్వహించనున్నందున ముందు రోజు 23 వ తేది కోయిల్ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు.

ఇందులో భాగంగా ఉదయాన్నే సుప్రభాతంతో మేలుకొలిపి సహస్ర నామార్చన శుద్ధి నిర్వహిస్తారు.అనంతరం 6 గంటల నుండి 9 గంటల వరకు కోయిల్ఆళ్వార్ తిరుమంజనం చేపట్టనున్నారు.ఇందులో ఆలయ ప్రాంగణం,పైకప్పు,గోడలు,పూజాసామగ్రి,తదితర అన్ని వస్తువులు పచ్చా కు,గడ్డకర్పూరము,గంధము పొడి,కుంకుమం,కిచలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలిపిన పవిత్ర మిశ్రమాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేయనున్నారు.అనంతరం 9:30 గంటలనుండి సర్వదర్శనానికి అనుమతినిస్తారు.

బహిరంగ మలవిసర్జనను ఆపలేరా...?

- నగరంలో మొక్కుబడిగా సులభ్ కాంప్లెక్సులు
- ప్రధాన రహదారుల్లో మల మూత్ర విసర్జన యథాతథమే
- రైల్వే స్టేషన్‌లోనూ స్వచ్ఛత కరువు
- స్టేషన్ పట్టాలపైనే అపరిశుభ్రత



నెల్లూరు(కార్పొరేషన్), మనం న్యూస్, జనవరి 06ఃబహిరంగ మలవిసర్జన చేయరాదంటూ అధికారులు ప్రకటనలు ఇస్తూనే వుంటారు. కాని నెల్లూరులోని అనేక మురికివాడల సమీపంలో, పరిసరాల్లో ఇంకనూ బహిరంగ మలవిసర్జన చేస్తూనే వున్నారు. మరుగుదొడ్లు నిర్మిస్తామంటూ ప్రభుత్వం ప్రకటనలు గుప్పిస్తున్నప్పటికీ, నెల్లూరు నగరంలో మురికివాడల్లో ఎన్ని మరుగుదొడ్లు నిర్మించారో అంతు చిక్కని పరిస్థితి. ఎప్పటి వలే బహిరంగ మలవిసర్జన చేస్తూ పరిసరాలను అపరిశుభ్రం చేస్తూనే వున్నారు. అధికారులు, మంత్రులు వేదికపై మైకు దొరికిందంటే చాలు పూర్తి ఓడిఎఫ్ సాధించామని, జిల్లాను ఓడిఎఫ్‌గా మార్చేశామని వెల్లడిస్తూ వుంటారు. కాని నెల్లూరు నగరంలో ఇప్పటికీ రైలు కట్ట వద్ద సమీపంలో గుడిసెలు వేసుకుని నివసించే నిరుపేదలు కాలకృత్యాలు రైలు కట వద్దే తీర్చుకుంటున్నారు. ఇదంతా జగమెరిగిన సత్యం. గూడూరు నుంచి నెల్లూరుకు రైలులో వచ్చేవారికి రైలు పట్టాలు సమీపంలో మల విసర్జన దృశ్యాలు రోజూ కనిపిస్తూనే వుంటాయి. 2020కి చేరువుగా వున్నప్పటికీ మనం సెప్టిక్ లెట్రిన్‌లను నిరుపేదలకు పూర్తిస్థాయిలో అందుబాటులో వుంచకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బహిరంగ మలవిసర్జన చేయరాదంటూ అధికారులు ప్రకటనలకు మాత్రమే పరిమితమయ్యారు. నిరుపేదలు నివసించే ప్రాంతాలకు వెళ్లి వారికి మరుగుదొడ్లు నిర్మిస్తామని చెప్పకపోవడంతో, చాలావరకు బహిరంగ మలవిసర్జన చేస్తూనే వున్నారని మురికివాడల్లో నివసించేవారు వెల్లడిస్తున్నారు. ఇదంతా రాజకీయ నాయకులకు, అధికారులకు తెలిసినప్పటికీ పూర్తి ఓడిఎఫ్ సాధించామంటూ గొప్పలు చెప్పుకుంటున్నారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. నెల్లూరు నగరంలోని పొర్లుకట్ట, పెన్నా నదీతీరంలో రోజూ వందల సంఖ్యలో బహిరంగ మల విసర్జన చేస్తూనే వున్నారు. వీరిని ఎవరూ అరికట్ట లేకపోతున్నారు. కారణం పేదల ఇళ్లలో మరుగుదొడ్లు లేకపోవడమే. కార్పొరేషన్ అధికారులు నెల్లూరు నగరంలో బహిరంగ మరుగుదొడ్లను ఏర్పాటు చేయకపోవడం వలన కూడా ఇతర ప్రాంతాల నుంచి వచ్చేవారు కాలకృత్యాలు తీర్చుకోవాలంటే రోడ్ల పక్కన వున్న కాలువలను ఆశ్రయిస్తున్నారు. వివిధ కార్యక్రమాలకు, వేడుకలకు నెల్లూరు కార్పొరేషన్ కోట్లాది రూపాయలు నిధులు ఖర్చు పెడుతున్నప్పటికీ బహిరంగ మరుగుదొడ్లు నిర్మించకపోవడం శోచనీయం. నెల్లూరు నగరంలో వేళ్లతో లెక్కించే విధంగా సులభ్ కాంప్లెక్స్‌లను ఏర్పాటు చేసినప్పటికీ,రుసుము చెల్లించాలని కొందరు మల మూత్ర విసర్జనలను బహిరంగ ప్రదేశాల్లోనే చేస్తున్నారు. ఇక ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా లేకపోవడం, ఒక వేళ మరుగుదొడ్లు వున్నప్పటికీ, అవి దుర్గంధ భరితంగా వున్నాయి. దీంతో చలావరకు పాఠశాలల్లో ఇవి నిరుపయోగంగా మారిపోయాయి. నెల్లూరు నగరంలో అనేక కార్పొరేట్ పాఠశాలలు వున్నాయి. వాటిలో కూడా ఇదే పరిస్థితి. ఆయా పాఠశాలల యాజమాన్యాలు విద్యాశాఖా ఉన్నతాధికారులకు, మున్సిపల్ శాఖ అధికారులకు ముడుపులు ముట్టచెప్పడంతో అటు వైపుకు వెళ్లలేకపోతన్నారు. దీని ప్రభావం వలన కార్పొరేట్ పాఠశాలల్లో వేల రూపాయలు చెల్లించి విద్యనభ్యసించే బాల బాలికలు ఇబ్బందులు పడుతున్నారు. స్వచ్ఛభారత్ అంటూ నినాదాలు చేస్తూ వున్నప్పటికీ, నగరంలో స్వచ్ఛత లేకపోవడం బాధాకరంగా వున్నది. సిరి మల్టీప్లెక్స్ సినిమా థియేటర్, అర్చన థియేటర్ సమీపంలో కూడా రోడ్లకు ఇరువైపులా దుర్గంధం వెదజల్లుతూ వుంటుంది. ఇక విఆర్‌సి సెంటర్‌కు సమీపంలో కూడా ఇదే పరిస్థితి. ఎక్కడ ఖాళీ ప్రదేశం వుంటే అక్కడ మలమూత్ర విసర్జన చేసేవారి సంఖ్య అధికమనే చెప్పకోవాలి. దీనికి కారణం బహిరంగ మరుగుదొడ్లు లేకపోవడం. నెల్లూరు నగరం దుర్గంధభరితంగా మారిపోతుంది. ఇక ప్రధాన రైల్వే స్టేషన్‌లో రైళ్లు నిలిచివున్నప్పుడు రైళ్లలో ప్రయాణీకులు టాయ్‌లెట్‌లలో కాలకృత్యాలు తీర్చుకోవడం వలన రైల్వేస్టేషన్‌లోని రైలు పట్టాలపైనే మలం తుట్టలు తుట్టలుగా పడిపోయి వుంటుంది. వీటిపై ఈగలు వాలి స్టేషన్‌లోని ఫలహారశాలల వద్ద ఆహార పదార్థాలపై వాలడం, ఆ పదార్థాలను భుజించే ప్రయాణీకులు అనారోగ్యానికి గురవుతున్నారు. రైల్వేస్టేషన్ అధికారులు ఎప్పుడూ స్వచ్ఛభారత్ పైన కార్యక్రమాలపై ఫోటోలుకు మాత్రమే పరిమితం కావడమే



కాని, రైల్వేస్టేషన్ పరిశుభ్రతను పట్టించుకోవడం లేదు. కేవలం రైల్వే స్టేషన్‌లో రైలు ఆగినప్పుడు విసర్జన చేయరాదంటూ మైక్ అనౌన్స్‌మెంట్ చేసి చేతులు దులుపుకోవడంతో విమర్శలకు తావిస్తున్నాయి. ఇప్పటికీ నెల్లూరు నగరంలో బహిరంగ మలవిసర్జన చేసేవారి సంఖ్య తగ్గుముఖం పట్టలేదు. ఎందుకంటే నిరక్షరాస్యులు బహిరంగ మలవిసర్జన చేసేవారిలో ఎక్కువ శాతం వున్నారు. అధికారులు వీరిలో పరివర్తన తేవడంలో విఫలమయ్యారని చెప్పుకోవాలి. ఇకనైనా నెల్లూరు నగరంలో నెల్లూరులో బహిరంగ మలవిసర్జన చేయకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రజసంఘాలు, విద్యావంతులు కోరుతున్నారు.

మదనపల్లె టీడీపీ రాజకీయం


- కలహప్రియులకు విందు భోజనం !
- ఎమ్మెల్యేగిరి కాంక్ష మిన్న ప్రజాప్రయోజనాలు సున్నా
- జనం గోడు వద్దు ! అధికారిక పదవులు ముద్దు



మదనపల్లె అర్బన్, జనవరి 6, మనం న్యూస్ః మదనపల్లె రాజకీయం పెద్దరికాన్ని కోల్పోతోంది. ఇటీవల రాజకీయ పార్టీ నాయకుల వ్యవహార శైలీ మరీ ముఖ్యంగా స్థానిక తెలుగుదేశం రాజకీయ వ్యవహార శైలీ జనాల్లో జుగుప్స కలిగించింది. దేశం నాయకులు ఇటీవల పరస్పరం చేసుకున్న భూదోపిడి దురా క్రమణ ఆరోపణల వెనుక ఎమ్మెల్యేగిరి కాంక్ష తప్ప ప్రజా ప్రయోజనాలు లేశ మాత్రంగా అయినా లేవు. తాము చేస్తున్న పబ్లిక్ ప్రత్యారోపణల చాకీరేవు పార్టీని ఎంత భ్రష్టు పట్టిస్తుందో నేతలకర్థం కాలేదు. అర్థం అయినా ... పార్టీకి ఏళ్ల తరబది తాము ఇల్లు ఒల్లు గుల్ల చేసుకొని సేవ చేసినా .... పార్టీ తమకు పెద్దపీఠం వేయలేదనేది కొందరి వాదన. మరికొందరు పెద్దపీఠం తమ కుటుం బం గుత్తపెత్తన్నం అని ... తామే లేకపోతే అసలు మదనపల్లె లో పార్టీ ఉనికి ఎక్కడదంటూ? మరో వితండ వాదన. కొత్తగా వచ్చి పార్టీ లో చేరిన నేతలు పార్టీని భ్రష్టుపట్టిస్తున్నారని అటు క్యాడర్ లో ఇటు నాయకుల్లో భయాందోళనలు సృష్టించి చోద్యం చూస్తున్న నేతలు మరికొందరు. ఈ నాయకుల్లో ఎవరు పార్టీలో వున్నా ... లేకున్నా చెక్కుచెదరని ఓటు బ్యాంకు , అపై క్యాడర్ మదనపల్లె తెలుగుదేశం స్వంతం....

కొత్త నేతకు పాత మిత్రుని సవాల్ :

పార్టీని బలోపేతం చేసే క్రమం లో చంద్రబాబు మాజీ కాంగ్రెస్ ఎమ్మెల్సీ నరేష్ రెడ్డి ని టీడీపీ లో చేర్చుకున్నారు. క్షేత్రస్థాయి రాజకీయాలు నడపడం, క్యాడర్ ను తనదైన శైలి లో ప్రమోట్ చేయడం , ఎక్కడున్నా తనకంటూ ఓ స్పష్టమైన అనుచరగణాన్ని ఏర్పాటు చేసుకొని రాజకీయ పోరాటం చేయడం నరేష్ కుమార్ రెడ్డి రాజకీయ నైజం .కానీ టీడీపీలోనూ ఇదే శైలి కలిగిన మరో నాయకుడు వున్నారు. ఆయనే జి. రామ్‌దాస్ చౌదరి ! ఆశ్చర్యకరంగా వీరు తమ నియోజకవర్గ రాజకీయ జీవితారంభం లో మిత్రులు !! నరేష్ రెడ్డి తన రాజకీయ జీవితం లో తొలి సోపానం గెలిచి మునిసిపల్ ఛైర్మేన్ అయినపుడు రామ్‌దాస్ చౌదరి ఆయనకు మంచి మిత్రుడు . టీడీపీ లో రాందాస్ జోరు ను తట్టుకోలేని నాయకులు తమదైన ఎత్తుగడలు వ్యూహాలతో ఆయన్ను పొమ్మ నకుండా పొగబెట్టారు. విసిగిన రాందాస్ అన్న టీడీపీ మదనపల్లె అభ్యర్థి గా పోటీ చేసి రాష్ట్రం లోనే ఆ పార్టీ అధ్యక్షుడు నందమూరి హరికృష్ణ కంటే ఎక్కువ ఓట్లు సాధించి సంచలనం సృష్టించారు. కాలక్రమం లో అన్న టీడీపీ కాలగర్భం లో కలసిపోయింది. రామ్‌దాస్ చౌదరి తండ్రి గంగారపు వెంకటనారాయణ రెడ్డి తొలి మదనపల్లె ఇందిరా కాంగ్రెస్ ఎమ్మెల్యే . సహజంగానే కాంగ్రెస్ రామ్‌దాస్ చౌదరి ని పార్టీలో చేర్చుకుంది. రామ్‌దాస్ తనదైన శైలిలో కాంగ్రెస్ ను బలోపేతం చేశారు. అప్పట్లో నరేష్ రాందాస్ జంట శిబిరాన్ని బలమైన కాంగ్రెస్ వ ర్గం అనే భావన వుండేది . 2004 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి షాజహాన్ కు బీఫాం దక్కకపోవడం తో ఆయన పోటినుంచి తప్పుకున్నారు. పార్టీ ఇప్పటి వైఎస్ఆర్ కాంగ్రెస్ రాష్ట్ర మహిళా కార్యదర్శి షమీం అస్లాం ను తమ అభ్యర్థిని గా ప్రకటించింది. అటు టీడీపీ లో దొమ్మలపాటి రమేష్ అభ్యర్థిగా బరిలో వున్నారు.



అసలు రాజకీయం ఇక్కడే మొదలైంది:

టీడీపీ లో తమను కాదని దొమ్మలపాటి రమేష్ కు పార్టీ అధిష్టానం టికెట్ ఇవ్వడమేమిటి? దొమ్మలపాటిని ఓడించి పార్టీకి గుణపాఠం చెప్పాలనుకుంది ఓ బలమైన వర్గం .కాంగ్రెస్ అభ్యర్థిని షమీం అస్లాం దొమ్మలపాటిని ఓడించలేరు . కనుక ...టీడీపీ లోంచే కాంగ్రెస్ లో చేరిన రామ్‌దాస్ ను ఇండిపెండెంట్ గా రంగం లో దింపి ... తమ శ్రేణులను బలాలను మోహరిస్తే ... దొమ్మలపాటి ఓటమి ఖాయం అంటూ లెక్కకొచ్చారు. ఏ శక్తులైతే రామ్‌దాస్ ను టీడీపీ లో పొమ్మనకుండా పొగబెట్టి తరమేశాయో .. అవే రామ్‌దాస్ వెంట బడ్డాయి. ఆయన్ను ఇండిపెండెంట్ గా రంగంలో దించేట్టూ చేయడం లో విజయం సాధించాయి.రామ్‌దాస్ కూడా టీడీపీ ని ఓడించడానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని షమీం అస్లాం సరితూగరనే అంశాన్నే కాంగ్రెస్ శ్రేణుల్లో తీసుకుపోవడం విజయవంతమై ... అసలు కాంగ్రెస్ అభ్యర్థి రాందాస్ చౌదరే అనే అంశం జనాల్లో బాగా చొచ్చుకుపోయింది. మరో వైపు



దొమ్మలపాటి చాణక్య నీతి:

చిన్నప్పటి నుంచి ఎన్టీఆర్ వీరాభిమాని అయిన దొమ్మలపాటి ఈ హటాత్పరిణామానికి బిత్తరపోయారు. ఓ దశలో నీరుగారి పోయారు. రామ్‌దాస్ చౌదరి రాజకీయ ప్రచార జనాకర్షక శైలి దొమ్మలపాటికి బాగా ఎరుకే. ఆయన తనకు దూరపు వరసలో బంధువైన కాంగ్రెస్ నాయకుడు నరేష్ రెడ్డి ని తనవైపు తిప్పుకోవడం లో విజయం సాధించారు. అప్పట్లో నరేష్ రెడ్డి తీసుకున్న నిర్ణయం చాలమంది కాంగ్రెస్ వాదులకు నచ్చలేదు. దీనికి అసలు కాంగ్రెస్ నాడు ఎన్నికల రంగం లోనే లేదని నరేష్ వర్గం వాదించింది. నరేష్ తన బల బలగాలను రమేష్ కు దన్నుగా మోహరించారు. సహజంగానే ఈ పరిణామం రామ్‌దాస్ చౌదరి వర్గాన్ని ఖిన్నపరిచింది. దాదాపు రెండు సంవత్సరాలు పాటు తమ నాయకుడు రామ్‌దాస్ చౌదరి నియోజకవర్గం లో నరేష్ రెడ్డి తో కలసి టీడీపీ కి వ్యతిరేకంగా పోరాటం చేశారని ... ఇపుడు నరేష్ బంధుత్వాల పేరుతో టీడీపీ రమేష్ కు మద్దతు ఇవ్వడమేమిటని దాస్ వర్గం విమర్శించింది. ఆ ఎన్నికల్లో రాందాస్ చౌదరి 40 వేల కు పైగా ఓట్లు సాధించారు. కేవలం 4000 వేల పై చిలుకు ఓట్ల తో ఓడిపోయారు.

ఊరూరా పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వండి

- మంత్రి ఆదినారాయణరెడ్డి



కడప, జనవరి 6 మనం బ్యూరో న్యూస్ : ఊరూరా పశుగ్రాస క్షేత్ర ఏర్పాటుకు ప్రజలు ముందుకు వస్తే వారి నుంచి దరఖాస్తులు స్వీకరించాలని రాష్ట్ర పశుసంవర్ధక మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి అదికారులను కోరారు. శుక్రవారం రాత్రి 5వ విడత జన్మభూమి కార్యక్రమాలు విజయవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారులు, శాసనసభ నియోజకవర్గ అధికారులు, గ్రామపంచాయతీ అధికారులు కృషి చేయాలన్నారు. జన్మభూమి కార్యక్రమాలపై జిల్లాలో జరిగిన గ్రామసభలపై కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర మార్కెటింగ్ మంత్రి ఆదినారాయణరెడ్డి కలెక్టరేట్ వీడియోకాన్ఫరెన్స్ నుంచి అధికారులతో సమీక్షించారు. షెడ్యూల్ ప్రకారం జిల్లాలో జన్మభూమి కార్యక్రమాలు జరుగుతున్నాయి. అందిన పిటిషన్లను డేటా ప్రకారం ఆన్‌లైన్‌లో పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మేరకు ఈ 10వతేదీలోపు సమస్యలను పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా ఊరూరా పశుగ్రాస ఏర్పాటుకు ప్రజలు ముందుకు వస్తే వారి నుంచి దరఖాస్తులను జన్మభూమి గ్రామసభల్లో స్వీకరించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ జన్మభూమి రోజువారి వివరాలు డేటా ఎంట్రీ చేయడంలో జిల్లా వెనుకబడిందని, బి యాక్టివిటీకి సంబంధించి చేపట్టిన పనులు సరిగా డాటా నమోదు చేయడం వల్ల జిల్లా వెనుకబడిందని, ఎట్టి పరిస్థితిలో శుక్రవారం రాత్రి ఎంత సమయం పట్టినా తప్పక డేటా నమోదు పూర్తి చేయాలన్నారు. పంచా యతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ సూచించినట్లు దరఖాస్తు ఆన్‌లైన్ రశీ దులు ఇవ్వడానికి అవకాశాలు పరిశీలించాలన్నారు. జన్మభూమి పిటీషన్లను పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అలాగే బియాక్టివిటీల వివరాలనమోదు చేయా లని కలెక్టర్ అన్నారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో సీపీవో తిప్పేస్వామి, ఏవో శ్రీనివాసులు, డీఐవో విజయకుమార్ పాల్గొన్నారు.



సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చే వేదిక జన్మభూమి

నాయకుల మధ్య వాదోపవాదాలతో జరిగిన జన్మభూమి కార్యక్రమం

సభ నుండి వెళ్లిపోయిన ఎమ్మెల్యే

రాయచోటి, జనవరి 6, మనం న్యూస్:ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చి వాటిని పరిష్కరించే వేదికగా జన్మభూమిమా ఊరును ప్రభుత్వం నిర్వహిస్తోందని శాసనసభ్యులు గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మునిసిపల్‌పరిధిలోని 15, 16, 17, 18వ వార్డులకు సంబంధించి కె.రామాపురంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జన్మభూమిమా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ చాలా మంది ప్రజలు రేషన్‌కార్డులు అడుగుతున్నారని, స్పష్టమైన సమాధానం అధికారులు ఇవ్వాలన్నారు. రింగురోడ్డుపై అధికారులు స్పష్టత ఇవ్వాలి, 2 శాతం మాత్రమే పెండింగ్ ఉందన్నారు, ప్రజలు అడిగే సమస్యలపై అధికారులు స్పష్టత ఇవ్వాలి, నీటిపై స్పష్టత ఇవ్వాలి, పలువురి ఆవేదనను అధికారులు అర్థం చేసుకోవాన్నారు, నాలుగైదు సార్లు ఇచ్చాం రేసన్‌కార్డులు, పింఛన్ల కొరకు దరఖాస్తులు ఇచ్చామని ప్రజలు చెబుతున్నారని, రోడ్లు లేవు అనగానే మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి చొరవ తీసుకొని గత పది సంతవ్సరాల నుండి ఉన్నారు మీరు ప్రయత్నం చేయలేదన్నారు, తాను కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో రూ.50 లక్షలు మంజూరు చేయించుకొని ఇక్కడ రూ.20 లక్షలతో రోడ్డు పనులు వేశామన్నారు, ఒక్కటైనా పూర్తి చేయాలనే సంకల్పంతో మీరు ఉన్నారా, మీరు ప్రయత్నం చేయకుండా తప్పు రెచ్చగొట్టే ప్రయత్నం మాటలు చేస్తున్నారని ఎమ్మెల్యేపై ఆరోపించారు. పింఛన్లపై ఎమ్మెల్యే మాట్లాడుతుండగా నూటికి నూరు శాతం అర్హులకు పింఛన్లు ఇచ్చామంటూ రమేష్‌రెడ్డి చెప్పగా ఎక్కడ ఇచ్చారంటూ ఎమ్మెల్యే మాట్లాడగా సభలో లో కొంత గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి, సంక్షేమ కార్యక్రమాలకు కొలబద్ద ఉంటుందని రెచ్చగొట్టుకొని పోతే ఏం ప్రయత్నం లేదని రమేష్‌రెడ్డి సూచించారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు సంవత్సరాల తరబడి ఉన్నారు సీఎంల వద్దకు కానీ, మంత్రుల వద్దకు కానీ తిరిగితే సంక్షేమ ఫలాలు అందుతాయి, మేము వారి వద్దకు వెళ్లమని కూర్చుంటే ఫలితం ఉండదని రమేష్‌రెడ్డి తెలిపారు. ఓటు వేసి గెలిపించారు కానీ పది సంవత్సరాల నుండి ఈ వార్డులో రోడ్డు ఏర్పాటు చేయలేదు, తాగునీటి సమస్య తీర్చేందుకు వెలిగల్లు నుండి తీసుకువచ్చేందుకు కృషి చేసిన పైపులైన్ ఏర్పాటు చేయకపోవడం మీ దుర్మార్గపు పాలన అని రమేష్‌రెడ్డి ఎమ్మెల్యేపై విరుచుకుపడ్డారు. మా ప్రాధాన్యతలు మాకు ఉన్నాయి, నూటికి నూరు శాతం పింఛన్లు, రేసన్‌కార్డులు అందితాయని, పోయిన సారి 1900 పింఛన్లు ఇచ్చిన ఘనత, ఈసారి 2వేల పింఛన్లు ఇచ్చిన ఘనత మాదేనని రమేష్‌రెడ్డి తెలిపారు. అనంతరం టీడీపీ నాయకులు ప్రసాద్‌బాబు కలుగచేసుకొని 15 మంది వైసీపీ కౌన్సిలర్లు గెలిచిన వార్డులలో మాత్రమే పనులు జరుగుతున్నాయి కానీ తెలుగుదేశం పార్టీ గెలిచిన వార్డులలో అభివృద్ధి ఏమైనా జరిగిందా అని ఎమ్మెల్యేకు సూచించారు. ప్రతి వార్డులలో సమాన పని జరగాలి కానీ వైసీపీ గెలిచిన చోట్ల మాత్రమే అభివృద్ధి జరుగుతోందని ఈ విషయం అధికారులకు కూడా తెలియదా అని చెప్పారు. దీంతో ఎమ్మెల్యే చేసేదేమీ లేక వెనుదిరిగి వెళ్లిపోయారు. అంతకు ముందు శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ మునిసిపాలిటీలో రేషన్‌కార్డుల కొరకు దరఖాస్తులు చేసుకున్న వారికి స్పష్టత ఇవ్వాలి, ఏసీ రూంలో కూర్చొని టిక్కులు కొడితే వారికి సంక్షేమ ఫలాలు అందేలా చూడకూడదన్నారు, అర్హులైన వారికి అందజేయాలని అధికారులకు సూచిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ ఫలాలను ఒక్క పక్క వివరిస్తూ, తిరిగా స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు జన్మభూమి, వీటిని కూలంకుషంగా వివరిస్తూ పండుగ వాతావరణంలో జన్మభూమి ద్వారానే సాధ్యమని తెలిపారు.అవకాశవాద రాజకీయాలకు, వ్యక్తిగత ప్రయోజనాలకు, టీడీపీలో చోటు లేదన్నారు. రాయుడు కాలనీలో ఉండే ప్రజలలో చాలా మంది బాడుగకు ఉన్నారని, రాయుడుకాలనీలో ఇండ్లు గల వారికి టౌన్‌లో ఇండ్లు ఉన్నాయని, అంటే గతంలో ప్రభుత్వాలు పేదలను విస్మరించి ఒక్కొక్కరికి ఐదారు ఇండ్లు కట్టబెట్టి పేదలకు అన్యాయం చేసిందన్నారు. ముఖ్యంగా ఆరోగ్య పరిస్థితులను మెరుగు పరచుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంటేనే జ్వరాలకు దూరమన్నారు. చెత్త ఎత్తాలంటే యంత్రాలు లేవంటే, మూడు ట్రాక్టర్లను మంజూరు చేసి మునిసిపల్ కమిషనర్‌కు అందజేశామని, స్వచ్ఛభారత్ కింద ఒకే రోజు 600700 ట్రాక్టర్ల చెత్త బయటికి పంపడం జరిగిందన్నారు. వ్యాధులు వస్తాయని తమ సొంత నిధులతో ఫాగింగ్ చేశామని, రిమ్స్ ఆసుపత్రిలో దివ్యాంగులకు అధికారులు పలకడం లేదంటే తాము బస్సును ఏర్పాటు చేసి దివ్యాంగులను రిమ్స్‌కు పంపుతున్నామని, సేవాదృక్పతంతో ప్రజలకు సేవ చేయాల్సిన అవసరం, ప్రతి ఒక్కరూ చేయూతనిస్తే ఆదర్శ మునిసిపాలిటీగా మార్చవచ్చునని ఆయన సూచించారు. అనంతరం టీడీపీ నాయకులు ప్రసాద్‌బాబు సీఎంగా చంద్రబాబునాయుడు గద్దెనెక్కి మూడున్నర సంవత్సరాలైంది.ఏపీలో 4 లక్షల పింఛన్లు సీఎం అందజేయగా, రాయచోటి నియోజకవర్గానికి 2 వేల పింఛన్లు, వార్డుకు 16 పింఛన్లు వస్తాయని తెలిపారు. అధికారులు, నాయకులతో మాట్లాడి వికలాంగులకు, వితంతువులకు ఇస్తాం, వచ్చే జన్మభూమిలోపు అందరికీ పింఛన్లు అందించే ఏర్పాట్లు చేస్తామన్నారు. దరఖాస్తులు చేసుకున్న వారందరికీ సంక్రాంతి అయిన తరువాత రేషన్‌కార్డులు అందరికీ అందుతాయి, సీఎం రమేష్‌నాయుడు చొరవతో రూ.10 లక్షలు మరియు మునిసిపల్ గ్రాంటుతో కలిపి మొత్తం రూ.30లక్షలతో ప్రతి వార్డులో రోడ్డు పనులు, పైపులైన్ పనులు చేపడుతున్నామని వివరించారు. ప్రతి ఒక్కరి సంక్షేమం, మహిళలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు కాలువలు, రోడ్లు, నీటిసమస్య పూర్తి చేస్తామన్నారు. రెండు నెలల్లో పారిశుధ్యం మీద అధికారులు శ్రద్ధ తీసుకునేలా ప్రభుత్వం నుండి ఉత్తర్వులు కూడా వచ్చాయన్నారు. సమస్యలు పరిష్కరించేందుకు సీఎం చొరవతో జన్మభూమి ద్వారా అన్ని సమస్యలు పరిష్కరిస్తామని వివరించారు. , ప్రతి వీధిలో పైపులైన్ పనులు పూర్తి చేయడమే కాకుండా డ్రైనేజీ సమస్యలు కూడా పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో మునిసిపల్ ఛైర్‌పర్సన్ నసీబున్‌కానమ్, మునిసిపల్ కమిషనర్ ప్రసాద్‌రాజు, మునిసిపల్ వైస్‌ఛైర్మన్ ఇందాదుల్లా, కౌన్సిలర్లు ఆనందరెడ్డి, సహదేవ, రెడ్డమ్మ, రమాదేవి, రషీద్, జిల్లా టీడీపీ కార్యదర్శి జానం రవీంద్రయాదవ్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మనోహర్, నాయకులు మన్నేరు రామాంజనేయులు, సత్యారెడ్డి, శివ, శీనా, మహేష్, రియాజ్, పవన్, శీనా, నరసింహులు, వాటర్ కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

యజ్ఞంలా సాగుతున్న జన్మభూమి మా ఊరు

గాలివీడు, జనవరి 6, మనం న్యూస్:రాష్ట్ర వ్యాప్తంగా గత నాలు గు రోజులుగా జన్మభూమిమా ఊరు గ్రామసభలు పవిత్ర యజ్ఞంలో సాగుతు న్నాయని రాష్ట్ర జన్మభూమి పరిశీలకుడు వినయ్‌చంద్ పేర్కొ న్నారు. శనివారం బోరెడ్డిగారిపల్లెలో ఎంపీడీవో వెంకటసుబ్బయ్య ఆధ్వ ర్యంలో పందికుంటలో తహసీల్దార్ ఆధ్వర్యంలో భవానీ ఆధ్వర్యంలో జన్మభూమి గ్రామసభలు జరిగా యి. బోరెడ్డిగారిపల్లెలో జరిగిన గ్రామ సభకు హాజరైన రాష్ట్ర పరిశీలకులు మాట్లా డుతూ జన్మభూమి ద్వారానే ప్రజా సమస్యలు సత్వరం పరిష్కారమ వుతున్నాయని తెలిపారు. అనం తరం జడ్పీ సీఈవో రామచంద్రారెడ్డి మాట్లాడు తూ జన్మభూమి గ్రామ సభలను ప్రజా సమస్యల పరిష్కార వేదికలుగా రూపుది ద్దుకుం టున్నాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జన్మభూమి గ్రామసభలు ప్రయోగాత్మకంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి సురేంద్రారెడ్డి, ఎంఈవో పెంచలయ్య, ఏవో రామాంజనేయాచారి, ఏఈలు వీరరాఘవులు, ప్రతాప్‌రెడ్డి, శివకుమార్, నరేంద్రారెడ్డి, ఏపీఎం సుబ్రమణ్యం, ఏపీవో ఉమాదేవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పద్మావతి, శారదమ్మ, మండల టీడీపీ ఉపాధ్యక్షులు పార్థసారథిరెడ్డి, సర్పంచ్ అలీమాబాను, జన్మభూమి కమిటీ సభ్యులు మిట్టేనాయక్, అంజనమ్మ, రామాంజులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోటకట్లలో చలనచిత్ర చిత్రీకరణ

సంబేపల్లె, డిసెంబర్ 6, మనం న్యూస్:మండల పరిధిలోని మోటకట్ల సమీపంలోని చిత్తూరుకర్నూలు జాతీయ రహదారిపై శనివారం డైరెక్టర్ సతీష్ సారథ్యంలో నివాసి చలనచిత్ర చిత్రీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సినిమాలో శేఖర్‌వర్మ కథానాయకుడిగా నటిస్తున్నట్లు డైరెక్టర్ తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణపై ఓ సన్నివేశాన్ని చిత్రీకరించారు. సినిమా చిత్రీకరణ దృశ్యాలను చూడటానికి పెద్ద ఎత్తున ప్రజలు వచ్చారు కథానాయకుడు శేఖర్‌వర్మతో సెల్ఫీలు దిగారు. చిత్ర నిర్మాత కెఎన్ రావు, సంగీత దర్శకుడు చరణ్‌అర్జున్‌లు వ్యవహరిస్తున్నట్లు వారు తెలిపారు.

జన్మభూమితో నవ్యాంధ్ర సాధన

సంబేపల్లె, డిసెంబర్ 6, మనం న్యూస్:నవ్యాంధ్ర సాధనకు జన్మభూమిమా ఊరు ఎంతో దోహదపడుతుందని జిల్లా పంచాయతీ అధికారి ఖాదర్‌బాష పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల నందు సర్పంచ్ నాగేశ్వరనాయుడు ఆధ్వర్యంలో జన్మభూమిమా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి హాజరైన డీపీవో మాట్లాడుతూ ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించాలంటే జన్మభూమి గ్రామసభలతోనే సాధ్యమన్నారు. ఇందుకు సీఎం చంద్రబాబునాయుడు చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారిణి సావిత్రమ్మ, హౌసింగ్ ఈఈ వెంకటనారాయణ, జడ్పీటీసీ నరసారెడ్డి, తహసీల్దార్ చంద్రమ్మ, ఎంపీడీవో రమేష్‌బాబు, ఏవో రమేష్‌బాబురావు, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

రాయచోటి, జనవరి 6, మనం న్యూస్:విద్యార్థులు బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని రాయచోటి అర్బన్ సీఐ మహేశ్వరరెడ్డి ఆకాంక్షించారు. శనివారం స్థానిక మార్కెట్‌లోని ఉర్దూ ఉన్నత పాఠశాలకు డిజిటల్ తరగతులతో పాటు సౌండ్‌సిస్టమ్‌ను పోలీసులు బహూకరించారు. ఈ సందర్భంగా సీ ఐ మాట్లాడుతూ ప్రస్తుత కాలానుగుణంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా అవలంభించి బోధనలో మంచి మెలకువలను సాధించేందుకు తాము వీటిని అందజేసినట్లు తెలిపారు.

వీటి ద్వారా విద్యార్థులు మరింత సులభతర పద్ధతిలో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రమేష్‌బాబు, మైనుద్దీన్, ట్రాఫిక్ ఎస్ఐ మహమ్మద్‌రఫి, పాఠశాల ఉపాధ్యాయులు, 'విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా ముస్లిం విద్యార్థులకు కార్పొరేట్ విద్య

రాయచోటి, డిసెంబర్ 6, మనం న్యూస్:మార్కెట్ నందు గల బాలికల ఉర్దూ ఉన్నత పాఠశాల యందు శనివారం నాడు ఫౌండేషన్ ఫర్ ఎకనామిక్ అండ్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జూనియర్ కళాశాల హైదరాబాద్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్స్‌లెన్సులో ప్రవేశాల కోసం నోటిఫికేషన్ కాలమానిని మార్కెట్‌యార్డు ఛైర్మన్ గాజుల ఖాదర్‌బాష ఆవిష్కరించారు. ఉచితంగా ఇంటర్మీడియట్ స్థాయిలో కార్పొరేట్ విద్య హాస్టల్‌తో పాటు అందించడం అభినందించదగ్గ విషయమని ఖాదర్‌బాష పేర్కొన్నారు. ఆసక్తి గల వారు ముస్లిం మైనార్టీ బాలురు పదో తరగతి పాసైన వారు ఈ నెల 28వ తేదీలోపు మార్కెట్ ఉర్దూ స్కూల్ నందు ఉచిత విద్య కోసం జరిగే పరీక్షలకు ఆసక్తి గల వారు హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమం రాయచోటి ఫీడ్ ఇన్‌ఛార్జ్ మైనుద్దీన్ ఆధ్వర్యంలో ఈ పరీక్షలు నిర్వహించబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ స్కూల్ హెచ్ఎం శివారెడ్డి, ఉపాధ్యాయులు రహమాన్, మహబూబ్‌బాష, యువరాజ్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆటో ప్రమాదంలో వ్యక్తి మృతి

గాలివీడు, జనవరి 6, మనం న్యూస్:మండల పరిధిలోని నూలివీడు గ్రామానికి చెందిన వ్యక్తి ఆటో ప్రమాదంలో మృతిచెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. బంధువుల కథనం మేరకు నూలివీడుకస్పాకు చెందిన పఠాన్ పీరా కుమారుడు పఠాన్ హుస్సేన్‌ఖాన్(30) ఆటో ప్రమాదంలో మృతిచెందినట్లు తెలిపారు. కూలీ పనుల నిమిత్తం వాయల్పాడులో ఉంటూ రెండు రోజుల క్రితం నూలివీడుకు వచ్చి తన పెదనాన్న కుమారుడితో కలిసి ఆటోలో గాలివీడు వచ్చారన్నారు. అనంతరం తన సోదరుడి ఆటో ను తానే నడుపుకుంటూ ఒంటరిగా నూలివీడుకు వెళ్తుండగా మార్గమధ్యలో ప్యారంపల్లె వద్ద ఆటో ప్రమాదానికి గురై మృతిచెందినట్లుగా వారు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేయాల్సి ఉంది.

ఒత్తిడి లేని క్రీడలే ప్రధానం

గాలివీడు, జనవరి 6, మనం న్యూస్:ప్రతి విద్యార్థి ఎలాంటి ఒత్తిడి లేకుండా విద్యనభ్యసించాలంటే క్రీడలు ఎంతో ప్రధానమని స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రెడ్డన్న పేర్కొన్నారు. శనివారం జన్మభూమిమా ఊరు కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులకు క్రీడల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో మంచి క్రమశిక్షణ కలిగిన విద్యను అవలంభించాలంటే క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. అనంతరం వాలీబాల్, క్యారమ్స్ మొదలగు క్రీడా పోటీలు నిర్వహించి, విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకటేశునాయక్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులలో సమైక్యత కోసమే సమరూప దుస్తులు

గాలివీడు, జనవరి 6, మనం న్యూస్:గ్రామీణ ప్రాంత విద్యార్థులలో సంఘీభావం నెలకొల్పడానికి ప్రభుత్వం సమరూప దుస్తులు అందిస్తోందని ఎస్ఐ మంజునాథ్ పేర్కొన్నారు. శనివారం స్థానిక బాలికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు అనిత ఆధ్వర్యంలో సమరూప దుస్తులను బాలికలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ బాల్యంలో పేద, ధనవంతులు అనే బేధం లేకుండా విద్యాభ్యాసం చేయడానికి విద్యార్థినులకు సమరూప దుస్తులు అందజేయడం జరుగుతుందన్నారు. బాలికల విద్యోన్నతి కోసం ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టిందని వీటిని బాలికలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రెడ్డయ్య, పలువురు ఉపాధ్యాయినులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు టీడీపీ మండల అధ్యక్షుడి సవాల్

రాయచోటి, జనవరి 6, మనం న్యూస్:ఐదో విడత జన్మభూమికి విచ్చేసిన రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి టీడీపీ మండల శాఖ ఇన్‌ఛార్జ్ మురికినాటి వెంకటసుబ్బారెడ్డి సవాల్ విసిరారు. చెన్నముక్క పల్లెలో గత కొద్ది కాలంగా తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం ఎమ్మెల్యేకి తెలియదా అన్నారు. జన్మభూమి కార్యక్రమానికి వచ్చి కావాలనే రాద్ధాంతం చేస్తున్న ఎమ్మెల్యే చెన్నముక్కపల్లె సర్పంచ్ శ్రీనివాసరెడ్డి ప్రజలకు సమస్యల ఉన్న విషయం ఇంత కాలంగా మీకు తెలియదా అని ప్రశ్నించారు. ఒక్కొక్క ఇంటికి రూ.3 వేల పన్నులు వసూలు చేస్తున్నారని, ఆ నిధులు అన్నీ ఏమయ్యాయ్, ఎక్కడ ఖర్చు పెట్టారో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో ఉన్న సర్పంచ్ వేసి బోర్ల నుండి నీరు ఇస్తున్న విషయం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

యువకులు రక్తదానం చేయడంలో ముందుండాలి

హరూన్‌బజాజ్ అధినేత అహ్మద్‌బాష



కడప సిటీ, జనవరి 6 మనం న్యూస్ ః సమాజాభివృద్ధికి మూలకర్తలు యువకులేనని కారణంగా యువకులు నేటి సమాజంలోని సమస్యలు తెలుసుకొని పేదలకు సహాయ సహకారాలు అందించాలని ఇందులో బాగంగా అత్యంత ప్రధానమైన రక్తదాన కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టాలని హరూన్‌బజాజ్ అధినేత అహ్మద్ బాష అన్నారు. శనివారం హరూన్‌బజాజ్ షోరూంలోజరిగిన రక్తదాన శిబిరం ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సేవే గమ్యం అనే నినాదంతో హరూన్‌గ్రూప్స్ ముందుకు సాగుతుందన్నారు. అదేబాటలో ఎన్నో రక్తదాన శిబిరాలు చేపడుతున్న ఖూన్‌కారిస్టా బ్లడ్‌డోనార్స్ అభినందనీయులన్నారు. ఈ సందర్బంగా అహ్మద్‌బాష మాట్లాడుతూ రక్తదానం పట్ల ప్రజల్లో వున్న అపోహ తొలగించి ఎక్కువ మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు వీలుగా అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు చేయడం ఎంతైనా స్ఫూర్తిదాయకమన్నారు. రక్తదానంతో ప్రాణాలు ఎలా రక్షించవచ్చనే విషయాన్ని అందరికీ తెలియజేయడం పట్ల ప్రజల్లో చైతన్యం కలుగుతుందన్నారు. తమ సంస్థ ప్రజలకు ఉపయోగపడే ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఖూన్‌కారిస్టాబ్లడ్ డొనార్స్ అసోసియేషన్ చేస్తున్న రక్తదాన శిబిరాలు, అవగాహన కార్యక్రమాల్లో హరూన్‌బజాజ్ సంస్థ భాగస్వామ్యం కావడం సంతోషమన్నారు. తమ సంస్థ సభ్యులు ఆపదలో వున్న వారికి రక్తం ఉపయోగడం పడడం తమకు ఎంతో సంతృప్తి కలిగిస్తోందన్నారు. సంస్థలో పనిచేసే ప్రతి ఉద్యోగికి, కార్మికులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఇంట్లో ఒక యువకుడు రక్తదానం పట్ల అవగాహన పడితే ఎంతో మందిని అవగాహన పెంచవచ్చన్నారు. ఖూన్‌కారిస్టా అధ్యక్షుడు పి.మన్సూర్‌అలీఖాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ తారీఖ్, అలీ, సయ్యద్‌గౌస్, కోశాధికారి అబుబకర్, డైరెక్టర్ అంజద్‌అలీఖాన్, మస్తాన్, అల్తాప్, జిలాన్, రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంకు ఇన్‌చార్జి రమేష్‌బాబు, హరూన్‌బజాజ్ సంస్థ ప్రతినిధులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

మనిషి ఆరోగ్యానికి మించిన సంపద ఏదీ లేదు





కడప రిమ్స్, జనవరి 6 మనం న్యూస్ ఃమనిషికి సంబంధించి ఆరోగ్యానికి మించిన సంపద మరేదీ లేదని సెరాకేర్ బెంగుళూరు బాధ్యులు ఆసీఫ్, సభ్యులు అబ్దుల్ ముతాలిక్, నరసింహ, కార్పొరేటర్ ఎంఎల్ఎన్‌సురేష్‌బాబు, ప్రముఖ వైద్యులు గోపీనాథ్, మున్సిపల్ కార్పొరేషన్ సూపరింటెండెంట్ షకీల్ అహ్మద్, రామకృష్ణ తదితరులు పేర్కొన్నారు. శనివారం నగరంలోని 2వగాంధీ బొమ్మ సర్కిల్‌లోని హ్యాపీలైఫ్ కేర్ సెంటర్‌లో జడ్ స్టీమర్ (సర్వరోగనివారిణి) కార్యక్రమం జరిగింది. ఈ సందర్బంగా సమావేశానికి హాజరైన అతిథులు మాట్లాడుతూ మనిషికి ఆరోగ్యానికి మించిన సంపద లేదన్నారు.సెరాకేర్ సంస్థ ఉచిత థెరపీని నగర ప్రజలకు ఉచితంగా ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. చిన్నపిల్లల నుంచి వృద్దుల వరకు సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. అన్ని రకాల రోగాలకు ఉపయోగపడే సెరాకేర్ ఆక్యూప్రెజర్ వ్యాయామ థెరపీని పూర్తిగా ఉచితంగా నిర్వహించడం హర్షనీయమన్నారు. ప్రజలు ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సెరాకేర్ కడప హెడ్ ఆసీఫ్, ఇన్‌చార్జి ఇంద్రేష్, యోగా ఉపాధ్యాయురాలు పద్మ, సిబ్బంది రుచిత, స్వాతి, మాధవి, ముంతాజ్, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సుండుపల్లెలో అప్పన్నకుంట ఆక్రమణ

అప్పన్నకుంటకు ఇరువైపులా ఆక్రమణలు

సుండుపల్లె, జనవరి 6, మనం న్యూస్:అప్పన్న కుంటను ఆక్రమించి ఇండ్ల నిర్మాణం జోరుగా సాగుతోంది. మండల కేంద్రంలోని సుండుపల్లెలో ఉండే అప్పన్నకుంటను ఆక్రమించి కొంత మంది ఆక్రమణదారులు ఇండ్లు నిర్మిస్తున్నారు. కొన్ని వేల సంవత్సరాల నుండి సుండుపల్లె ప్రజలకు ఆసరాగా ఉన్న అప్పన్నకుంట రోజు రోజుకూ మాయమైపోతోంది. వివరాలలోకి వెళ్లితే.. కొత్త మసీదు సమీపంలో ఎంకెఆర్ జూనియర్ కళాశాల దగ్గర ఉండే అప్పన్నకుంట కొన్ని రోజుల క్రితం వేల ఎకరాల సాగు భూమికి ఆసరాగా ఉండేది. కొన్ని సంవత్సరాలుగా సరైన వర్షాలు లేకపోవడంతో అప్పన్నకుంటలోకి నీరు చేరలేదు. దానికి కారణం పై ప్రాంతాల్లో భూములు వంకలను, ఆక్రమించి ఇండ్లు నిర్మించుకోవడంతో పాటు వ్యవసాయ భూములుగా చేయడంతో కుంటలోకి నీరు చేరడం లేదు. అదే అదునుగా భావించిన కొంత మంది అప్పన్నకుంటలో గునాదులు తీసి యధేచ్ఛగా ఇండ్ల నిర్మాణం మొదలుపెట్టారు. స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా నామమాత్రపు దాడులు చేసి తరువాత అటువైపు కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు ఉన్నాయి. ప్రస్తుతం శనివారం ఇసుకను తోలి గునాదిని పూడ్చారు. ఆదివారం శరవేగంగా గోడల నిర్మాణానికి రంగం సిద్ధం చేశారు. ఆదివారం సెలవు దినం కావడంతో అధికారులు రారని యధేచ్ఛగా నిర్మాణం కొనసాగించవచ్చని ధైర్యంతో ఓ ఆక్రమణదారుడు సర్వం సిద్ధం చేశాడు. అయితే ఈ విషయంపై కొంత మంది రెవెన్యూ అధికారులకు సమాచారం అందించినట్లు తెలిసింది. అయినా అక్రమ కట్టడాలు ఆపకపోవడం వెనుక ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సుండుపల్లె తహసిల్దార్ వివరణ: రెండు రోజుల క్రితం సుండుపల్లె తహసిల్దార్ సుబ్రమణ్యంరెడ్డికి అక్రమ నిర్మాణాలపై వివరణ కోరగా అయితే అక్రమ నిర్మాణం జరిగినట్లు తన దృష్టికి రాలేదని ప్రభుత్వ స్థలంలో ఆక్రమణలు జరిపితే తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే శనివారం తహసిల్దార్ వివరణ కోసం ఫోన్ చేయగా అందుబాటులోకి రాలేదు.

ఎమ్మెల్యేకు టీడీపీ మండల అధ్యక్షుడి సవాల్

రాయచోటి, జనవరి 6, మనం న్యూస్:ఐదో విడత జన్మభూమికి విచ్చేసిన రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి టీడీపీ మండల శాఖ ఇన్‌ఛార్జ్ మురికినాటి వెంకటసుబ్బారెడ్డి సవాల్ విసిరారు. చెన్నముక్కపల్లెలో గత కొద్ది కాలంగా తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం ఎమ్మెల్యేకి తెలియదా అన్నారు. జన్మభూమి కార్యక్రమానికి వచ్చి కావాలనే రాద్ధాతం చేస్తున్న ఎమ్మెల్యే చెన్నముక్కపల్లె సర్పంచ్ శ్రీనివాసరెడ్డి ప్రజలకు సమస్యల ఉన్న విషయం ఇంత కాలంగా మీకు తెలియదా అని ప్రశ్నించారు. ఒక్కొక్క ఇంటికి రూ.3 వేల పన్నులు వసూలు చేస్తున్నారని, ఆ నిధులు అన్నీ ఏమయ్యాఓ, ఎక్కడ ఖర్చు పెట్టారో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో ఉన్న సర్పంచ్ వేసి బోర్ల నుండి నీరు ఇస్తున్న విషయం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. నియోజకవర్గ శాసనసభ్యుడిగా ప్రజలకు నీరు ఇవ్వాల్సిన బాధ్యత లేదా అన్నారు. చెన్నముక్కపల్లె అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత ఎమ్మెల్యేకు లేదన్నారు. కేవలం జన్మభూమి గ్రామ సభలలో ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారే తప్ప ఆయన స్థాయికి తగ్గట్లు నడుచుకోవాలని హితబోధ చేశారు. గ్రామ ప్రజల కోసం తాగునీటికి దీక్షలు చేయడానికి తాను సిద్ధమని సవాల్ విసిరారు.

టిటిడి ధార్మిక యజ్ఞంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

ఉగాది నాటికి పూర్తిస్థాయిలో టిటిడి హెచ్‌డిపిపి వెబ్ అప్లికేషన్....

తిరుపతి జెఈవో పోల భాస్కర్....

తిరుపతి, జనవరి6,మనంన్యూస్: ప్రపంచ ప్రఖ్యాత ధార్మిక సంస్థ అయిన టిటిడి నిర్వహిస్తున్న ధార్మిక యజ్ఞంలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ ద్వారా ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేయాలని టిటిడి తిరుపతి జెఈవో శ్రీ పోల భాస్కర్ ఉదాటెంచారు. తిరుపతిలోని శ్వేత భవనంలో శనివారం ఉదయం టిటిడి అన్ని ప్రాజెక్టుల అధికారులు, ఐటి అధికారులతో జెఈవో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జెఈవో మాట్లాడుతూ టిటిడి ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ ఆదేశాల మేరకు సనాతన ధర్మ ప్రచారంలో ఎక్కువ మందిని భాగస్వాములను చేయడానికి టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్ ద్వారా వెబ్ అప్లికేషన్ రూపొందిస్తున్నామని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో హెచ్‌డిపిపి తయారు చేస్తున్న ఈ వెబ్ అప్లికేషన్‌ను ఉగాది నాటికి పూర్తిస్థాయిలో భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

నూతనంగా రూపొందిస్తున్న ఈ వెబ్ అప్లికేషన్ ద్వారా 10 సంఎఎ పిల్లల నుండి వ ద్ధుల వరకు సభ్యులుగా చేరవచ్చని తెలియజేశారు. వివిధ ధార్మిక విభాగాలలో నిషా?తులైన వారిని ఎంపిక చేసి దేశ విదేశాలలో టిటిడి నిర్వహించే ధార్మిక కార్యక్రమాలలో వీరి సేవలను స్వచ్ఛంధంగా వినియోగించుకోనున్నట్లు తెలియజేశారు. ఇందులో స్తోత్ర పఠనం, భజనలు, ఉపన్యాసకులు, ఆలయ నిర్వహకులు, ధార్మిక స్వచ్ఛంధ సేవకుల సేవలను వినియోగించుకుంటామన్నారు.

హెచ్‌డిపిపిలో సభ్యత్వం ద్వారా టిటిడి హెచ్‌డిపిపి వెబ్‌సైట్‌లో ఉంచిన 100 పేజీలలోపు వివిధ ఆధ్యాత్మిక గ్రంథాలు, అన్నమయ్య సంకీర్తనలు, ఎస్వీ రికార్డింగ్ ప్రాజెక్టు రూపొందించే సిడిలలోని కీర్తనలను ఉచితంగా పొందవచ్చన్నారు. అంతేగాక పండుగలు, పర్వదినాలలో టిటిడి నిర్వహించే ధార్మిక కార్యక్రమాలలో వీరిని భాగస్వాములను చేయనున్నట్లు ఆయన వివరించారు. ఫిబ్రవరి 13వ తేదీ మహాశివరాత్రి పర్వదినానికి సభ్యుల నమోదు కార్యక్రమం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఐటి అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో టిటిడి ప్రాజెక్టల ప్రత్యేకాధికారి ముక్తేశ్వరరావు, హెచ్‌డిపిపి కార్యదర్శి క్రిష్ణారెడ్డి ఐటి విభాగాధిపతి శేషారెడ్డి, ప్రాజెక్ట్ అధికారి రమణప్రసాద్, టిసిఎస్ అధికారి సత్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

టిటిడిలో హైందవేతరులను తొలగించాలి

చంద్రగిరి, జనవరి 06, మనం న్యూస్ : తిరుపతి, తిరుమల దేవస్థానముల పరిధిలోని పరిపాలన వ్యవస్థలో హైందవేతరులను తొలగించాలని తిరుమల తిరుపతి పరిరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి పాదిరి ధనంజయరెడ్డి టిటిడి ఇఓ అనిల్‌కుమార్ సింఘాల్‌ను కోరారు. శనివారం ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. టిటిడి వాహనాలోనే చర్చలకు వెళుతున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని, ఇంకనూ నిబంధనలకు విరుద్ధంగా 44 మంది అన్యమతస్తులు వివిధ చోట్ల పనిచేస్తున్నారని, వారిని వెంటనే తొలగించాలని కోరినట్లు పాదిరి ధనంజయరెడ్డి తెలిపారు.

శ్రీవిద్యానికేతన్‌లో స్పోర్ట్సడే

చంద్రగిరి, జనవరి 06, మనం న్యూస్ : శ్రీవిద్యానికేతన్ విద్యాసంస్థల్లో శనివారం స్పోర్ట్స్ డే కార్యక్రమాన్ని ఛైర్మన్ డాక్టర్ మంచు మోహన్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టాస్క్‌ఫోర్స్ డిఐజి మాగంటి కాంతారావు హాజరై క్రీడాజ్యోతిని వెలిగించి, బెలూన్స్ ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ క్రమశిక్షణ గల విద్యాసంస్థలుగా శ్రీవిద్యానికేతన్ దేశ విదేశాలలో పేరు ప్రఖ్యాతులు సొంతం చేసుకుందన్నారు. క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక ధృఢత్వానికి దోహదపడతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ భగవానులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కడప

మైనార్టీ విద్యార్థులకు రూ.2.5లక్షల నుంచి 5లక్షల వరకు రుణం

కడప ఎడ్యుకేషన్, జనవరి 6 మనం న్యూస్ : న్యూఢిల్లీకి చెందిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2017–18 సంవత్సరానికి సంబంధించి మైనార్టీ విద్యార్థులకు రూ.2.5 నుంచి 5లక్షల వరకు రుణం ఇచ్చేందుకు నిర్ణయించింది. టెక్నికల్ ప్రొఫెషనల్ కోర్సులు, డిప్లొమా, డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేషన్ చదివే విద్యార్థులకు ఈ రుణ సౌకర్యం లభిస్తుంది. ఈ రుణాన్ని విద్య పూర్తయిన తరువాత లేదా ఉద్యోగం వచ్చిన ఆరు నెలల తరువాత విడతల వారీగా రుణాన్ని చెల్లించాల్సి వుంటుందన్నారు. కావున మైనార్టీ విద్యార్థులకు ఉన్నత విద్యనభ్యసించేందుకు మౌలానా ఆజాద్ ఫౌండేషన్ లోన్‌పథకాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాల్సిన అవసరం వుంది. ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఈ నెల 15లోపల పంపాల్సి వుంటుంది. పూర్తి వివరాలకు డబ్లుడబ్లుడబ్లుడాట్ ఎంఏఎంఎఫ్‌డీసీ డాట్ ఓఆర్‌జీ నుంచి విద్యార్థులు పొంది పూర్తి చేసి ఆన్‌లైన్ ద్వారా పంపించాల్సి వుంటుంది. ఈ సమాచారాన్ని మైనార్టీ సంక్షేమ ప్రతినిధి హబీబుల్లా, మహమ్మద్ అస్లాంఖాన్ తెలిపారు.

30,31వ తేదీల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను విజయవతం చేయండి

రాజంపేట, జనవరి 6 (మనం న్యూస్):ఈనెల 30,31 తేదీలలో ప్రొద్దుటూరులో జరిగే ఎస్ఎస్ఐ జిల్లా మహాసభలలో విద్యార్థులు భారత సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ మలిశెట్టి మహేష్ పేర్కొన్నారు. శనివారం ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ అధ్యయనం, పోరాటం అనే నినాదంతో స్వాతంత్ర్య ప్రాజామ్యా సోషలిజం అనే లక్ష్యాలతో 1970 డిసెంబర్ 30న ఎస్ఎఫ్ఐ ఏర్పిడిం దన్నారు. ఆనాటి నుండి నేటి వరకు విద్యార్థుల సమస్యలపై అనేక రాజీలేని సమరశీల పోరాటాలను నిర్వహిస్తూ మేధావుల, విద్యార్థుల, తల్లిదండ్రుల మన్ననలను పొందుతూ కోటి 50 లక్షలు సభ్యత్వంతో దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎదిగిందన్నారు. ఎస్ఎఫ్ఐ ఆశయాలకు అనుగుణంగ విద్య, వైద్య, ఉపాధి కోసం జిల్లాలో అనేక నిర్భందాలను ఎదుర్కొని విద్యార్థుల పక్షాన పోరాటలు చేస్తుందన్నారు.కార్యక్రమంలో సుదీప్,లీలాకృష్ణ,మనికంఠ,నవీన్,సాయి శివయ్యలు పాల్గొన్నారు.

నాణ్యమైన మాంసం ఉత్పత్తులను విక్రయించాలి

రైల్వేకోడూరు, జనవరి 6 (మనం న్యూస్) :పట్టణంలో నాణ్యమైన మాంసం ఉత్పత్తులను విక్రయించాలని రాష్ట్ర మాంస ఉత్పత్తుల అభివృద్ధి శాఖ ఛైర్మన్ చంద్రదండు ప్రకాష్‌నాయుడు అన్నారు. శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మాంసపు దుకాణ దారులతో సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ పశువైద్యాధికారితో కోళ్ళు,పొట్టేళ్ళు,మేకపోతులు పరిశీలించిన అనంతరం వాటిని విక్రయానికి సిద్ధం చేయాల్సి ఉంటుందని అన్నారు. నిబంధనలు అతిక్రమించి విక్రయాలను నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని నాసిరకమైన మాంసం ఉత్పత్తులను విక్రయించినట్టైతే కేసులు నమోదు చేస్తామని ఆయన అన్నారు. ప్రభుత్వం డ్వాక్రా మహిళలతో ఒక మహిళ నెలకు రూ.10 వేలు సంపాదన వచ్చే విధంగా, కూరగాయలు తయారీ, మాంసం సరఫరా చేసేందుకు అవకాశం కల్పిస్తుందని అన్నారు. మాంసం విక్రయదారులు కలిసికట్టుగా ఉండి ఒకే ధరతో విక్రయించాలని ప్రతి ఏడాది లైసెన్స్‌లు రెన్యూవల్ చేసుకోవాలని అన్నారు. పట్టణంలో రోడ్డు పాయింట్ వద్ద ఉన్న మాంసం దుకాణాల వద్ద దోమలు ఉన్నా యని అలా లేకుండ చూడాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తిప్పన కృష్ణయ్య,ఉప సర్పంచ్ హేమరాజ్,పశువైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్‌బాబు,పంచాయతీ ఇఒశివశంకర్‌రాజు,మాంసం వ్యాపారులు పాల్గొన్నారు.

ఫోర్జరీ పత్రాలు సమర్పించిన ఆరు కళాశాలలపై వైవీయూ కొరడా

కడప వైవీయూ, జనవరి 6 మనం న్యూస్ : వైవీయూలో అఫిలియేషన్ ప్రక్రియలో ఫోర్జరీ పత్రాలు సమర్పించిన 6 కళాశాలలపై వైవీయూ అధికారులు కొరడా ఝుళిపించారు. కడప శ్రీహరి కళాశాల, ప్రొద్దుటూరు వెంకటేశ్వర రాణి తిరుమల డిగ్రీ కళాశాల, రాయచోటి షిర్డిసాయి, వైవీనాగిరెడ్డి కళాశాలలకు ఒక్కో డిగ్రీ కళాశాలకు రూ.6 లక్షల ప్రకారం జరిమానాను యోగివేమన యూనివర్శిటీ వైస్‌చాన్సలర్ జరిమానా విధించారు.

వైవీయూలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల యువజనోత్సవాలు

యువజనోత్సవాల్లో పాల్గొని నైపుణ్యాన్ని కనబరచండి

వీసీ అత్తిపల్లి రామచంద్రారెడ్డి





కడప వైవీయూ, జనవరి 6 మనం న్యూస్ : వైవీయూనివర్శిటీలోని విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల యువజనోత్సవాల్లో పాల్గొని తమ ప్రతిభ కనబరచాలని పిలుపునిచ్చారు.శనివారం యోగివేమన విశ్వవిద్యాలయం పరిధిలోని అనుబంధ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల యువజనోత్సవాల్లో భాగంగా వివిధ పోటీలు నిర్వహించారు. శనివారం విశ్వవిద్యాలయం క్యాంపస్‌లోని కేంద్రీయ గ్రంథాలయ భవన సముదాయంలో విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించారు. ఈ సందర్బంగా వీసీ అత్తిపల్లి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుకే ప్రాముఖ్యత ఇవ్వకుండా ఇలాంటి యువజనోత్సవాల్లో పాల్గొనాలని సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రదర్శనలు ఇచ్చి తమలో నెలకొన్న సృజనాత్మకతలను కళల పట్ల వున్న ఆసక్తిని తెలియపరచాలని సూచించారు. పోటీల్లో భాగంగా






విద్యార్థులకు వక్తత్వం,చర్చా కార్యక్రమం, క్విజ్, దేశభక్తి గీతం, చిత్రలేఖనం, ముగ్గుల పోటీలు, ఏకపాత్రాభినయం, వాయిద్యం, శాస్త్రీయనృత్యం, అనుకరణ, బృందగానం, బృందనృత్యం వంటి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. పోటీలలో విజేతలైన వారు జనవరి 2018 చివరి వారంలో తిరుపతిలో జరిగే ఎన్ఎస్ఎస్ రాష్ట్రస్థాయి యువజనోత్సవాల్లో పాల్గొనే అవకాశం వుందని ఆచార్య రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. పోటీలను వైవీయూ అధ్యాపకులు డాక్టర్‌ఈశ్వర్‌రెడ్డి, విజయభారతి తదితరులు నిర్వహించారు. వైవీయూ వీసీ అత్తిపల్లి రామచంద్రారెడ్డి పోటీలు ప్రారంభించగా సమావేశానికి వైవీయూ కులసచివులు ఆచార్య చంద్రయ్య, ప్రధానాచార్యులు సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. పోటీలలో వైవీయూ పరిధిలోని అనుబంధ కళాశాలలో పనిచేస్తున్న 30 ఎన్ఎస్ఎస్‌యూనిట్ల విద్యార్థులు పాల్గొన్నట్లు ఆచార్య రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు.

వీరు..పారిశుధ్య కార్మికులు కాదు సుమా ! వైవీయూ విద్యార్థులు

రంపతాడు గ్రామంలో వైవీయూ ఎన్ఎస్ఎస్ విద్యార్థుల శ్రమదానం









కడప వైవీయూ, జనవరి 6 మనం న్యూస్ : ప్రభుత్వ జీతాలు తీసుకునే పారిశుధ్య కార్మికులతో సమానంగా వైవీయూ విద్యార్థులు ఎంతో చిత్తశుద్ధి, అంకితభావంతో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. శనివారం పెండ్లిమర్రి మండలం రంపతాడు గ్రామంలో వైవీయూ ఎన్ఎస్ఎస్ యూనిట్–1 వాలంటీర్ల ఆధ్వర్యంలో రెండోరోజు, మూడోరోజు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. రెండోరోజు విద్యార్థులు దళితవాడను సందర్శించి ఆరోగ్యం, టీకాకరణ విషయాలపైఅవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. అక్కడ పలు పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టి పిచ్చిమొక్కలు, కంపచెట్లను తొలగించి స్వచ్చత కార్యక్రమాలు చేపట్టారు. శనివారం రంపతాడు గ్రామంలోని తాగునీటి ట్యాంకు వద్ద పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. తాగునీటి ట్యాంకు వద్ద కాలువలు సక్రమంగా లేకపోవడంతో విద్యార్థులు ఎంతో దుర్గంధాన్ని, దుర్గందపూరిత వాసనను లెక్కచేయకుండా నీటి వద్ద నిల్వ వున్న మురికినీటిని తొలగించారు. నీరు సక్రమంగా వెళ్లేందుకు తాత్కాలిక కాలువను ఏర్పాటు చేశారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ట్యాంకు వద్ద ఎంతోకాలంగా నిలిచి మురికిగా మారిన నీటిని తవ్వి స్వతహాగా మోసుకెళ్లి గ్రామానికి దూరంగా వేసి ఆ ప్రాంత ప్రజలకు అసౌకర్యం కలుగకుండా చేయడంలో ఎంతో చిత్తశుద్ధి అంకితభావం, కార్యక్రమం పట్ల శ్రద్ధ కనబరచి మమ అనిపించకుండా తాము చేపట్టిన కార్యక్రమం వల్ల గ్రామ ప్రజలు బాగుపడాలనే ఉద్దేశ్యంతో వైవీయూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మురికినీటి కాలువతో పాటు ట్యాంకు వద్ద నెలకొన్న అపరిశుభ్రతను, నీరు సక్రమంగా వెళ్లేందుకు కాలువను ఏర్పాటు చేయడం ఆ గ్రామ ప్రజలను ఎంతో ఆశ్చర్యచకితులను చేయడమే కాకుండా ఆ ప్రాంత ప్రజలు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమాలను వైవీయూలోని కామర్స్ విభాగ సహాయాచార్యులు ఎన్ఎస్ఎస్‌యూనిట్–1 ప్రోగ్రామ్ ఆఫీసర్ విజయభారతి పర్యవేక్షించారు. సుమారు 50 మంది విద్యార్థులు ప్రత్యేక క్యాంపు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అమలులో టీడీపీ ముందంజ

- మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి రాజారెడ్డి



నాయుడుపేట రూరల్, మనం న్యూస్, జనవరి 06: ప్రభుత్వం ప్రజల కొరకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు చేయడంలో తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం ముందంజలో వుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి రాజారెడ్డి అన్నారు. శనివారం నాయుడుపేట మండలం మర్లపల్లి గ్రామంలో జరిగిన 5వ విడత జన్మభూమి-మావూరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు నాలుగేళ్లు పూర్తయిందని అన్నారు. ఈ నాలుగేళ్లలో ప్రజా సంక్షేమం కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రజల కొరకు ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరే విధంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు శక్తివంచన లేకుండా పనిచేయాలని సూచించారు. ఇప్పటివరకు నాలుగు విడతలు జన్మభూమి కార్యక్రమాలు జరిగాయని, ఈ కార్యక్రమాల్లో అనేక మందికి నూతన రేషన్ కార్డులు వృద్దాప్య, వితంతు పెన్షన్లు పంపిణీ చేశారన్నారు. గ్రామాల్లో ప్రజలు అంటురోగాల బారిన పడకుండా ఒక మహాయజ్ఞం లాగా ముఖ్యమంత్రి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ కార్యక్రమం చేపట్టారన్నారు. దీని ద్వారా ఆరుబయట మల విసర్జనకు స్వస్తి పలికి వ్యక్తిగత మరుగుదొడ్లకు ప్రజలు అలవాటు పడేవిధంగా అధికారులచే అనేక వినూత్న కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. గ్రామస్థాయిలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలకు ఆయా కార్పొరేషన్ల ద్వారా రాయితీ రుణాలు సకాలంలో అందించిన ఘనత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వందేనని ఆయన అన్నారు. ఎస్సీల అభివృద్ధి కొరకు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం రూ.20 లక్షలతో ఇన్నోవా కార్లు కార్పొరేషన్ ద్వారా అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదేనని అన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో వుంచుకుని తెలుగుదేశం పార్టీ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. జన్మభూమి-మావూరు కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా జయప్రదంగా జరుగుతున్నాయని, ఈ కార్యక్రమాలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. అనంతరం గ్రామ ప్రజలకు చంద్రన్న సంక్రాంతి కానుకలు, పెన్షన్లు, నూతన రేషన్ కార్డులు, చంద్రన్న బీమాలు అందించారు. ప్రజలను చైతన్య పరచే దిశగా వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలను అధికారులు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శివయ్య, ఎంఇఓ శ్రీనివాసులు, వ్యవసాయ శాఖాధికారిణి కవిత, ఎపిఎం కృష్ణ, పంచాయతీ కార్యదర్శి సుందర రామయ్య, గ్రామ రెవెన్యూ అధికారి మునుస్వామి, గ్రామ రెవెన్యూ సహాయకురాలు శ్యామలమ్మ, సర్పంచ్ దుప్పల విజయమ్మ, నాయకులు చంద్ర, వివిధ శాఖలకు చెందిన అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

జువ్వలపాళెంలో

నాయుడుపేట మండలం జువ్వలపాళెం గ్రామంలో జన్మభూమి - మావూరు 5వ విడత కార్యక్రమం శనివారం తహసీల్దార్ మైత్రేయ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను నాయకులు, అధికారులు ప్రజలకు వివరించారు. అనంతరం ప్రజా సమస్యలపై పలు రకాల వినతి పత్రాలను అధికారులు స్వీకరించారు. గర్భవతులకు శ్రీమంతాలు నిర్వహించారు. మహిళలకు రంగవల్లుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పలు శాఖలకు చెందిన అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పన్నులు చెల్లించని దుకాణాలకు తాళాలు

నాయుడుపేట, మనం న్యూస్, జనవరి 06: నాయుడుపేట నగర పంచాయతీ పరిధిలో వున్న పంచాయతీ దుకాణాల్లో వేలంపాటలు పాడి పన్నులు చెల్లించని దుకాణాలకు శనివారం నగర పంచాయతీ అధికారులు తాళాలు వేశారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ రెవెన్యూ ఇన్స్పెక్టర్ సయ్యద్ ఖాసిం మాట్లాడుతూ నగర పంచాయతీ పరిధిలో దాదాపు దుకాణాల అద్దె రూ.45 లక్షల వరకు బకాయిలువున్నట్లు తెలిపారు. అనేక మార్లు దుకాణాదారులకు నోటీసులు ఇచ్చి పన్నులు చెల్లించాలని హెచ్చరించినా, వారి తీరు మార్చుకోకపోవడంతో శనివారం దుకాణాలకు తాళాలు వేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన తెలిపారు. దుకాణాలకు తాళాలు వేయడంతో స్పందించిన దుకాణాదారులు పన్నులు చెల్లించేందుకు



కార్యాలయాలకు చేరుకున్నారు. దీని ద్వారా దాదాపు రూ.2 లక్షలు పన్నులు వసూలైనట్లు ఆర్ఐ తెలిపారు. ఈ దాడుల్లో బిల్ కలెక్టర్లు రమేష్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించండి - ఆర్ఐ ఖాసిం

నాయుడుపేట నగర పంచాయతీ పరిధిలో అనేక రకాల పన్నులు ప్రజలు చెల్లించి నగర పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని రెవెన్యూ ఇన్స్పెక్టర్ సయ్యద్ ఖాసిం కోరారు. బకాయిలు పేరుకుపోవడంతో పంచాయతీ అభివృద్ధి కుంటుపడుతుందని తెలిపారు. అనేకమార్లు పెండింగ్‌లో వున్న బకాయిదారులకు నోటీసులు ఇచ్చామని, త్వరగా పన్నులు చెల్లించాలని తెలిపారు. పన్నులు చెల్లించనివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఇకనైనా నగర పంచాయతీ ప్రజలు పలు రకాల పన్నులలో బకాయిలు వున్నవారు వెంటనే చెల్లించాలని ఆయన సూచించారు.

మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయం

- ఛైర్‌పర్సన్ మైలారి శోభారాణి



నాయుడుపేట రూరల్, మనం న్యూస్, జనవరి 06: మహిళలు అన్ని రంగాలతోపాటు ఆర్థికంగా అభివృద్ధి చెందడమే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ ధ్యేయం అని నాయుడుపేట నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ మైలారి శోభారాణి అన్నారు. శనివారం పట్టణంలో జరిగిన 5వ విడత జన్మభూమి-మావూరు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు పోటీ ప్రపంచంలో అన్ని రంగాలలో ముందుండాలని సూచించారు. మహిళలను అభివృద్ధి పరచడంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవ తీసుకుంటున్నారని అన్నారు. అందులో భాగమే మహిళలకు వడ్డీ లేని రాయితీ రుణాలు ప్రకటించారని తెలిపారు. ప్రతిఒక్క పొదుపు మహిళకు పసుపు-కుంకుమ పేరుతో వారి వారి బ్యాంకు ఖాతాలో ప్రభుత్వం నగదు జమ చేయడం జరిగిందన్నారు. పట్టణ ప్రాంతాల్లో మెప్మా ఆధ్వర్యంలో అనేక రకాల రాయితీ రుణాలను ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. పురుషులతోపాటు మహిళలు సమానంగా ఎదగాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి పని చేస్తున్నారని తెలిపారు. నగర పంచాయతీ పరిధిలో ఇల్లు లేని ప్రతి పేదవానికి శాశ్వత గృహాలను త్వరలో నిర్మించి అందజేస్తామని తెలిపారు. పట్టణం నెల్లూరు జిల్లాలోనే అభివృద్ధి పథంలో నడుస్తుందని పేర్కొన్నారు. అందుకు నిదర్శనమే నాయుడుపేట పట్టణంలో ప్రతి కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. దశల వారీగా నగర పంచాయతీ విస్తరణ జరుగుతుందని, ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ పాలక వర్గంలోని ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం ఏర్పాటు చేస్తామని తెలిపారు. పట్టణ పరిధిలో రేషన్ కార్డులు, పెన్షన్లు రానివారు జన్మభూమి-మా వూరు కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇంకనూ గృహాలు లేనివారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అనంతరం ప్రజలకు చంద్రన్న సంక్రాంతి కానుకలు పొదుపు మహిళలకు రాయితీ రుణాలు, వృద్దులకు పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, టీడీపీ నాయకులు నగరం శివకుమార్, మైలారి రాజశేఖర్, నగర పంచాయతీ ఇన్‌చార్జ్ కమిషనర్ ఉమా మహేశ్వరరావు, ఆర్ఐ శిరీష, పలు శాఖల అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

నెల్లూరు

శరవేగంగా పిఎసిఎస్ భవన నిర్మాణాలు



ఓజిలి, మనం న్యూస్, జనవరి 06: ఓజిలి మండలం కురుగొండ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవన నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయి. కురుగొండ సింగిల్ విండో అధ్యక్షుడు ఉచ్చూరు వెంకటసుబ్బారెడ్డి రైతుల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని కేంద్ర సహకార పరపతి సంఘం రూ. 25 లక్షల నిధులతో కురుగొండలో భవన నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ నెలాఖరు లోగా నెల్లూరు జిల్లా సెంట్రల్ బ్యాంకు అధ్యక్షుడు మెటుకూరు ధనుంజయరెడ్డిచేత ప్రాంభోత్సవం చేయించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. గతంలో వున్న పాత భవనాలు శిథిలావస్థకు చేరడంతో ఇక్కడి సిబ్బంది, అధికారులు, ప్రజా ప్రతినిధులు తమ విధులను నిర్వహించేందుకు ఇబ్బంది పడేవారు. అలాగే సొసైటీకి వచ్చే ఎరువులు, విత్తనాలు నిల్వ చేసుకునేందుకు వసతి లేకుండా వుండేది.నూతన భవనాలు సిద్ధం కానుండడంతో కష్టాలు తీరనున్నాయి. నూతన భవన నిర్మాణానికి కృషి చేసిన అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఈ ప్రాంత రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

ఉచ్చూరులో పారిశుద్ధ్య లోపం.. భయం భయంగా ప్రజలు

దొరవారిసత్రం, మనం న్యూస్, జనవరి 06:మండలంలోని ఉచ్చూరు గ్రామంలో పారిశుద్ధ్య లోపంతో ఆ గ్రామస్తులు విష జ్వరాలు వస్తాయేమోనని భయాందోళనలకు గురవుతున్నారు. 400 కుటుంబాలు ఈ గ్రామంలో వున్నాయి. ప్రతి వీధిలో హ్యాండ్ బోరు వున్నది. ఆ బోర్లు చుట్టూ నీరు నిల్వ వుండి దుర్భరంగా మారింది. దీంతో దోమలు విపరీతంగా పెరిగిపోయాయి. ఇప్పటికే కల్లూరు, మినమనమూడి గ్రామాల్లో విషజ్వరాలు ప్రబలడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో తమ పరిస్థితి ఏమిటో అని ఉచ్చూరు గ్రామస్తులు మనం న్యూస్‌కు తెలుపుకున్నారు. ఇక్కడ ఏ వీధిలో చూసినా చెత్తా చెదారంతో నిండిపోయివుంది. వీధి కుళాయిలు కూడా దుర్భరంగా వున్నాయి. ఇంతవరకు వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లిన దాఖలాలు లేవని గ్రామస్తుల వాపోతున్నారు. సంబంధిత ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఉచ్చూరు గ్రామస్తులు కోరుతున్నారు.

కోరిన వరాలిచ్చే భోళాశంకరుడు

- శిథిలావస్థలో శివాలయం

దొరవారిసత్రం, మనం న్యూస్, జనవరి 06: సంతానం లేని వారికి సంతానం కలుగుతుందని, కోరిన వరాలిచ్చే భోళాశంకరుడని, అందుకే ఇక్కడి మహిళలు పరమ శివుని పూజిస్తుంటారని ఉచ్చూరు గ్రామ పెద్దలు చెబుతుంటారు. మండలంలోని ఉచ్చూరు చెరువు వద్ద పురాతన శివాలయం వుంది. ఈ ఆలయం శిథిలావస్థలో వుండి ఏ క్షణంలో కూలిపోతుందోనని భక్తులు భయపడుతుంటారు. ఆలయంలోని శివుడు తమ కోర్కెలను తీరుస్తున్నారని పూజించే భక్తులు చెబుతున్నారు. సంతానం లేని దంపతులు ఆలయంలోని శివుడిని పూజిస్తే సంతానం కలుగుతుందని గ్రామస్తులు చెబుతున్నారు.

శివాలయం దుస్థితి

ఈ శివాలయం ఉచ్చూరులో కొన్ని శతాబ్దాల క్రితం చోళరాజులు నిర్మించారని గ్రామ పెద్దలు చెబుతున్నారు. ఆలయ పునరుద్ధరణకు ఎవరూ ముందుకు రావడం లేదు. ఈ ఆలయానికి పొలాలు వున్నా ఎవరూ ముందుకు రాకపోవడం శోచనీయం. ఆలయ పునరుద్ధరణకు ఎండోమెంటు శాఖ వారు తగు శ్రద్ధ తీసుకోవాలని ఉచ్చూరు గ్రామస్తులు కోరుతున్నారు.

ఆదివారం కూడా నగరపాలక సంస్థ ప్రత్యేక కౌంటర్లు

తిరుపతి కార్పొరేషన్, జనవరి 06, మనం న్యూస్: ఐఎస్‌హెచ్‌డిపి పథకం కింద దామినేడు వద్ద నిర్మించిన గృహ నిర్మాణాలు మరో వారం రోజుల్లో లబ్ధిదారుల సొంతం కానున్నాయి. సంక్రాంతి పండుగ నాటికి లబ్ధిదారులకు గృహ ప్రవేశములు జరిగేలా కమీషనర్ హరికిరణ్ చర్యలు తీసుకుంటామన్నారు. లబ్ధిదారుని వాటా సొమ్ము రూ. 40000 చెల్లించడానికి ఈనెల 8వ తేదీ ఆఖరుతేదీగా చెప్పారు. 10వ తారీఖున మునిసిపల్ ఆఫీసులో ఏర్పాటు చేయబోయే సమావేశంలో ఫ్లాట్ నెంబరును కేటాయించనున్నారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ ఆఫీసులో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు.

నెల్లూరు

నెర్నూరు, ఎనమదలలో జన్మభూమి- మావూరు

చేజర్ల, మనం న్యూస్, జనవరి 06ః చేజర్ల రూరల్ మండలం నెర్నూరు పంచాయతీ, ఎనమదల పంచాయతీలలో శనివారం జన్మ భూమి- మావూరు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెర్నూరు పంచా యతీలో సర్పంచ్ పెంచలమ్మ అధ్యక్షత వహించగా, తహసిల్దార్ ఎస్.ఎం.హమీద్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలనుద్దేశించి సూచించిన అంశాలను గురించి తహసిల్దార్ ప్రజలకు చదివి వినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తున్నదని, దానిని సద్విని యోగం చేసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా వుందన్నారు. ఈ కార్య క్రమంలో కొత్తగా 52 రేషన్ కార్డులను లబ్దిదారులకు అందజేశారు. రైతులకు రుణమాఫీ పత్రాలను అందజేశారు. రూ.55 వేలు లోపు రుణాలు వున్నవారికి వన్‌టైం సెటిల్‌మెంట్ కింద రుణమాఫీ పత్రాలను అందజేశారు. నెర్నూరు పంచాయతీ రైతులకు ఒక కోటి రెండు లక్షల 83 వేల రుణమాఫీ ఇచ్చామని తెలిపారు. ట్రాక్టర్‌కు సంబంధించిన రోటివేటర్ ఒకటి, పట్టలు-12, స్ప్రేయర్‌లు -6 రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర ప్రమీలా రాజకుమారి, విద్యుత్ ఎఇ ప్రభాకర్, ఎంఇఒ కళాధర్, ఎన్‌ఆర్‌ఇజిఎస్‌టి ఎపిఒ, వెటర్నరీ డాక్టర్ కృష్ణమోహన్, వ్యవసాయ విస్తరణ అధికారి నాగరాజు, హార్టీ కల్చర్ అధికారి సంధ్య, విఆర్ఓ భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

స్విమ్స్ ఆధ్వర్యంలో నిరంతర వైద్య విద్యా కార్యక్రమం

తిరుపతి టౌన్, జనవరి 06, మనం న్యూస్ః శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ పాథాలజీ మరియు ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగాల సం యుక్త ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం 2.00గంటలకు స్విమ్స్ మి ని ఆడిటోరియం నందు నిరంతర వైద్య విద్యా కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించినట్లు స్విమ్స్ డైరెక్టర్ మరియు వైస్‌చాన్స్‌లర్ డా టి.ఎస్.రవికుమార్‌గారు తెలియచేశారు. ఈ.సి.యం.ఇ. కార్యక్రమం నందు డా ఇ.దివ్య, సీనియర్ రెసిడెంట్, పాథాలజి విభాగం గారు స్లైడ్ సెమినార్ ఇన్ హెమటాలజి అనే అంశంపై ప్రసంగిస్తూ ల్యూకే మియా వ్యాధి లక్షణములు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, వ్యాధి తీవ్రత స్థాయిల గురించి మాట్లాడుతూ, ఎముకలలోని మజ్జ పరీక్షల గురించి విశదంగా వివరించారు. అంతేకాకుండా, డా॥జి.చంద్రశేఖర్, అసిస్టెంట్ ప్రొఫెసర్‌గారు ''సర్టిఫికేషన్ ఆఫ్ ఉూండ్స్'' అనే అంశంపై ప్రసంగిస్తూ ప్రమాదవశాత్తు మరణించిన మెడికో లీగల్ కేసులకు సంబంధించిన శరీర గాయాలను మదింపు చేయడం, దాని తీవ్రతను గుర్తించడం మరియు అందుకు అవసరమయ్యే అధికారిక ధృవ పత్రాలను తయా రు చేయడం మరియు ప్రమాద గాయాలకు ఉపయోగించిన ఆయుధా లను గుర్తించడం మొదలగువాటి గురించి విశదంగా పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమానికి పేథాలజీ విభాగా ధిపతి డా॥అరుణ్‌ప్రయాగ , ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగాధిపతి డా॥భా స్కర్ రెడ్డి మరియు స్విమ్స్ డాక్టర్లు, పి.జి.వైద్య విద్యార్థులు, ఉద్యో గులు, తదితరులు పాల్గొని, వైద్య విద్యనభ్యసించే డాక్టర్లకు, విద్యార్థు లకు ఈ యొక్క వైద్య విజ్ఞానం ఎంతో ఉపయోగపడగలదని, ఆశా భావం వ్యక్తం చేశారు.

విజయవంతంగా విజలాపురం జన్మభూమి కార్యక్రమం

రామకుప్పం, జనవరి 06, మనం న్యూస్ః రామకుప్పం మండలం విజలాపురం గ్రామ పంచాయతి లో శనివారం జన్మభూమి కార్య క్రమం విజయవంతంగా జరిగిందని పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ మురళి క్రిష్టారెడ్డి, ఎంపిపి హేమలతా ఆంజనేయరెడ్డి, జడ్‌పిటిసి మునస్వామి, ఎంపిఎ మనోహర్, రెస్కో చై ర్మన్ మునిరత్నం జిల్లా మార్క్ ఫెడ్ వైస్ ఛైర్మన్ వరలక్ష్మి శ్రీనివాసులు రెడ్డి , మండల నోడల్ అధికారి సుబ్రమణ్యం, తహసిల్దార్ ఖాదర్ షరీఫ ఎంపిడిఓ శివప్రసాద్, వెలుగు ఎపిఎం శ్రీనివాసమూర్తి వ్యవసా యాధికారి షణ్ముగం, యస్.ఐ. సురేష్, రమణ, ఛైర్మన్ పి.వి.సీతాపతి అధ్యక్షతన జరిగింది. ప్రతి కుటుంబంలో మరుగుదొడ్లు నిర్మించుకుని వాడుకోవాలన్నారు. గ్రామానికి సిమెంట్ రోడ్లు వేయడం జరిగింద న్నారు. అర్హులైన వారికి పించన్లు, బియ్యం కార్డు, యస్సీ, ఎస్టీలకు సబ్సిడీ రుణాలు, మంజూరైందన్నారు. ఈ పథకాలన్నీ సిఎం చంద్ర బాబు నాయుడు ప్రవేశెపెట్టారన్నారు. అనంతరం వెలుగు మహిళలు ద్వారా గర్భిణీ స్త్రీలకు, శ్రీమంతం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్ర మానికి రెస్కో డైరెక్టర్ పత్రనారాయణ, ఖుద్దూస్ ఎంపిటిసిలు అరుణా రవి, వేణుగోపాల్‌గౌడ్, నాగభూషణం, మరియు అన్ని శాఖల అధికా రులు, నేతలు తదితరులు పాల్గొన్నారు.

పందుల దాడిలో చిన్నారికి గాయాలు

నాయుడుపేట, మనం న్యూస్, జనవరి 06ః నాయుడుపేట పట్టణంలో ఎఎల్‌సిఎం క్రీడా ప్రాంగ ణంలో పెంచలయ్య అనే చిన్నారిపై శనివారం పందులు దాడి చేశాయి. ఈ దాడిలో పెంచలయ్య కు గాయాలయ్యాయి. గాయపడ్డ పెంచలయ్యను ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ విషయమై నగర పంచాయతీ ఇన్‌చార్జ్ కమిషనర్ ఉమా మహేశ్వరరావు సంఘటనా స్థలా నికి చేరుకుని పందులు దాడి చేసిన విషయంపై క్షతగాత్రులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో ప్రజల కంటే పందులు విపరీతంగా పెరిగిపోవడంతో ఇలాంటి విపత్కర సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని ప్రజలు మండిపడుతు న్నారు. గాయపడిన చిన్నారికి ప్రాణాపాయ స్థితి ఏదైనా జరిగి వుంటే ఎవరు బాధ్యత వహి స్తారని అధికారులను నిలదీశారు. పందుల నియంత్రణలో అధికారులు ఎందుకు చొరవ చూపడ లేదని ప్రజ లు ప్రశ్నిస్తున్నారు. ఓ వైపు ప్రజలు అంటురోగాల బారిన పడుతున్నా, పారిశుధ్యం అధ్వాన్నంగా వున్నా, అధికారులు ఎందుకుచొ రవ చూపడం



లేదని నిలదీస్తున్నారు. అనేక పర్యాయాలు పందుల వల న జరిగే ప్రమాదాలపై నగర పంచాయతీ అధికారు లకు ఫిర్యాదులు చేసినా పట్టించ కోక పోవడంపై పలు విమర్శ లు వినిపిస్తున్నాయి. క్షేత్ర స్థా యిలో నగర పంచాయతీ సిబ్బం ది పందుల యజమానులతో కుమ్మ క్కై పందుల పెరుగుదలకు పరోక్షంగా సహకరిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వున్నా యి. నగర పంచాయతీ పరిధిలో ఎక్కడ పడిత అక్కడ పందులు కనిపించడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వేల రూపాయలు వివిధ రూపాల్లో పన్నుల పేరుతో నగర పంచాయ తీ అధికారులు నగదు వసూలు చేసే పనిలో పడుతున్నారే తప్ప, ప్రజారో గ్యాలపై దృష్టి సారించ డంలో విఫల మవుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పందులన పారద్రో లాలని ఎవరైనా అధికారు లపై ఒత్తిడి తెస్తే, పందుల యజమానులతో అధికార పార్టీ నేతలు కొంతమంది లాలూచీ పడి అధికారులను ఒత్తిడికి గురి చేస్తు న్నారు. ఇలా వుండగా, పందులను ఎలా నివారించగలరు... ప్రజా రో గ్యాలను ఎలా కాపాడగలరని పాలక వర్గాన్ని, అధికా రులను ప్రజలు ప్రశ్నిస్తు న్నారు. వ్యక్తుల స్వలా భాలు మాని వ్యవస్థ అభివృద్ధికి ఇటు పాలకవర్గం, అటు అధికారులు పని చేయాలని ప్రజలు కోరుతున్నారు.

బలిజ (కాపు), బిసిలు ఎటువైపు..?

- బలిజలు టీడీపీకి ఓటేస్తారా..?
- బిసిలలో టీడీపీపై వ్యతిరేకత..?

నెల్లూరు బ్యూరో, మనం న్యూస్, జనవరి 06ః బలిజ కులాలకు అన్నీ చేస్తామంటూ గత ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ఆశలు రేకెత్తిం చారు. ఆయన ముఖ్యమంత్రి అయిన తర్వాత ఏవైతే హామీలు ఇచ్చారో, వాటిని నెరవేర్చేందుకు పడరాని పాట్లే పడుతున్నారు. ఎందుకంటే కాపులను (బలిజ) బిసిల్లో చేర్చాలంటే అంత సాధారణ విషయం కాదు. 50 శాతం కన్నా రిజర్వేషన్ మించరాదంటూ ఇప్పటికే న్యాయసా నాలు వెల్లడించాయి. ఒకప్పుడు బలిజలు, కాపులు బిసిలో వున్న మాట వాస్తవమే. ఆ తర్వాత ఓసిలోకి కాంగ్రెస్ ముఖ్యమంత్రులు చేర్చడం జరిగింది. జరిగి కూడా 30 ఏళ్ల పైన గడచిపో తుంది. కాపులు, బలిజలు రాష్ట్ర విభజన తర్వాత రాజకీయ పార్టీలకు ప్రాధాన్యత పెరిగాయి. ఎందుకంటే వీరి శాతం రాష్ట్రంలో 20కి పైగా వుండడంతో ముఖ్యమంత్రి ఎవరనేది ఈ కులస్తులే నిర్ణయిస్తారు. దీంతో అన్ని రాజకీయ పార్టీలు కాపులు, బలిజల వంక చూస్తూనే వున్నాయి. సిఎం చంద్రబాబునాయుడు ఏకంగా ఈ కులస్తులకు రాష్ట్రంలో 5 మంత్రి పదవులు కట్టబె ట్టినప్పటికీ వీరు పవర్‌లోని మంత్రులుగా మిగిలిపోయా రంటూ ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. నెల్లూరు జిల్లాలో మంత్రి నారాయణ కాపు, బలిజ కులస్తులు నిర్వహించే ఏ ఒక్క సభలకు కాని, సమావేశాలకు కాని హాజరు కావడం లేదని ఆయా కులస్తులు ఆవేదన వెళ్లగక్కుతున్నారు.

ఇక తెలుగుదేశం పార్టీ వలన బలిజ, కాపులకు ఒరిగిందేమీ లేదంటూ కూడా ఆయా కులస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చంద్ర బాబునాయుడు అధికారంలో వున్నాడని ఆ కులస్తులు నోరు విప్పడం లేదు. ఎందుకంటే ఇంకనూ తమ కులస్తులను బిసిల్లో చేర్చేందుకు చంద్రబాబు ప్రయత్నం చేస్తాడా.. అని ఎదురు తెన్నులు చూస్తున్నారు. ఎన్నికలు సమీపించే టప్పటికి తెలుగుదేశం పార్టీ కంటితుడుపు చర్యగా బలిజ, కాపు, ఒంటరి, తెలగ కులస్తులను బిసిల్లో చేర్చుతూ క్యాబినెట్ ఆమోదం తెలపడమే కాకుండా కేంద్రానికి నివేదిస్తున్నామంటూ తమ మీద వున్న పెద్ద బాధ్యతను వదిలించుకున్నారని ఆరోపణలు వున్నా యి. అసలు కేంద్ర ప్రభుత్వం ఇందుకు సమ్మతి స్తుందా...? అని ఆయా కులస్తులకు మిలియన్ల కొద్దీ ప్రశ్నలు తలెత్తుతు న్నాయి. వీరికి తెలుగుదేశం పార్టీలో కొనసాగు తున్న బలిజ, కాపు మంత్రులు సమాధానం చెప్పడం లేదు. మూడున్నరేళ్లుగా బిసిలో చేరుస్తామంటూ ఆయా మంత్రులు తమ పదవులను ఎంజాయ్ చేస్తూ చివరకు కాపు, బలిజ కులస్తులను వెన్నుపోటు పొడిచాయంటూ ఆయా కుల సంఘాలు దుమ్మెత్తి పోస్తున్నాయి. ఇక నెల్లూరు జిల్లాలో నెల్లూరు నగరం, రూరల్‌లో బలిజ కులస్తులు మెజారిటీ సంఖ్య వున్నారు. వీరు వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశాన్ని ఆదరిస్తారా.. లేక వైసీపీ వైపు మొగ్గు చూపుతారా...అనే ప్రశ్నకు జవాబు మరో ఏడాది రోజులు వేచి చూడాల్సిందే. ఎందుకంటే బలిజ కులస్తులు తమ కులాన్ని బిసిలో చేరుస్తారంటూ ఎదురు తెన్నులు చూసు న్నారు. కేంద్ర ప్రభుత్వం బిసిలో చేర్చదని కూడా కొందరు గట్టిగా వాదిస్తున్నారు. ఎందుకంటే ప్రతి రాష్ట్రంలో అనే కులాలు వున్నాయి. వీరందరూ బిసిల్లో చేర్చమని ఆ యా నాయకులు ఎప్పుడో డిమాండ్ పెట్టారు. ఒక రాష్ట్రంలో చేస్తే అన్ని రాష్ట్రాల డిమాండ్‌లను ఒప్పుకోవాలని, అందుకు కేంద్రం ససేమిరా.. అంటుందని కూడా ప్రచారం సాగుతోంది.

ఆంధ్రప్రదేశ్‌లో బలిజ, కాపులను బిసిల్లో చేరిస్తే, బిసి కులాలైన యాదవ, రజక, నాయీబ్రాహ్మణులు తీవ్ర ఆందోళన చేస్తారని, ఇవి గాక బిసిల్లో అనేక కులాలు రోడ్డుపైకి వచ్చి ఆందోళన ఉధృతం చేస్తాయని అధికార తెలుగు దేశం పార్టీకి ఒకింత అనుమానాలు రేకెత్తుతు న్నాయి. ఇటీవల కాలంలో బిసిలు కూడా కాపులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు. తమ కేటా యించిన రిజర్వేషన్‌లను కాపులకు ఇవ్వడం కుదర దని తెగేసి చెబుతున్నాయి. టీడీపీ కాపుల రిజర్వే షన్ వ్యవహారం నుంచి బయట పడిందనే చెప్పు కోవాలి. ఎందుకంటే కాపు, బలిజలను బిసిల్లో చేర్చడం వీలు పడదని తేలిపోయింది. అందుకనే నామమాత్రంగా మా తప్ప ఏమీ లేదంటూ రాష్ట్ర ప్రభుత్వం బీసిల్లో చేరుస్తూ ఆమోదముద్రవేసి కేంద్రానికి పంపినప్ప టికీ, కేంద్రం ఆ ఊసే పట్టించుకోకపోవడంతో కాపు కులస్తులు టీడీపీని విమర్శిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటుద్వారా ఆ పార్టీకి సమాధానం చెబుతామని చెప్పకనే చెబుతున్నారు. ఓ వైపు ముద్రగడ వైసీపీని బలపరుస్తున్నారని ప్రచారం జరుగుతున్నప్పటికీ, వైసీపీలో కొనసాగుతున్న కాపు కులస్తుడైన ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, బొత్సా సత్యనారాయణ, అంబటి రాంబాబు లాంటి నేతలు వున్నప్పటికీ వైసీపీలో కాపులకు ఏమాత్రం ప్రాధాన్యత వుంటుందోనని ఆ కులస్తులు తీవ్రంగా ఆలోచిస్తున్నారు. ఇటీవల కాలంలో జాతీయ బిజెపి పార్టీ కూడా ఆంధ్రప్రదే శ్‌లో కాపు కులస్తులకే అధ్యక్ష పదవి కట్టబెట్టాలని ఆలోచిం చడం రాజకీయ నేతలలో ఆ కులాలపై వున్న ప్రాధాన్యత ఏపాటిదో తెలుసుకోవచ్చు. నెల్లూరు లో మంత్రి నారాయణ బలిజ కులస్తుడు కావడం, ఆయన రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత బలిజ కులస్తులకు చేసిందేమీ లేదని ఆ కులం వారు ఆరోపిస్తున్నారు.

ఎవరో ఒకరిద్దరు ఆర్థికంగా పుంజుకున్న బలిజ కులస్తును వెనుకేసుకుని తిరిగినంత మాత్రాన ఆయన బలిజలకు ఏమి చేసినట్లని కూడా ఆయా కుల సంఘాలు ఆక్షేపిస్తు న్నాయి. నెల్లూరు సిటీలో 70 వేలకు పైగా బలిజ ఓటర్లు వున్నప్పటికీ వారి ఓట్లు ఒక వేళ మంత్రి నారాయణ నిలబడితే పడతాయా.. అనే ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి. నెల్లూరు నగరం, రూరల్ పరిధిలో వున్న బలిజ కులస్తులు ఎన్నో ఏళ్లుగా రెడ్డి కులస్తులకు ఓట్లు వేసి గెలిపించిన సందర్భాలు అనేకం వున్నాయి. ఎందువలనంటే వారు ఆయా కులస్తులను ఆదరించిన సంద ర్భాలు లేకపోలేదు. ఆనం వివేకానందరెడ్డి మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటికీ, ఆయన అనుచరులలో సగానికి పైగా బలిజ కులస్తులు వుండేవారు.

జిల్లాలో తెలుగుదేశం, వైసీపీ పార్టీకి చెందిన నేతలు రానున్న ఎన్నికల్లో కాపులను ఎవరు ఆదరిస్తారో, వారికే ఓట్లు పడతాయని కూడా ప్రచారం సాగుతోంది.

పేదల బతుకులు కాలిపోకూడదు

- అగ్నిప్రమాదంలో వెయ్యి గుడిసెలు దగ్ధం
- పేదలకు వెంటనే ఇళ్లు నిర్మించాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్


అగ్నికి ఆహుతవుతున్న పేదల పూరిగుడిసెల

కడప రూరల్, జనవరి 6 మనం న్యూస్ : కడప జిల్లా బద్వేల్ పట్టణంలో ఇల్లు లేని పేదలకు ఇంటిస్థలం కేటాయించి ఇల్లు నిర్మించాలని భారత కమ్యూనిస్టు ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నామని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గంగాసురేష్ పేర్కొన్నారు. సంవత్సరం రోజులుగా గుడిసెలు వేసుకొని పేదలు అక్కడే నివాసం వుంటున్నార న్నారు. పేదలకు ఇంటిస్థలం కేటాయించి ఇల్లు నిర్మించాలని సీపీఐ నాయకత్వంలో అనేక పోరాటా లు జరిగాయన్నారు. బద్వేల్ తాహసీల్దార్ నుంచి కలెక్టర్,మున్సిపల్ చైర్మన్, ఎమ్మెల్యే మొదలు ముఖ్యమంత్రి దాకా అందరికీ వినతులు ఇచ్చామ న్నారు. రోడ్లపైకి వచ్చి పోరాటాలు చేశామన్నారు. ఇప్పటికీ పోరాటం జరుగుతూనే వుందన్నారు. హామీలు ఇస్తున్నారే కానీ స్పందించలేదన్నారు. పేదలెవరు బద్వేల్ నడి ఊరిలో ఇల్లు ఇమ్మని అడగలేదన్నారు. ప్రభుత్వ భూమిలో ఇంటిస్థలం ఇవ్వమని అడుగుతున్నారన్నారు. సంవత్సరం రోజులుగా పోరాటం చేస్తున్నా అధికారులు పట్టిం చుకోలేదన్నారు. అయితే కూలి పని చేసుకొని గుడిసెకు చేరుకున్న పేదలకు పెను ప్రమాదం సంభవించిందన్నారు. అగ్ని ప్రమాదం జరిగిన దాదాపు వెయ్యికి పైగా గుడిసెలు కాలిపోయా యన్నారు. భవిష్యత్ పోరాటం కోసం సమావేశం కావడంతోఎటువంటి ప్రాణనష్టం జరగలేదన్నారు. ప్రభుత్వం స్పందించి పేదలకు ఇల్లు నిర్మించాలని ఆయన డిమాండ్‌చేశారు.

ప్రాంగణ ఎంపికలలో 70 మంది వైవీయూ విద్యార్థుల ఎంపిక

- నైపుణ్య కేంద్రం ద్వారా మరిన్ని సేవలు కలుగజేస్తాం : వీసీ


ప్రాంగణ ఎంపికల్లో ఎంపికైన వైవీయూ విద్యార్థులు

కడప వైవీయూ, జనవరి 6 మనం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయవాడ కేంద్రంగా పనిచేస్తున్న చైతన్య విద్యాసంస్థలలో తమ పాఠశా ల, కళాశాలలో పనిచేసేందుకు ఉపాధ్యాయుల కోసం ప్రాంగణ ఎంపికలను చేపట్టారు. ఈ ఎంపి కల్లో సుమారు 275 మంది విద్యార్థులు పాలొ న్నారు. అందులో వందమంది విద్యార్థులు తుది రౌండ్‌కు ఎంపికయ్యారు. శనివారం జరిగిన తుది రౌండ్ఎంపికలో 70 మంది విద్యార్థులు ఉద్యోగా లకు ఎంపికైనట్లు వైవీయూ ప్లేస్‌మెంట్ సమన్వ యకర్త డాక్టర్ వరప్రభాకర్ తెలిపారు. ఈ 70 మంది కూడా వైవీయూ విద్యార్థులు కావడమే విశేషం. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో వైవీయూ ఉపకులపతి అత్తిపల్లి రామ చంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ కోర్సు విషయ పరిజ్ఞానంతో పాటు కమ్యూనికేషన్ పెంచు కోవలన్నారు. విద్యార్థులకు మరిన్ని వృత్తి పరమైన నైపుణ్యాలు కలిగించే ప్రయత్నం చేస్తామన్నారు. కోర్సుముగించగానే ఉద్యోగాలు రావడం వల్ల విద్యార్థుల్లో ఎంతో ఆత్మస్థైర్యం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను ఇతర విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆయన పిలుపు నిచ్చారు. చైతన్య విద్యా సంస్థల యాజమాన్యానికి వైవీయూ ప్లేస్‌మెంట్ అధికారులకు వీసీ అభినందనలు తెలిపారు. వైవీ యూ కులసచివులు చంద్రయ్య, వైవీయూ కళాశా ల ప్రధానాచార్యులు సత్యనారాయణరెడ్డి, శ్రీచైత న్య విద్యాసంస్థల జోనల్ మేనేజర్ నారాయణ, శివకుమార్, శ్రీని వాసరావు, శ్రీనివాస్, వైవీయూ ప్లేస్‌మెంట్ సెల్ సభ్యులు డాక్టర్ చంద్ర ఓబుల్ రెడ్డి, సరిత పాల్గొన్నారు. కాగా మొత్తం 70 మంది లో ఫిజిక్స్ విభాగం నుంచి 9 మంది, తెలుగు విభాగం నుంచి 13 మంది ఆంగ్ల విభాగం నుంచి ముగ్గురు, గణితంకు 20 మంది కెమిస్ట్రీ 11 మం ది, బయాలజీకి 14 మందికి వెరసి మొత్తం 70 మంది విద్యార్థులు ఎంపికయ్యారు.

రైతు సదస్సుకు అనూహ్య స్పందన

బద్వేలు,జనవరి06 (మనం న్యూస్): పట్టణం లోని ఎస్‌బీవీఆర్ అగ్రికల్చర్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సదస్సుకు అనూహ్య స్పందన లభించింది. శనివారం అగ్రికల్చర్ కళాశాల డీన్ గిద్దారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు శనివారం స్థానిక ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన రైతు సదస్సుకు ఆచార్యఎన్‌జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ డీన్ డాక్టర్ టి.రమే ష్‌బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంత రం ఆయన మాట్లాడుతూ భారతదేశం వ్యసాయ ప్రధాన దేశమని, దేశానికి రైతే వెన్నె ముక అని కొనియాడారు. అయితే రైతులు సులభతర వ్యవ సాయ పద్ధతులు తెలుసుకోవడంలో కొంత వెనుక న్నారని, దాని వలనే వారు ఇబ్బం దులను ఎదు ర్కోవలసి వస్తోందన్నారు. అలాగే రైతులు ప్రభు త్వపరంగా ఏవైనా సమస్యలను ఎదుర్కొంటుంటే దానిని పరిష్కరించేందుకు తానెప్పుడూ ముందుం టానన్నారు. ఈ సందర్భంగా ఆయన తన ఫోన్ నంబరును తెలియజేశారు. అనంతరం కేవికే శాస్త్రవేత్త అంకయ్య మాట్లాడుతూ పుట్టగొడుగుల పెంపకం గురించి రైతులకు శిక్షణ ఇస్తామన్నారు. కళాశాల చైర్మన్, కరస్పాండెంట్ కె.విజయమ్మ మాట్లాడుతూ తన తండ్రి హయాం నుంచి రైతుల అభ్యున్నతికి తమ కుటుంబం ఎప్పుడూ అండగా ఉంటోందని,అలాగే వ్యవసాయ భూములకు నీటి వసతి కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. మున్ముందు కూడా రైతులకు మరిన్ని సేవలంది స్తామని తెలిపారు. కళాశాల సెక్రటరీ కె.రితేష్‌కు మార్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు సేవలందించే దుకు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్‌బీవీఆర్ ప్రజామిత్ర మండలిని ఏర్పాటు చేస్తామన్నారు.రైతు సదసస్సు లో భాగంగా వివిధ ప్రైవేటు కంపెనీలు, రైతులు సులభతరంగా ఏవిధంగావ్యసాయం చేయాలో వి వరిస్తూ నూతన వ్యవసాయ పరికరాల ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పించారు. అలాగే కడప కేవీకే వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ నం దు చిరుధాన్యాలప్రాముఖ్యతను గురించి వివరిం చారు ఈ కార్యక్రమంలో ఆచార్య ఎన్‌జీ డైరెక్టర్ ఆఫ్ ఎక్స్‌టెన్షన్ కె.రాజారెడ్డి, కడప ఆర్ఎఆర్ఎస్ టి.సి.ఎనాయుడు,డిగ్రీ కళాశాలప్రిన్సిపాల్ రామ క్రిష్ణారెడ్డి, అగ్రికల్చర్ శాస్త్రవేత్తలు కరుణాసాగర్, డాక్టర్ వీరయ్య, సునీల్‌కుమార్, శ్రీనివాసులు. ఎన్.రవికుమార్ స్వర్ణలత,శ్రీమతిలీలా కైవల్యగా రు, కళాశాల ఏవో సుధాకర్‌రెడ్డి, బసవయ్య, కళా శాల సిబ్బంది చైతన్యకుమార్‌రెడ్డి, కె.మహేంద్ర, రవిగౌడ్,ప్రసాద్,రాజశేఖర్,దివ్య మణి, మృణాళిని, సునీతమ్మ, మానస, పవన్‌కుమార్, ప్రసాద్ సుమారు 800 మంది వరకు రైతులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలంటూ నోడల్ అధికారికి వినతి

బద్వేలు,జనవరి06 (మనం న్యూస్): ప్రభు త్వ పాఠశాలలో విద్యారంగ, ఉపాధ్యాయుల సమ స్యల దీర్ఘకాలంగా అలాగే ఉన్నాయని ఆ సమస్యల పరిష్కారానికి కృషిచేయాలంటూ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లాఅధ్యక్షులు విజయ్‌కుమార్ శని వారం నోడల్ అధికారికి వినతిపత్రం సమర్పిం చారు. ఈసందర్భంగా ఆయన తమ డిమాండ్లను తెలియజేశారు. ఇందులో భాగంగా సీపీఎస్ విధా నాన్ని తక్షణమే రద్దుచేసి 1980 పెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. పాఠశాలలో మౌలిక వసతులైన తాగునీరు, టాయిలెట్ సౌకర్యం, విద్యు త్ సరఫరా, ఆట స్థల సౌకర్యం కల్పించాలన్నారు. అలాగే ఉపాధ్యాయులకు ఉమ్మడి సర్వీసు రూల్స్ అమలుకు చొరవచూపి న్యాయస్థానంలో ఉన్న విధానాన్ని పరిష్కరించాలని, ఖాళీగా ఉన్న డిప్యూటి ఈవో, డైట్ సీనియర్, జూనియర్ లెక్చరర్ల పదోన్నతులు చేపట్టాలన్నారు. నూతన జాతీయ విద్యా విధానం2016 ముసాయిదాలో లోపాలను సవరించాలన్నారు. పట్టణ ప్రాంతాలలో నూతన పాఠశాలలను ఏర్పాటుచేయాలని తదితర డిమాండ్లు చేశారు. ఈకార్యక్రమంలో బద్వేలు మండల ప్రధాన కార్యదర్శి గురుప్రసాద్, శేఖర్‌కుమార్, పెంచలయ్య, సురేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

వైవీయూ ఖోఖో పురుషుల జట్ల ఎంపిక పూర్తి


ఎంపికైన ఖోఖో పురుషుల జట్టు

కడప స్పోర్ట్స్, జన వరి 6 మనం న్యూస్ : ఈ నెల 17 నుంచి 20 వరకు మైసూర్ యూనివ ర్శిటీలో జరిగే అంతర్ విశ్వవిద్యాలయాల ఖోఖో పురుషుల పోటీల్లో పాల్గొ నేందుకు వీలుగా వైవీయూ ఖోఖో పురుషుల జట్టు ఎంపిక జరిగింది. శనివారం జరిగిన ఈ ఎంపికలకు 8 కళాశాలలకు చెందిన 31 మంది క్రీడాకారులు పాలొ న్నారు. ఇందులో నైపుణ్యం కనబరచిన క్రీడాకారు లను వైవీయూ జట్టుకు ఎంపిక చేశారు. ఎంపికైన జట్టులోని సభ్యులకు ఈనెల 8వ తేదీ నుంచి కమలాపురంలోని సీఎస్ఎస్ఆర్ ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ కళాశాలలో ప్రత్యేక శిక్షణ వుంటుందని డాక్టర్ కృష్ణారెడ్డి తెలిపారు. క్యాంపు సమయంలో ప్రత్యేక శిక్షణ వుంటుందన్నారు. క్యాంపులో పాల్గొనే క్రీడాకారులకు వసతి, భోజన సౌకర్యం కల్పిస్తామన్నారు. వైవీయూ జట్టుకు 12 మందిని ఎంపిక చేసినట్లు విశ్వవిద్యాలయ క్రీడాబోర్డు సెక్రటరీ రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహ యాదవ్, కాశీవిశ్వనాధరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పట్టాల పేరుతో సీఎం సభకు పేదలను తరలించడం తగదు

బద్వేలు ,జనవరి06 (మనం న్యూస్): పట్టాలు ఇస్తామని చెప్పి కొంతమంది అధికారులు పులివెందులలో జరిగిన జన్మభూమి సభకు తరలించడం తగదని సీపీఐ పట్టణ కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. శనివారం పట్టణంలోని భగత్‌సింగ్ నగర్‌లో జరిగిన సమావేశం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ శీతాకాల సమావేశాల సందర్భంగా బద్వేలు శాసనసభ సభ్యులు టి.జయరాములు మాట్లాడు తూ మరో ఐదుమంది ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారని, ఈవిషయమై వేలాదిమంది ప్రజలు ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకుని జీవిసు న్నారని వారికి ఆ స్థలంలోనే క్రమబద్ధీకరణ మరియు పట్టాల మంజూరు చేయాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందిస్తూ పేదలందరికి 500 గజాల స్థలాన్ని ఉచితంగా క్రమబద్ధీకరిస్తోందని ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించినా అధికారులు మాత్రం తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతులమీదుగా ఇంటి పట్టాలు, పెన్షన్లు, గృహాల మంజూరుపత్రాలు ఇప్పిస్తామని చెప్పి కొంతమందిని తీసుకెళ్లిన అధికారులు ఏ ఒక్కరికీ పట్టా ఇవ్వకుండా ఎప్పుడో అర్ధరాత్రి సమయంలో విడిచి వెళ్లారని , ఈ విషయమై ప్రశ్ని స్తే జన్మభూమి ఉంది తర్వాత ఇస్తాంలే అంటూ మాట మారుస్తున్నా రన్నారని అలాంటివారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్థలాల్లో నివాసాలు ఉన్నవారందరికీ వెంటనే క్రమబద్ధీకరణకు అవకాశం ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో తహశీల్దారు కార్యాలయం ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఏరియా కార్యవర్గ సభ్యు లు జకరయ్య, చంద్రమోహన్‌రాజు, నాయకులు బాబు, రంతుల్లా ఖాన్, పెంచలయ్య, వల్లి, మీరావలి, సిద్దప్ప, విజయమ్మ, సుబ్బారెడ్డి, సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

నైట్ స్టడీ పేరుతో విద్యార్థులను ఇబ్బందులు పెడితే ఉద్యమిస్తాం

- డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ముడియం చిన్ని

బద్వేలు ,జనవరి06 (మనం న్యూస్): పట్టణంలో ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాత్రి సమయాలలో 10 గంటల వరకు నైట్ స్టడీ నిర్వహిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని, అలాంటి ప్రైవేటు పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకో వాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) జిల్లా ఉపాధ్యక్షులు ఎం.చిన్ని డిమాండ్ చేశారు. శనివారం ఉదయం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో డీవైఎఫ్ఐ పట్టణ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఉన్న ప్రైవేటు పాఠశాలలో రాత్రి సమయాలలో గ్రామీణ ప్రాంతాలలోని ఉన్న టువంటి విద్యార్థిని, విద్యార్థులను నైట్ స్టడీకి ఖచ్చితంగా రావాలంటూ విద్యార్థులపైన యాజమాన్యం ఒత్తిడి తెస్తుందన్నారు. 10 గంటల వరకు నైట్ స్టడీ ఉండడం వలన మరలా వారు గ్రామాలకు వెళ్లాలంటే ఆటోల ను ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడుతుందన్నారు. విద్యార్థులకు జరగ రాని ప్రమాదం జరిగితే దానికి బాధ్యత ఎవరు వహిస్తారని ఆయన ప్రశ్నించారు.ప్రైవేటు పాఠశాలలవారు వారికి ఇష్టమొచ్చినట్లు వ్యవహరి స్తుంటే సంబంధిత ఎంఈవోలు పట్టిపట్టనట్లు వ్యవహరించడం తగద న్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖాధికారులు మరియు జిల్లా కలెక్టర్ స్పందించి ప్రైవేటు పాఠశాలలో నైట్ స్టడీ లేకుండా చేసి విద్యార్థులను ఒత్తిడికి గురికాకుండా చూడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

సత్వర పరిష్కారమే జన్మభూమి



(మొదటి పేజి తరువాత) బాధ్యత ప్రభుత్వానిదేనని తెలిపారు. 4,158 అంగన్‌వాడీ భవ నాలు కట్టించామని, అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ ఇస్తే కాన్వెంట్ టీచర్ల కంటే ఎంతోప్రతిభతో పనిచేస్తారని తెలిపారు. డ్వాక్రా, మెప్మా ద్వారా 90 లక్షల మంది పనిచేస్తున్నారని, వీరంతా చంద్రన్న బీమా వంటి కార్యక్రమం సజావుగా నిర్వహిస్తున్నారని, డ్వాక్రా సంఘాలకు మంచి భవనాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఇళ్ల నుంచి బయట పారవేసే చెత్తనుంచి సంపద తీయవచ్చునని, తమ ప్రభుత్వం ఇందుకుగాను వినూత్న కార్యక్రమం చేపట్టనున్నామని తెలిపారు. ఇంటింటా పంచా యతీ సిబ్బంది వచ్చి పశువుల పేడను, చెత్తను సేకరించి తీసుకు వెళ్తారని, వీటి నుంచి కంపోస్ట్ ఎరువులు తయారుచేసి తిరిగి వారికే చేరుస్తారని తెలిపారు. మార్చి 31 లోగా సంపూర్ణ ఓడిఎఫ్ వస్తుందని, స్కూళ్లలో, అంగన్‌వాడీ స్కూళ్లలో పూర్తిగా మరుగుదొడ్లు కట్టిస్తామని తెలిపారు. మన రాష్ట్రంలో కృష్ణా జిల్లా అమరావతిలో పుట్టిందని, అది ఎంతో ప్రాచుర్యం పొంది అన్ని రాష్ట్రాలతోపాటు ఇతర దేశాలకు వ్యాపిం చిందని, కాని మన రాష్ట్రంలో ఈ కళ వెనుకబడి వుందని, దీనిని అభి వృద్ధి చేసేందుకు ప్రభుత్వం నడుం బిగించిందని తెలిపారు. మానసిక ఒత్తిడి వలన అనేక రకాల అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని, చివ రకు హత్యలు చేస్తున్నారని, ఇలాంటివన్నీ పోవాలంటే ప్రజల్లో చైతన్యం రావాలన్నారు. లా అండ్ ఆర్డర్ కూడా పోలీసులు ఖచ్చితంగా వ్యవ హరించాలని, ఆడపిల్లల జోలికి వస్తే తమ ప్రభుత్వం కఠినంగా వ్యవ హరిస్తుందని ఆయన హెచ్చరికలు జారీచేశారు. మానసిక ఆనందం కొరకు క్రీడల ఆవశ్యకత చాలా అవసరమన్నారు. ఆదివారం 5 కె రన్ నిర్వహిస్తామని ప్రతిఒక్కరూ 5 కి.మీ. పరుగులో పాల్గొనాలని సూచించారు. మానసిక వికాసం కోసం ప్రతిఒక్కరూ రోజుకో అరగంట నడవాలని



సూచించారు. గర్భవతులకు పౌష్టికాహారం ఇస్తామని, ఎన్టీ ఆర్ కిట్లు, బసవతారకం కిట్లు ఇస్తామ న్నారు. రాష్ట్రంలో వున్న అన్ని స్మశానాలను ఆధునీకరిస్తామన్నారు. ప్రమాదాల్లో మరణించినవారికి తమ ప్రభుత్వం రూ. 2 లక్షలు చెల్లిస్తున్నదని అన్నారు. గ్రామీణ ప్రాం తాలకు జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులను అనుసంధానం చేసే విధంగా అభివృద్ధి చేస్తామన్నారు. 5 వేలకు పైగా జనాభా వుంటే ఆ పట్టణంలో భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు చేస్తామని, ఇప్పటికే ఎల్ఇడి బల్బులను ఏర్పాటుచేసి విద్యుత్‌ను పొదుపు చేశామని ఆయన తెలి పారు. డిజిటల్ లైబ్రరరీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆరో గ్యంగా వుండాలంటే ప్రతిఒక్కరూ స్వచ్ఛమైన నీరు సేవించాలని, తాగ ునీరు కలుషితం లేకుండా చూస్తామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టుకు కొన్ని ఇబ్బందులు వచ్చినా, కేంద్ర ప్రభుత్వం కాపర్ డ్యామ్ కట్టుకు నేందుకు అనుమతి ఇచ్చిందన్నారు. గోదావరి నీరు పెన్నాకు అనుసం ధానం చేశామని, అదేవిధంగా పంచదార, నాగావళి, తుంగభద్ర, కృష్ణ, గోదావరి తదితర నదులను అన్నింటినీ అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 19 లక్షల ఇళ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. 13 లక్షల ఇళ్లను గ్రామీణ ప్రాంతంలో నిర్మించనుండగా, మరొక ఆరు లక్షల ఇళ్లకు పైగా పట్టణ, నగర ప్రాంతాల్లో నిర్మిస్తున్నామని తెలిపారు. ఇవన్నీ ఎంతోనాణ్యతగా నిర్మిస్తున్నామని తెలిపారుఇప్పటికే 2004లో చేసిన విద్యుత్ సంస్కరణల వలన మిగులు కరెంటు వచ్చిందని, ప్రజలకు విద్యుత్ కష్టాలు తీరాయని, 8,900 మెగా వాట్ల కరెంటు అదనంగా ఉత్పత్తి చేస్తున్నామని ఆయన తెలిపారు. 180 మెగా వాట్లతో సోలార్ ప్రాజెక్టు, విండ్ ఎనర్జీ వంటి పెద్ద ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తొలుత జ్యోతి ప్రజ్వలన అనంతరం గురుకృప కళాబృందం ద్వారా స్వాగత నృత్యం నిర్వహించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాల పిల్లలు గానాలాపన, పలు ప్రశ్నలకు సమాధానాలు చెప్పడంపై ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తపరచి అంగన్‌వాడీ స్కూలు టీచరుకు రూ.25 వేలు పారితోషి కంతోపాటు రూ.20 లక్షలతో భవన నిర్మాణా

ఉక్కు పరిశ్రమ నెలకొనే విధంగా ప్రతిపాదనలు చేయండి

- **మెకాన్ కంపెనీ ప్రతినిధులను కోరిన మంత్రి ఆదినారాయణరెడ్డి**



మెకాన్ ప్రతినిధులకు జ్ఞాపికను అందజేస్తున్న మంత్రి

కడప, జనవరి6 మనం బ్యూరో న్యూస్ : కడప జిల్లా వెనుకబడ్డ ప్రాంతంగా కేంద్రం గుర్తించింది. అతి తక్కువ వర్షపాతం కలిగిన జిల్లా. ఇక్కడ ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయడంపై జిల్లా ప్రజలందరూ ఆకాంక్షిస్తున్నారు. కడప జిల్లాలో మూడు ప్రతిపాదిత ప్రదేశాలు కొప్పర్తి, జమ్మలమడుగు డివిజన్ అంబవరం, ఎంకంబాలదిన్నెలలో ఎక్కడ అనుకూలమైతే అక్కడ కేంద్రానికి నివేదిక ఇవ్వాలని మార్కెటింగ్ పశుసంవర్ధకశాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి, కలెక్టర్ బాబురావునాయుడులు కోరారు. శుక్రవారం రాత్రి కలెక్టరేట్‌లోని మీకోసం హాలులో కలెక్టర్ అధ్యక్షతన కడప జిల్లాలో ఉక్కు కర్మాగారం కోసం సాంకేతిక, సాధ్యతలపై అధ్యయన బృంద కమిటీ సభ్యులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి ఆది ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలోని కొప్పర్తి, అంబరం, ఎంకంబాలదిన్నె ప్రాంతంలో ఉక్కు కర్మాగార ఏర్పాటుకు అవసరమైన భూమి, లభ్యత ఎక్కువగా వుందన్నారు. ఇక్కడ ఏర్పాటు చేస్తే అవసరమైన భూమి కేటాయింపు, నీటి వసతి, ప్రహరీ నిర్మాణం, రైల్వేలైన్‌సౌకర్యం మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించేందుకు సిద్ధంగా వున్నారు.జిల్లాకు చెన్నై- బెంగుళూరు సిటీలు దగ్గరగా వున్నాయి.కడపలో ఎయిర్‌పోర్టు వుండడంతోపాటు తిరుపతిలో అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు వుండడం కూడా ఇందుకు ఎంతో అనుకూలిస్తుందన్నారు. జాతీయ రహదారి, రాష్ట్ర రహదారుల సౌకర్యం వుందన్నారు. పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన ఖనిజ సంపద వుందన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన బెరైటీస్, మైన్స్, సిమెంట్, పవర్ జనరేషన్, మెగ్నీషియం పరిశ్రమలు నడుస్తున్నాయన్నారు. జిల్లాలో పరిశ్రమ ఏర్పాటు కావాలన్నదే జిల్లా ప్రజల ఆకాంక్ష అన్నారు. ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు వున్న అవకాశాలను దృష్టిలో వుంచుకొని పరిశ్రమ ఏర్పాటుకు నివేదిక సమర్పించాలని మంత్రి కోరారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను వెనుకబడ్డ ప్రాంతంగా కేంద్రం గుర్తించిందన్నారు. ఉపాధి కల్పనకు పరిశ్రమ ఏర్పాటు ముఖ్యమన్నారు. ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఎక్కువ భూమి నీరు అందుబాటులో వుందన్నారు. కడప రాయలసీమనడిబొడ్డులో వుందన్నారు. తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలకు 4, 5 గంటల్లో చేరుకోవచ్చన్నారు. అన్ని వివరాలతో ప్రతిపాదనలు అందించామన్నారు. వీటి దృష్ట్యా సానుకూలంగా స్పందించి జిల్లాలో ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు. రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ లింగారెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, పుత్తా శ్రీనివాసరెడ్డి, నాయకలు, పారిశ్రామికవేత్త కందుల రాజమోహన్‌రెడ్డి, సీపీఐ నాయకులు ఈశ్వరయ్య, సీపీఎం నారాయణ, బీజేపీ శ్రీనాధ్ రెడ్డి తదితరులు జిల్లాలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. అనంతరం సమావేశంలో మెకాన్ బృంద సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో ఉక్కు కర్మాగారాల ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలపై ఎంకంబాలదిన్నె, కొప్పర్తిలను సందర్శించామన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి జేసీ నాగేశ్వరరావు, డీఆర్వో బాబయ్య, కడప ఆర్డీవో దేవేందర్‌రెడ్డి, ఇండస్ట్రీస్ జీఎం చాన్‌బాష, ఏపీఐఐసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కాగా మెకాన్ కమిటీకి సంబంధించి మెకాన్ ప్రాజెక్టు డీజీఎం ప్రాజెక్టు మేనేజర్ కుమక్‌రాజన్, లేఅవుట్ అండ్ లాజిస్టిక్ డీజీఎం రజా క్, మైన్స్ అండ్ బెనిఫికేషన్ మేనేజర్ ఆనందకుమార్, హైడ్రోఇంజనీరింగ్ మేనేజర్ శశిభూషణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

రేణిగుంట ఎయిర్ పోర్టులో ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

- **వీడ్కోలు పలికిన జిల్లా కలెక్టర్**



తిరుపతి, జనవరి6, మనం న్యూస్ః శనివారం మధ్యాహ్నం 12 గంటలకు రేణిగుంట ఎయిర్‌పోర్టులో ప్రత్యేక విమానంలో దిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పుష్పగుచ్ఛం అందించి జిల్లా కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న ఘనంగా స్వాగతం పలికారు. ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో చిత్తూరు ఎంపీ డా॥ఎన్. శివప్రసాద్, తిరుపతి మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హరికిరణ్, జెసి గిరీష, తిరుపతి అర్బన్ ఎస్పీ అభిషేక్ మహంతి, సబ్ కలెక్టర్ నిశాంత్ కుమార్, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ కీర్తి, ఎయిర్ పోర్టు డైరెక్టర్‌పుల్లా తదితరులు ఉన్నారు. అనంతరం 12.10 గంటలకు హెలికాప్టర్‌లో నెల్లూరు జిల్లాలో జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి బయలుదేరి వెళ్లారు. నెల్లూరు జిల్లాలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో పాల్గొని హెలికాప్టర్‌లో తిరిగి సాయంత్రం 6 గంటలకు ముఖ్యమంత్రి రేణిగుంట ఎయిర్ పోర్టుకు వచ్చి వెంటనే ప్రత్యేక విమానంలో విజయవాడకు తిరుగు ప్రయాణమవగా కలెక్టర్ పీస్ ప్రద్యుమ్న, ఎమ్మెల్సీ ముదుకృష్ణమనా యుడు, తిరుపతి మున్సిపల్ కమీషనర్ సిహెచ్ హరికిరణ్, తిరుపతి అర్బన్ ఎస్పీ అభిషేక్ మహంతి తదితరులు ముఖ్యమంత్రికి సాదర వీడ్కోలు పలికా రు. తిరుపతి దామినేడు హౌసింగ్ కాలనీ ప్రారంభానికి సిద్ధంగా ఉందని కలెక్టర్, తిరుపతి మున్సిపల్ కమీషనర్‌లు ముఖ్యమంత్రికి వివరించారు.

సమస్యల పరిష్కార దిక్సూచి జన్మభూమి మాఊరు

చంద్రగిరి, జనవరి 06, మనం న్యూస్ః ప్రజా సమస్యల పరిష్కార దిక్సూచి జన్మభూమి మాఊరు కార్యక్రమం అని చిత్తూరు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ ఎన్.శివప్రసాద్ పేర్కొన్నారు. శనివారం మండలంలో కొదులవారిపల్లి, బి.కొంగర వారిపల్లి, చిన్నరామాపురం పంచాయతిల్లో జన్మభూమి మాఊరు కార్యక్రమం జరిగింది. కందులవారిపల్లిలో ఎంపి మాటాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కందులవారిపల్లిలో జన్మించడం మన గ్రామస్తులు చేసుకున్న అదృష్టంగా భావించాలన్నారు. నారావారిపల్లిలో నిర్మితం అవుతున్న 30 పడకల ఆసుపత్రికి ఎంపి నిధులతో అంబులెన్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.

ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు పరుస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు వివరించారు. పింఛన్లు, చంద్రన్న భీమా కానుకలు పంపిణి చేశారు.